REGISTERED No. 1118

విడివత్రిక అణా.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder
K. NAGESWARA RAO

Editor
S. SAMBHUPRASAD

Vol. 27 } మద్రాసు 12-6-40 బుధవారము MADRAS, WEDNESDAY JUNE 12, 1940 { No. 68

314751

WANTED

Wanted Representative on Rs. 100/- P. M. Plus T. A. Etc. to push our business in prominent business centre.

Post Box 2392, Calcutta.

కావలెను

పట్టు, నూలు, ఉన్నినుడ్డెలకు యేజంట్లు కావలెను. పరస్పమైన ధరలు తీసికము 100/- ప్రయాణపు బత్తాలేరు. వివరములకు రాంపిల్సుకు.

GIRSON KNITTING WORKS,
Dept. 82, LUDHIANA.

WANTED

WANTED CANDIDATES FOR Electrical Engineering, Radio Engineering and Radio Manufacturing, Wireless Telegraphy. Short periods. Recognised Instructions. Moderate Fees. Government Recognised Certificates Oldest Institute. Associated with Radio Manufacturing. Concern. Ample Practicals. Non-Matrics also admitted. Hostel attached. For Fully Illustrated Prospectus apply:—

BOMBAY TECHNICAL INSTITUTE,
BOMBAY 10.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్.

సీజన్ డిపాజిటులు

రు. 10,000 అంతకుమించినవి ప్రస్తుతము సం॥ నకు 2¾% వడ్డీ వంతున 3, 4 నెలలకు, సం॥ నకు 3% వడ్డీ వంతున 5, 6 నెలలకు తీసుకొన బడుచున్నవి.

రైళ్ల రాకపోకలు

(సెంట్రల్ యం. యస్. యం. రైల్వే.)

బండ్లపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 7 20	ఉ. 7 20
గ్రాండుట్రంకుఎక్స్	పెద్ద ఉ. 8 0	రా. 6 25
పూరీ ప్యాసింజరు	రా. 8 30	ఉ. 10 45
కొచిలి ప్యాసింజరు	తు. 12 40	మ. 2 50
బొంబాయిమెయిలు	రా. 8 50	ఉ. 6 5
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 8 25	సా. 5 35
రాయచూరు ప్యాసింజరు	ఉ. 9 25	సా. 8 55
తిరిగుంట ప్యాసింజరు	—	ఉ. 9 45
తిరిగుంట ప్యాసింజరు	—	రా. 9 30
బెంగుళూరు మెయిలు	రా. 9 25	ఉ. 6 15
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 10
బెంగుళూరు ప్యాసింజరు	ఉ. 6 25	రా. 8 7
బెంగుళూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 45
కోయంబత్తూరు ప్యాసింజరు	మ. 12 55	మ. 2 0
కాట్పాడి ప్యాసింజరు	రా. 5 30	—
[illegible] ప్యాసింజరు	[illegible] 8 25	—

అమృతాంజన్ లిమిటెడ్.

పై కంపెనీయొక్క సభ్యుల నాల్గవ సాధారణ సమావేశము కంపెనీ రిజిస్టర్డు ఆఫీసు, నెం. 7, తంబుశెట్టివీధి, మద్రాసునందు 1940 సం॥ జూన్ 18-వ తేది సాయంత్రము 4-30 గంటలకు జరుగునని యిందుమూలముగా ప్రకటించడమైనది.

కంపెనీయొక్క ట్రాంస్‌ఫర్ పుస్తకములు జూన్ 4-వ తేదినుండి జూన్ 18-వ తేదినరకు, రెండురోజులు చేరి, మూసి యుంచబడును.

(బోర్డువారి ఆర్డరుతో) For కె. నాగేశ్వరరావు అండ్ కో.,
మల్లాప్రగడ రామచంద్రరావు,
మేనేజింగ్ పార్టనరు,
మేనేజింగ్ ఏజంట్లు.

బంగాళా నాగపూర్ ఇనుపదారి
(ఇంగ్లాండులో స్థాపితము)

ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది జనులకు తెలియజేయునది యేమనగా:—

వాల్తేరు రైల్వే ఆవరణలోని దారు లన్నియు బెంగాల్ - నాగపూర్ రైల్వే కంపెనీవారి స్వంతము గావున అవన్నియునూ 1940-వ సం॥ జూన్ నెల 15-వ తేదీని జనసామాన్యమునకు గాని బండ్లకు గాని రహదారి లేకుండగ మూయబడును.

టిటిలాఘర్ 7-6-1940 } ఏ. యి. స్ప్రింగర్,
డిస్ట్రిక్టు ఇంజనీయర్,
టిటిలాఘర్.

ది మునిసిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్,
మచిలీపట్టణము.

(వచ్చేసెప్టెంబరు 1940 సం॥ జూలై 2-వ తేది మంగళవారం ప్రారంభమగును)

మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులకు బోధన యొసంగబడును. ప్రాస్పెక్టసు, ప్రవేశపు దరఖాస్తుఫారములకు ఒక అణా స్టాంపుతో ఇన్‌స్టిట్యూట్ సూపరింటెండెంటుగారికి వ్రాయండి.

అద్భుతమైన రెండవ వారము
శ్రీ దుర్గాకళామందిరము,
బెజవాడ.
7-6-40 శుక్రవారం మొ॥

వాహినివారి
బ్రహ్మాండమైన తెలుగు టాకీ
సుమంగళి
ఇందుతో బ్రిటిష్ మూవిటోన్ వారి న్యూస్‌రీలుకూడా చూపబడును.

ముఖ్యపాత్రధారులు:
మిస్ కుమారి, మాలతి, గిరి, మిస్టర్ నాగయ్య, దొరసామి, లింగమూర్తి, గౌరీపతిశాస్త్రి, పార్వతీబాయి వగైరా.

ప్రతాప కస్తూరిమాత్రలు

మిక్కిలి ఘాటు, సువాసన గలవి. 1-2 మాత్రలను పుచ్చుకొనిన అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దగ్గు, ఉబ్బసము, కలరా, మొదలగు వానిని అద్భుతముగా ఖండించును. 300 మాత్రల సీసా రు 0-4-0
డజన్ సీసాలు రు 2-8-0
పోస్టేజి ప్రత్యేకము.

(2) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

ది బాంబే మ్యూచుయల్

లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871)

భారతదేశమున అనాదిగా నున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు

గత 69 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

1939 అత్యధిక అభివృద్ధిగాంచిన మరొక సంవత్సరం

ఉద్దేశించిన వ్యాపారము	రు. 2,58,25,000
చెల్లించిన వ్యాపారము	రు. 2,07,15,000

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈ దిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
11, లింగిశెట్టి వీధి, మదరాసు.

ఎస్. ఆనంద అండ్ కంపెనీ,
నిజాంరాష్ట్రమునకు చీఫ్ ఏజంట్లు:
165, సుల్తాన్ బజార్,
హైదరాబాదు (దక్కన్).

ప్రకటన

ది బొంబే లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

లేటు టి. ఆర్. భాస్కర్లు వాయుడుగారి జీవితముమీద మాకంపెనీవారొడంగిన నెం. 5791 పట్టాపై క్లెయిముగల శ్రీమతి రాధాబాయిగారు పైన తెల్పిన పెయిడప్ పట్టాపోయినట్లుమన్నూ, వేరొక పట్టాయిచ్చ్యమనిన్నీ,మాకు తెల్పియున్నందువల్ల యీ ప్రకటన జరిగిన ఒకనెలలోగా మా ప్రధానకార్యాలయమున కెటువంటి ఆభ్యంతరమునురాకున్నచో, మేము వారు కోరినట్లు తగ్గిపోయిన పట్టా జారీచేసి క్లెయిము విచారింతు నని ఇందుమూలముగా ప్రకటించడమయినది.

జ్యోతేంద్ర ఎల్. మెహతా,
మేనేజింగ్ డైరెక్టరు,
బొంబే లైఫ్ అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,
12-6-1940. బొంబాయి.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితము.

టి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, టి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా.

పట్టుమాదిరి మస్లిన్

మీగడ తెల్పు అతి మృదువై, అందమై, చాలకాలము ముందు 9 గజ × 54" తునకల వెల రూ 5/8 పోస్టేజి ఉచితము. ఒకొక్క తునక 6 వర్ణములనను. నచ్చకపోయినట్లయితే డబ్బు వాపసుచేసెదము. ప్రతిచోట ఏజంట్లు కావలెను. ఇంగ్లీషులోనే వ్రాయండి. (జగన్నాథ్)

THE NATIONAL TRADING Co
LUDHIANA. A-43

పసిపిల్లల యొక్క లివర్‌స్లీను వ్యాధులు

పసిపిల్లలలో యిట్టి వ్యాధులయొక్క ఫలితము లోపలలోపలనే జరుగుచుండును.

అయినప్పటికిని వ్యాధి ప్రారంభములో యీ దిగువ లక్షణములు కన్పడును.

1. అప్పుడప్పుడు కారణంగా జ్వరం తగులుచుండుట, 2. విరేచన బద్ధకము, కాబట్టి అజీర్ణ విరేచనములు 3. కక్కులు 4. విరేచనము ముదికి వర్ణముగానుండుట 5. ఆకలిలేకుండుట 6. పొట్ట ఉబ్బరము 7. మూత్రము నేలమీద ఎండిపోవుడు తెల్లని మచ్చలు 8. శిశువు పొట్టచల్లని నేలకు తగులునట్లు బోర్లగిల పండుకొనుట 9. పిల్ల తెప్పుడు మత్తుగా చికాకుగానుండుట మున్నగునవి.

వ్యాధి ముదిరినట్లయిన దిగువ లక్షణములు కన్పించును. 1. లివరునట్టూ నొప్పి. 2 ఎక్కువైన జ్వరము 3 కాళ్లు (చర్మము, మూత్రము కళ్ళు పసుపు వర్ణముగనుండుట) 4 పొట్టలో నీరుచేరి ఎక్కువగా ఉబ్బుట. 5 కడుపులోని ముఖ్యమైన నరములపైకి కన్పడుట. 6. కాళ్లు, చేతులు, ముఖము వాపు.

ఈ పసిపిల్లల వ్యాధులు కుదుర్చుట చాలా కష్టమని సాధారణంగా ప్రజలనుకుంటారు జమ్మి వెంకటరమణయ్యగారిచే మిక్కిలి శ్రద్ధతో కనిపెట్టబడి తయారు చేయబడిన "లివర్ క్యూర్" (రిజిస్టర్డు) వాడుటవల్ల అట్టి వ్యాధులను సులభముగా తగ్గించవచ్చునని చాలమంది వైద్యులే విశ్వసించుచున్నారు.

గమనిక:—నకలు మందులనుకొని మోసపోకుండుటకై పచ్చనిఅట్ట పెట్టెలలో విక్రయించు యీ మందు ప్రతి పెట్టెమీద "లివర్ క్యూర్" అనే బ్రేడునూగ్గన్నూ, జమ్మి వెంకటరమణయ్యగారి ఫోటోయున్నూ, ఉండుట గమనించండి.

మిగతా వివరములకు:—

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
పోస్టు బాక్సు నెం. 603,
2&3 శాలైవీధి, మైలాపూరు, మద్రాసు.

ఏజంట్లు:—కట్టా వెంకటరత్నంగారు,
హిందుపురము.

ది దక్కన్ ఎష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,
బెజవాడ.

భారతదేశములో కుటుంబ విపత్తులు సంభవించుట సర్వసాధారణము. అటువంటి విపత్తులు వచ్చినప్పటికి భద్రతను, సంరక్షణను పొందునట్లు మనము ప్లాను చేసుకొనవచ్చును- ఏల ఆలశించెదరు?—

మీ ప్రియతము లైన భార్యా, శిశువుల క్షేమము కనిపెట్టుట ఎల్లప్పుడూ మీ బాధ్యత, అందుచేత వారి దీనదశను తొలగించండి-చాల సులభము-అందరకు అందుబాటులో నున్నది.

భవిష్యత్తు అనిశ్చితము. కాని మేము మా పట్టాక్రింద నొసంగు సంరక్షణ చాల నిశ్చితమయినది.

నేడే ఒక పట్టా తీసుకొని మీ సమస్యను పరిష్కరించుకొనండి.
మీ సమీపమందలి ఏజంటుకో మాకో వ్రాయండి:

జిల్లా ఆర్గనైజర్లు, ఏజంట్ల పదవులు కొంచెమే ఖాళీగా నున్నవి.
దయచేసి మేనేజరుకు దరఖాస్తు చెయ్యండి:

మేనేజర్,
ది దక్కన్ ఎష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్., బెజవాడ.

తిరగనిచ్చి చూడండి!

దీని చల్లదనము ఉదకమండలమును ఓడించును

ఈ "కన్ను" మార్కు ఎలెక్ట్రిక్ ఫ్యాన్

శ్రేష్ఠమైన పనితనము గలది.
శబ్దము చేయకను, తడబడకను తిరుగును.
చుట్టును వలవంటి కప్పుండుటచే
మెట్టి అపాయము గలుగజాలదు.
ఖర్చు తక్కువ - సుఖ మధికము.
సైజులు 8, 12, 14, 16 అంగుళములు.

A. C. or D. C.
K. S. SHIVJI & CO.,
BROADWAY — MADRAS.

వ్యాధిరాకుండా కాపాడు మేలైన కవచము

పసిపిల్లకు గూడ మీరు మార్గో సోపు వాడవచ్చును. పిల్లలకు చర్మవ్యాధులు రాకుండా కాపాడుట కిది చాల మేలైన కవచము.

మార్గో సోపులోని మార్గో సారము చర్మమునకు టానిక్ వంటిది. పసిపిల్లలకు ఉత్తమమైన సబ్బు. పెద్దలకు గూడ మంచిదే అగును. 2

మార్గో సోపు

సువాసన గలది-మంచి ప్రభావము గలది

కలకత్తా కెమికల్

ఆంధ్ర దేశ వార్తలు

ఏలూరు

జూన్ 10:—వెంకట్రావ్ అండ్ కో ప్రొప్రైటరుగారు శ్రీ ఈదర వెంకట్రావు పంతులుగారి షష్టిపూర్తి మహోత్సవము ఈ నెల 3-4-5 తేదీలలో అతి వైభవముగా జరిగియుండెను. పైమూడు వారములు అఖండ సమారాధనలు, హోమాదికములు, పండితసత్కారములునూ, నేడు సమాగ 8 వేలమంది వీధులకు అన్నదానమును జరుపబడెను. (స్వ. వి.)

నందిగామ

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘము—నందిగామ నియోజక వర్గమునకు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు శ్రీమతి చాగర్లమూడి హనుమాయమ్మగారు అభ్యర్థులుగా నిలచిరి. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు తమ అభ్యర్థిత్వమునకు రాజీనామా యిచ్చినటులనూ, శ్రీమతి చాగర్లమూడి హనుమాయమ్మగారు (కృష్ణాజిల్లాబోర్డు ఉపాధ్యక్షురాలు) పోటీ లేకనే డిక్లేరు చేయబడినటులను తెలియుచున్నది. (స్వ. వి)

రాజోలు

జూను 10:—ఈ వూరికి 6 మైళ్ల దూరములోనున్న మగసేపల్లి అగ్రహారములో బోళ్లవారి టికి నిన్న పగలు 12 గంటలకు 1000 మంది కూలీలు ఏకమై దోపిడీనిమిత్తము వచ్చిరని సంగతి తెలియగానే, ఇచ్చటి పోలీసువారందఱు నగరపు పోలీసు వారి సాహాయముతో అచ్చటకు వెడలిరి. క్యాంపులోనున్న జిల్లా కలెక్టరు, పదిమేజిస్ట్రేటులుకూడ ఆ స్థలమునకు వెడలిరి. రాజమండ్రి రిజర్వు పోలీసువారి సాహాయ్యము కోరబడెను. సాయంత్రము 5 గంటలకు శాంతి నెలకొల్పబడెను. (స్వ. వి.)

విశాఖపట్టణము

జూన్ 11:— నిన్నటిదినం సాయంకాలం స్వసంఘ గ్రంథాలయభవనములో బ్రహ్మశ్రీ విద్వాన్ నిరోగి రామమూర్తిశాస్త్రిగారి అధ్యక్షతను, హిరమండల వాస్తవ్యులైన శ్రీ ఆర్య సోమయాజుల లక్ష్మీనారాయణగారు "బ్రహ్మచర్యము - ఉత్కృష్టత" అను విషయమును చక్కగూర్చి బహు విపులము ఉపన్యసించిరి. బ్రహ్మచర్య లక్షణములు - బ్రహ్మజ్ఞానవిశిష్టత - క్రమశిక్షణ - ఓజశ్శక్తి - ప్రాశస్త్యాది విషయములను గూర్చి, శ్రీ లక్ష్మీనారాయణగారు దీర్ఘముగ ప్రబోధించిరి. పిదప అధ్యక్షుని అంత్యోపన్యాసము జరిగెను. (స్వ. వి.)

బరంపురం

జూన్ 9:—గత 7-6-40 వ తేదీని గంజాం జిల్లా కాంగ్రెసుసంఘము రైతుల సబ్‌కమిటీ సమావేశము జరిగెను. క్యాంగ్రెస్ నిర్మాణ కార్యక్రమము, ప్రస్తుత రాజకీయ యుద్ధపరిస్థితులు, మొదలగు హంశములు జిల్లాకాంగ్రెస్ కమిటీవారి ఆదేశానుసారము రైతులలో ప్రబోధము గావించుటకు తీర్మానించిరి. జమీందారీ ప్రాంతాలలో రైతులుకూడే కష్టాలుగూర్చి చర్చ జరిగెను. ఆ ప్రాంతములలో ముస్తాజరీ సిస్టము లేకుండావేసే ప్రయత్నములు గావించుటకు సంకల్పించినట్లుకూడా తీర్మానించిరి. రైతుల సబ్‌కమిటీ సభ్యులుగా యీ దిగువవారు ఎన్నుకోబడిరి.

శ్రీ దివాకర్ పట్నాయకు (అధ్యక్షుడు) గోవిందచంద్ర మిశ్రా (కార్యదర్శి) ఆర్. డి. డి. జగన్నాథరావు, బొవమాలి మహారాణా, సత్యనారాయణ పట్నాయకు, మోహన్ బత్యూ, అమావలభబ్రహ్మ, లింగరాజుదాసు, జుగల్‌కిషోర్ పాణిగ్రాహి సభ్యులుగా ఎన్నుకోబడిరి. (స్వ వి)

మదనపల్లి

జూను 9:—గాయచోటినుంచి కడపకుపోవు బస్సు గువ్వలచెర్వు కనుమలో పోవుచుండగ, డ్రైవరు మోటారును ప్రక్కకుత్రిప్పుటకు ప్రయత్నించినపుడు మోటారు ఒకచెట్టునకు తగిలి ముందటిచక్రములు రెండుగిరిపోయెనట. డ్రైవరుకు గాయములు తగులలేదు. గాయములు తగిలిన ప్రయాణీకులను కడప గవర్నమెంటుఆస్పత్రిలో చేర్చిరి ఏడుగురుండి స్త్రీలకుకూడ గాయములు తగిలినవి. డ్రైవరుపై కేసుపెట్టబడింది. డ్రైవరు పేరు అబ్దుల్ సత్తార్.

* * *

చిత్తూరుతాలూకా సుమ్మండి గ్రామములో హిందూ ముస్లిముల సంఘర్షణకేసులో కుప్పుస్వామి నాయనివారును, మరి 12మంది ముద్దాయిలను విచారణనిమిత్తమునకు గాను చిత్తూరు సబుడివిజనల్ మేజిస్ట్రీటుకోర్టునుంచి హైకోర్టు ఉత్తర్వు మేరకు మదనపల్లి మొయింటు మేజిస్ట్రీటుకోర్టునకు విచారణకుగాను చేయబడినది. ప్రాసిక్యూషన్‌కథ యేమనగ, సుమ్మండి గ్రామములో పై ముద్దాయీలు మహమ్మదీయులమసీదులో పండిమాంసపు ముక్కలను, పందిపోకముక్కలను వేసి యూ వాళ్లతో కలహములు పెంచవలెనని దౌర్జన్యము చేరుట.

* * *

మదనపల్లి తాలూకా రంగసముద్రములోని కి॥ శే॥ సుబ్బన్న పోసుగూజులగారి ద్వితీయ పుత్రిక శ్రీమతి నాగమ్మ అను 16 సంవత్సరముల బాలికను, పుంగనూరుతాలూకా పార్లంపల్లె గ్రామపు గ్రామస్థుడగు యస్ శ్రీ వి. సీతారామయ్యకు యిచ్చి ఆ యమారిలోని శ్రీ వరసింహస్వామి దేవాలయములో వివాహము ఈ నెల 8 వ తేదీనాడు నైభవముగ జరుపబడెను. ఈ సందర్భమున చిత్తూరుబోర్డు హైస్కూలులోచదువు శ్రీనివాసరామయ్యగారు అచ్చట సమావేశమైనవారి నుద్దేశించి యుపన్యసించుచూ, ఇట్టి వివాహములు ధర్మసమ్మతమనియూ, ఇట్టివానిని అందరూ ప్రోత్సహించవలెననియూ కోరిరి. (స్వ. వి.)

ప్రొద్దుటూరు

జూన్ 10:—నిన్నటిదినము మునిసిపల్ ఆఫీసులో యెలిమెంటరీస్కూళ్ల అటెండెన్సుకమిటీ వారిసమావేశము జరిగినది. తలిదండ్రులనేక లెన్నో నోటీసులు జారీచేసినను వారిబిడ్డలను మునిసిపలు యెలిమెంటరీ పాఠశాలలకు బంపనందులకు వారిని కోర్టుద్వారా శిక్షింపవలయునని తీర్మానింపబడినది. పూర్వమువలెనే ప్రతివార్డునందు నిర్బంధ విద్యాప్రచారముగావించుటకుతీర్మానింపబడినది.

* * *

ఈ యూరిలో నూతనముగా స్థాపింపబడిన "పోలేపల్లె వీరబ్రహ్మంగారి డైరీఫారం"వారు శుద్ధమైన పాలు విక్రయింపుచున్నారు. ఈడైరీలో 12 సింధీ గోవులును 2 ఫిల్లీగేదెలును గలవు. వెన్న, బిస్కత్తులు మొదలుసునవి అమ్ముఏర్పాట్లు కూడ జేయబడుచున్నవి.

* * *

ఈ టవున్ కాంగ్రెసువారి సమావేశమందు శ్రీ డి. కృష్ణరావుగా రధ్యక్షులుగను, శ్రీ రామలింగారెడ్డిగారు కార్యదర్శిగను నెన్నుకొనబడిరి. (స్వ. వి)

తణుకు

జూను 8:—తణుకు తాలూకా కాంగ్రెసు సంఘ యాజమాన్యమున యీఊరికి సమీపంలో ఉన్న అజ్జరం గ్రామంలో సత్యాగ్రహశిబిరము క్రిందటి నెల 16 వ తేదీని ప్రారంభం చేయబడెను. శ్రీ చెఱుకువాడ వెంకటనరసింహముగారు అధ్యక్షత వహించారు. శ్రీ కొవ్వలి గోపాలరావుగారు శిబిరం ప్రారంభించారు. శిబిరంలో సుమారు 20 మంది సత్యాగ్రహులు శిక్ష నొందుచున్నారు. ప్రతి సాయంకాలము చుట్టుప్రక్క గ్రామాలనుండి చాలమంది ప్రేక్షకులు వస్తూన్నారు సాయంకాలమునందు జరిగే బూటింగులలో ప్రస్తుత పరిస్థితులను గురించి ఉపన్యాసములు యియ్యబడుచున్నవి. శ్రీ దండు నారాయణరాజుగారు శిబిరమునకువచ్చి అందు జరుగుచున్న యేర్పాటులను మెచ్చుకొనియాడిరి. కాశీవిద్యాలయమునందు అధ్యాపకులయిన శ్రీ కాళీపట్నపు కొండయ్యగారు ప్రకృతిలోనున్న వస్తు సముదాయాన్ని గురించి వాటియొక్క పరిణామాన్నిగురించి, విశ్వరూపాన్నిగురించి చక్కని ఉపన్యాసములను చెప్పిరి

శ్రీ కొవ్వలి గోపాలరావుగారు శిబిరనిర్వాహకులుగా ఉండి శిబిరమును చక్కగా నిర్వహిస్తున్నారు. (స్వ. వి)

నిడదవోలు

జూన్ 9:—ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులును, మాజీమంత్రియునగు శ్రీయుత టంగుటూరు ప్రకాశం పంతులుగారును, శ్రీ బి. యస్. మూర్తిగారును, శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారితో కూడి మొన్నటిరాత్రి యీ పురమున కరుదెంచిరి. కెనాలు బంగ్లాయందు మకాము జేసి, స్థానిక కాంగ్రెసువాదులతో ప్రస్తుత దేశ పరిస్థితులను గూర్చియు, కాంగ్రెసు నిర్మాణకార్యక్రమమును గూర్చియు చర్చించిరి. తమ యొక్క గ్రామ స్వయంపోషక విధానమును గూర్చి మాటాడిరి.

నిన్నటి వుదయమున నిచ్చట సమావేశ మగుచున్న 18 వ ఆంధ్రాయుర్వేద వైద్య మహాసభకు హాజరై శ్రీయుత ప్రకాశం పంతులుగారును, బి. యస్. మూర్తిగారును గ్రామపునరుద్ధరణ, గ్రామవైద్యము, గ్రామవైద్యుల కర్తవ్యమును గూర్చి వుపన్యసించిరి. అనంతరము శ్రీయుత జి. వెంకటరెడ్డి యం. ఎల్. ఏ, కొత్తిరెడ్డి దయానంద రెడ్డి, కందుల ఓబులరెడ్డి, యలుకూరు యల్లయ్య శ్రేష్ఠిగార్లతో గూడి, యిచ్చటికి సమీపమున నున్న తొగర్చేడు గ్రామమును దర్శించి అచ్చట కొత్తగా నెలకొల్పబడిన రాట్నపు పరిశ్రమను నీక్షించిరి ఆ గ్రామమును ఆదర్శగ్రామముగా జేయ సలహా కొసంగి, గ్రామముల స్వయంపోషక మొనర్చు విధానమును విశదీకరించిరి.

మధ్యాహ్నమున కచ్చటినుండి తిరిగివచ్చి, భోజనానంతరము, రైలుపై గుంటూరు వెళ్లిరి. (స్వ. వి.)

చిత్తూరు

జూన్ 9:—నిన్నటిదినము బోర్డు హైస్కూలు హాలులో జిల్లాకలెక్టరు, ఖాన్ బహదూర్ జావాద్ హుస్సేన్ గారి యాజమాన్యము క్రింద పై సంఘము తరపున నొకసభ కూడెను. ప్రముఖులు పెక్కండ్రు సభకు హాజరైరి.

దైవప్రార్థనానంతరము, ప్రొహిబిషన్ ఆఫీసరు, శ్రీ డి. వి. సుబ్బారావు, బి. ఏ. గారు జిల్లాకు మద్యనిషేధమువలన గల్గిన లాభములను గూర్చి విశదీకరించి మాటాడిరి.

తదనంతరము, శ్రీ పార్థసారథిఅయ్యంగారు, రావుసాహెబు, సి. వేంకటరమణయ్యర్ గారును మరికొందరున్ను మద్యనిషేధ ఫలితములను, గూర్చి మాట్లాడిరి కడపట అధ్యక్షుని యుపసాన్యముతోను, యుద్ధములో మిత్రపక్షములకి విజయము గలగవలెననే ప్రార్థనలతోను, డిప్యూటీ కలెక్టర్, జనాబ్ సయ్యదాహమద్ బహదూర్ గారి వందనములతోనున్ను సభ పూర్తి కాబడినది.

* * *

చిత్తూరుజిల్లాలో సహకారోద్యమ గౌరవ ప్రచారకులైన శ్రీ. టి ఎన్. ఉమాపతిఅయ్యగారును, ప్రచారకసంఘసహాయకారైన శ్రీ సుబ్రహ్మణ్యముగారున్ను, మేమాసమున చిత్తూరు తాలూకాలో గంగాధర నెల్లూరు మున్నగు గ్రామములలోను, తిరుత్తణి డివిజనులో, రాజపద్మాపురం, నెమ్మలి, తడుకుపేట మొదలగు గ్రామములయందున్ను సహకారోద్యమమును గూర్చి యచ్చటి పంచాయితీదార్లకు ఉపన్యాసములద్వారా బోధించుచు, గ్రామపునర్నిర్మాణమున నెల్లరు శ్రద్ధతో పాటుపడవలెననిన్ని కోరిరి. (స్వ. వి.)

ఆదవాని

5 6-40 తేదీ బుధవారంనాడు ఉదయము 9 గంటలకు బళ్లారినుండి ఇక్కడికి బళ్ళారిజిల్లా ఆంధ్రప్రాంతీయ కాంగ్రెస్ సంఘమున గల తగాదాలను విచారించుటకై వచ్చిరి. గత బళ్ళారిజిల్లా ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెస్ సంఘ యెన్నికల సరించి రిపోర్టులు పోవడమువల్లను, తగాదాలవల్లను జరిగిన అలజడి నివారించిరి. ముఖ్యముగా శ్రీ డా॥ లక్ష్మణ్ గారిని, శ్రీమతి యెలిజబెత్తు గారిని విచారించిరి. ప్రకృతమున్న బ. జి. అం. కాం. సం ప్రతినిధులను రద్దుచేసిరి. ఈ క్రింది వారిని శ్రీ పంతులుగారే యేర్పరచిరి:—

నూతన బళ్లారి ఆంధ్రప్రాంతీయ కాంగ్రెసు సభ్యులు:-శ్రీ కడుచూరి ఏ. వెంకటరెడ్డిగారు, అధ్యక్షులు, శ్రీ కె. బలరామసింగుగారు, ప్రధాన కార్యదర్శి. ఆరోనితాలూకాకు సభ్యులు:—శ్రీ వెంకటరెడ్డిగారు, శ్రీ కె. బలరామసింగు గారు శ్రీ శ్యాలే పరమేశ్వరప్పగారు, శ్రీ డాక్టరు కృష్ణమూర్తి యమ్మిగనూరు. డాక్టరు లక్ష్మణ్ గారు.

* * *

యమ్మిగనూరు చేనేతపారిశ్రామిక కార్యాలయమును శ్రీ ప్రకాశంపంతులుగారు దర్శించిరి. అక్కడ సభలో శ్రీ ప్రకాశంపంతులుగారు ఖద్దరు పారిశ్రమకు గూర్చియు, ప్రతియొక్కరును నూలువడికి తమంతబట్టితామె ఆనూలుతో గుడ్డలు నేసికొని ధరించుట యుత్తమమని ప్రసంగించిరి. ఆంధ్రరాష్ట్ర చేనేతపారిశ్రామిక సంఘఅధ్యక్షుడు అగు శ్రీయుత మాచాని సోమప్పగారు, పంతులుగారు అల్పాహారవిందు చేసిరి.

* * *

రాయలసీమయందు ఖాదీ ప్రచారముచేసి తిరుపతిలో దాదాపు పదిరోజులు ఉండి నేడు ఉదయము మెయిలులో తిరుపతినుండి కంభంపాటి లక్ష్మీనృసింహ సోమయాజులుగారు విచ్చేసిరి. మరల నేడో రేపో చిత్తూరుజిల్లాకు వెళ్లెదరు.

పునః ప్రతిష్ఠ

మునిసిపల్ ఆఫీసుమీద కాంగ్రెస్ త్రివర్ణ జాతీయపతాకము లేనందువలన గ్రామములో అలజడి కలిగినదానివలన మరల పురపాలకసంఘమువారు పతాకమును స్థాపించిరి. హైస్కూలు మీద ఇంకను స్థాపించలేదు.

ఆదవాని మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు 27 గురు పరీక్షకు కూర్చొనియుండిరి. అందున 15 మంది విద్యార్థులు విజయమొందిరి. (స్వ. వి.)

జమ్మలమడుగు

జూన్ 10:—నిన్నటి దినము పులివెందల క్యాంపులో జమ్మలమడుగు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారైన శ్రీ. వి. సూర్యారావు నాయుడుగారు బోయవారిపల్లి ఖూనీకేసులో ప్రాసిక్యూషను సాక్షుల విచారణ పూర్తిచేసిరి.

ఈకేసునందు బోడువారిపల్లి గ్రామములో ఫిబ్రవరి 28 తేదీన పెద్దఓబుల్ రెడ్డి అనునాతనిని వెంకటరెడ్డి మరి పదకొండు ముద్దాయిలు కొళ్లుచేతులు త్రిప్పి, దేహమున అనేక గాయములు కలుగజేసి ఖూనీచేసినారని నేరము తేబడినది. పెద్దఓబుల్ రెడ్డి పులివెందల ఆస్పత్రిలో ఒకరోజు చికిత్సపొంది మరుసటిరోజు మరణించెను. శవపరీక్ష జరిగినది. అవూరి సబ్ మేజిస్ట్రేటుగారు కూడ అప్పుడు హాజరైయుండినందున వారుకూడ ఒక ప్రాసిక్యూషనుసాక్షి. గనుకనే కేసును సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు గారు విచారించవలసి వచ్చినది.

పదునాలుగుమంది ప్రాసిక్యూషను సాక్షులను విచారించిరి. కడప పబ్లిక్ ప్రాసిక్యూటర్ హబిబుల్లాసాహెబుగారే ప్రాసిక్యూషను జరుపుచున్నారు. ముద్దాయిల తరపున బల్లారి శివరావుగారున్ను పులివెందల వకీలు కె. శ్రీనివాసరావుగారున్ను హాజరైరి. (స్వ. వి.)

కలరావల్ల మరణము?

ఈగ్రామం శ్రీనారాపురస్వామివారి ఆలయమునకు ధర్మకర్తగ చాలకాలము పనిచేసిన శ్రీ. వెల్లాల రామనుబ్బయ్యగారు ముద్దానూరికి ఒక వైశ్యయింటిలో పెండ్లిచేయించను పోయివుండి వాంతిభేదివల్ల నిన్నటిదినం మరణించిరి. దహన సంస్కారం ఈరోజు ఇచ్చటనే జరిగినది.

కలరా వ్యాపించుచున్నట్లు సూచనలు కనబడుచున్నవి. (స్వ వి.)

దోపిడిప్రయత్నము - పోలీసులకాపలా

మాదేపల్లి, జూను 9: — ఈ తాలూకాలో కెల్ల ధనవంతులని పేరుపడిన బోళ్ల బులిసుబ్బారాయుడు చౌదరిగారికి ఈ ప్రాంతమందలి పేదలు ఆంధ్రులు వెయ్యినుండి వారి ధాన్యపుగాదెలువగైరాలు దోచుకొందుమని ముందుగా కబురుచేసి నిన్న 11 గంటలకు అన్నివైపులనుండి తిండిములుగా గ్రామంలోకి వచ్చిరి ఆదవాళ్లు కూడా పంచులు, తట్టలతో వచ్చిరి. బోళ్లవారు ముందుగా జాగ్రతపడి పోలీసుసహాయం రప్పించిరి. దోపిడిప్రయత్నమున వచ్చెడివుంపులనులాతీలతో మోది సాగనంపిరి కొంతమందినిలిచి అన్నములేరు. కూలి తక్కువ, ఆకలితీర్చండి - అని అడిగిరి. పోలీసువారు వారిని సమాధానపఱచి పంపివేసిరి. రాత్రికి రిజర్వు పోలీసులు 30 మంది వచ్చి కాపలా యున్నారు. భయము తగ్గలేదు.

టి. విశ్వనాథం

కైరాజిల్లాలో నొక పూర్తిగ్రామము కాలిపోవుట

అహమ్మదాబాదు, జూన్ 10:—కైరాజిల్లాలో నొక పూర్తిగ్రామము పరశురామప్రీతి అయినట్లు తెలుపబడుచున్నది. దాదాపురూ.50 వేలవరకునష్టమయ్యెనని(అ ప్రె.)

ఇప్పటి సరియైన జాగ్రత

అనగా

తరువాత పటుత్వముగల దంతములని అర్థము

పసిబిడ్డలకు మొట్టమొదటి దంతము మొలిచిన వెంటనే కనీసము రోజుకు రెండుసార్లు కొలినాస్‌తో (Kolynos) బ్రష్ చేయవలసినదని దంతవైద్యులు చెప్పుదురు.

కొలినాస్ (Kolynos) దంతములను పరిశుభ్రపరిచి చిగుళ్లను ఆరోగ్యముగా నుంచుటయే కాక, దంతములు కదలుటకు కారణభూతములైన క్రిములనుండి కాపాడును. ఏ యితర మామూలు టూత్ పేస్టు గూడ యిటువంటి రక్షణ యొసగలేదు.

ప్రతిదినము మీ బిడ్డకు దంతములను బ్రష్‌తో కొలినాస్ (Kolynos) రుద్ది వాటిని పరిశుభ్రముగా నుంచి అంటువ్యాధులనుండి కాపాడుడు.

ఈ కొలినాస్ (Kolynos) అలవాటు, జీవితారంభములోనే మొదలుపెట్టిన యెడల, తరువాత పటుత్వము గల దంతము లేర్పడును. బిడ్డలు దాని ఉల్లాసకరమైన మంచి రుచికి ఆనందింతురు.

కొలినాస్ (Kolynos) లో జంతువుల క్రొవ్వు లేదు. తయారు చేయునప్పుడు అది మానవుల హస్తములతో స్పృశింపబడదు.

పోడిమికి - పెద్ద ట్యూబు కొనుడు.

322

KOLYNOS
the economical
DENTAL CREAM

హిందూస్థాన్ స్కౌటుమాస్టరు శిక్షణ శిబిరము

కాకినాడ, జూను 8:— శ్రీ మొసలికంటి తిరుమలరావు యం.యల్.ఏ. (సెంట్రల్) గారు (జిల్లాకమిషనరు, హిందూస్థాన్ స్కౌటుఅసోసియేషను, కాకినాడ) నిన్న సాయంకాలం చామర్లకోట హైస్కూలు ఆవరణలో హిందూస్థాన్ స్కౌటు ఉపాధ్యాయ శిక్షణ శిబిరము యొక్క ప్రారంభోత్సవము జరిపిరి. ఈ శిబిరము మద్రాసురాష్ట్రము హిందూస్థాన్ స్కౌటుసంఘమునకు అఫిషియలుకమిషనరైన శ్రీ రాజగోపాలన్ గారిచే నడుపబడుచున్నది. కాకినాడ నగర కాంగ్రెసుసంఘాధ్యక్షుడు శ్రీ పైండా వెంకట నారాయణగారి శిబిరమున చేరిరి.

శ్రీ తిరుమలరావుగారు మాట్లాడుచు ఏ దేశము యొక్క రక్షణ కైనను శిక్షణపొందిన భటులు అత్యవసర మనిరి. ప్రస్తుత ప్రపంచస్థితి ననుసరించి చూచినచో హిందూదేశ నిస్సహాయస్థితి వెల్లడి యగు చున్నదనిరి. కాబట్టి హిందూదేశమునందలి యువకులందఱు స్కౌటు ఉద్యమములోచేరి పని చేసిన కొంత ఉపయోగ ముండగలదనిరి. ఈ సారి లాభరుకు 1000 మంది విద్యార్థులైనా తరిలీతు పొందుట కిక్కడ అవకాశములకలవని హెచ్చరించిరి.

కార్యదర్శి శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావు గారి వందనములతో కార్యక్రమము ముగిసెను. శిక్షణశిబిరము 15 రోజులు నడుపబడునని తెలియుచున్నది. (స్వ. వి.)

ఖాక్సారుల నిర్బంధం

(*)

పంజాబు ప్రధాని ప్రకటన

శత్రువుతో సంబంధ ముస్నదనుట

యుద్ధపరిస్థితి ననుసరించి తీవ్రచర్య

లాహోరు, జూను 11:—

పంజాబుప్రధాని సర్ సికందర్ గారు ఖాక్సా ఉద్యమమునకు శత్రుదేశములకును సంబంధమున్నదని ప్రభుత్వమునకు స్పష్టముగా తెలియు వచ్చినది ఇట్లు ప్రకటన గావించియున్నారు:—

"యుద్ధపరిస్థితుల నెదుర్కొనుటకుగాను ఇండియా ప్రభుత్వం తన సైన్యమును హెచ్చించుచర్యలు గైకొనుచున్న సంగతి అందరికి తెలిసియున్నది. రాష్ట్రములలో చట్టక్రమమును శాంతిని స్థాపించి కలవరములు లేకుండ చూచుకొనుట మన మిట్టముదటికర్తవ్యమై యున్నది. యుద్ధకార్యములవంకకు మనదృష్టి యంతయు కేంద్రీకరించవలె నన్నచో, మనదృష్టి నాకర్షించుచున్న అంతేకలహములు మటుమాయము కావలెను.

ఒక్క ఇండియా యొక్క భవిష్యత్తేగాక, నాగరిక ప్రపంచము యొక్క భవిష్యత్తు అనిశ్చయావస్థలో నున్న ప్పుడు, స్వాతంత్ర్యప్రియత్వము గల ముస్లిం దేశములు ఇతరదేశములు ప్రపంచమును జర్మను ఉపద్రవమునుండి ఉద్ధరించుటకు కంకణము కట్టుకొనియున్నప్పుడు ఖాక్సారుల విపరీతచేష్ట చాలా అనర్థదాయకము. లాహోరు మసీదులలోను, ఇతరపట్టణములలోను ఉన్న ఖాక్సారులందరికి ఈ సంగతి తెలియక పోవచ్చును. వారికి తెలిసినను తెలియక పోయినను వారిచర్యలు మూలంగా ముస్లింలంతటి విరోధియు, నాగరికతావిధ్వంసకుడునగు శత్రువుకి నిరమగు సహాయము చేయుచున్నది.

ఈ దేశములో కొన్నిసంస్థలు విదేశముల ప్రాపకముమూలంగా వృద్ధిపొందుచు వాటి ఆజ్ఞప్రకారము నడుచుకొనుచున్నవి. తను కేవిధముగా ఎక్కడనుండి ఈసమాచారము తెలియవచ్చెనో ప్రభుత్వంవారు బయలుపరుచుటకు శ్రేయస్కరము కాగుటచే ప్రజలకు ఋజువులు వివరములు తెలుపుటకు వీలుపడుటలేదు.

ఖాక్సారులకు శత్రువుతో సంబంధం

ఖాక్సారుద్యమమునకును, శత్రుదేశములకును స్పష్టముగ సంబంధము కలదని ప్రభుత్వంవారికి సందేహమున కెడములేకుండా తెలిసినది. ఖాక్సారులలో పెద్దవారికేగాని క్రిందివారికి కొంతమంది నాయకులకు కూడ ఈసంబంధమును గురించి తెలియక పోవచ్చును. కాని వారి చర్యల యొక్క రుష్పలితము లంకిమాత్రమున ఎట్లు నివారితమగును?

తమకు శత్రువుతో ఏవిధమగు సంబంధము లేదని ఖాక్సారులు చెప్పిరిగాని, చెప్పినదానికనుగుణముగా, వారు చట్టవిరుద్ధముగ కార్యములనుండి విరమించి మసీదులందు వదలి ఇళ్లకు పోయి, యుద్ధప్రయత్నములకు తోడ్పడుచు సమైనదే వారిమాటను నమ్ముటకు వీలగును. ఖాక్సారుల స్వార్థకమైన అనర్థదాయకమైన కార్యములను ఏకగించికొనువారు ముస్లిములలో చాలామంది ఉన్నారు.

ఖాక్సారులు చట్టవిరుద్ధముగ చర్యలు మానుకొనకపోవుటచేత చట్టబద్ధప్రకారం తగినచర్య తీసికొనవలసినదని ప్రభుత్వంగారు తమ ఉద్యోగులను నాజ్ఞాపించవలసి వచ్చినది

ఖాక్సా ఉద్యమమును తమ రాజకీయోద్దేశ్యములను సఫలపరచుకొనుటకుగాను ఉపయోగించు సంకుచితదృష్టిగల పెద్దమనుష్యులు వివేకులు ప్రవర్తించవలెనని కోరుచున్నాను. చట్టబద్ధ, శుద్ధాంతఃకరణులను అగు ప్రజలు తమను సంరక్షించుగాని తమ ఆస్తినిగరించుగాని ఎటువంటి భయము పెట్టుకొనవలసరములేదు. ప్రభుత్వంవారికి గనవసతియున్నది ఈ రాష్ట్రంలో ఎటువంటి కలవరము సంభవింపకుండ, యుద్ధప్రయత్నములు నిర్విఘ్నముగ కొనసాగునట్లు తగిన కట్టుదిట్టములు చేయగలము."

అదనపు పోలీసుదళం

లాహోరు, జూను 11:—

ఖాక్సారుల అల్లర్లను అణచుటకుగాను లాహోరు నగరములో ఏడాదివాటు ఒక అదనపు పోలీసుదళమును ఉంచవలచిరి. ఈ దళమునకు ఖర్చు ఖాక్సారు ద్యమము పట్ల సానుభూతి కనబరిచిన హిందువుల దగ్గరనుండి ముస్లిముల దగ్గరనుండి వసూలు చేయుదురు. ఈ దళములో 50 కాన్స్టేబులులు, తగినంతమంది పోలీసధికారులు ఉందురు.

300 ఖాక్సారుల అరెస్టు

లాహోరు, జూను 11:—

నగరములోని తొమ్మిది మసీదులలో పోలీసువారు ఒక్కసారిగా ప్రవేశించి 300 మంది ఖాక్సారులను అరెస్టుచేసిరి. ఖాక్సారు లింతవరకు ఈ మసీదులలో తలదాచుకొనుచుండిరి.

సైనికులను పిలిపించుట

అల్లర్లు జరుగకుండ నివారించుటకుగాను నగరములోని ముఖ్యస్థలములలో సైనికులు కాపలా కాయుచున్నారు.

యుద్ధపరిస్థితి కారణము

సిమ్లా, జూను 11:—

యూరపులో యుద్ధము తీవ్రమగుటవల్ల పంజాబు ప్రభుత్వంవారు, మతస్థులైన మసీదులు తమ నివాసస్థానములుగాను ఉపయోగించుచున్న ఖాక్సారులను అరెస్టుచేయుటకు సన్నద్ధులయిరి. రావల్పిండిలో ఒక మసీదులో కన్నీటి వాయువు ఉపయోగించి పోలీసువారు 50 ఖాక్సారులను అరెస్టుచేసిరి. 19 మంది పారిపోయిరి. 5 గురు పోలీసులతో పెనగులాడిరిగాని రక్తపాతము కాలేదు.

పోలీసులకు ఖాక్సారులకు సంఘర్షణ

లాహోరు, జూను 11:—

నగరములో తొమ్మిది మసీదులమీద పోలీసువారు పూర్వనిర్ణీత ప్రకారం, సూర్యోదయం కాకముందే దాడి వెడలిరి. కొన్ని మసీదులలో ఖాక్సారులు తిరుగబడుటవలన 8 మంది పోలీసధికారులకు ఇద్దరు కానిస్టేబులులకును గాయములయ్యెను. అరెస్టులు చేయగల్గుటకుగాను పోలీసువారు కన్నీటి వాయువును ప్రయోగింపవలసి వచ్చెను. ఒక పోలీసధికారి స్వరక్షణార్థము రివాల్వరు ప్రేల్చెను. అపాయకరమైన పరిస్థితిలో నున్న ఒక ఖాక్సారును ఆస్పత్రి చెర్చిరి. అతడు మరణించెను. మరణకారణము సరిగా తెలియుట లేదు.

గాయపడిన పోలీసధికారులు

రగాయపడిన పోలీసధికారులలో ఈ క్రిందివారున్నారు:—

"నిల్లాగు పోలీసు శిక్షణ పాఠశాల ప్రిన్సిపాలును కన్నీటి వాయుప్రయోగ దళమునకు అధిపతులును అగు హ్యూయుగారు, సి. ఐ. డి పోలీసు సూపరింటెండెంటు డ్రెంటుగారు లాహోరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు డెయిలరుగారు పోలీసుసూపరింటెండెంటు మార్టనుగారు, మార్టనుగారి స్థితి అపాయకరముగానున్నట్లు తెలియుచున్నది. నలుగురు సబిన్స్పెక్టరులకు ఇద్దరు పోలీసు కాన్స్టేబిలులకు గూడ గాయములు తగిలెను.

సుమారు వెయ్యిమంది ఈ దాడిలో పాల్గొనిరి కొని మసీదులలో ముస్లిము యూరోపియను పోలీసధికారులు మాత్రము ప్రవేశించిరి మసీదుల పవిత్రతకు భంగము కలుగకుండుటకై వీరందరు, కాలిజోళ్లు బయటవిడిచి లోనికిపోయిరి.

ముస్లింపేటలలో దుకాణములు మూసివేయబడెను. అరెస్టుచేసిన ఖాక్సారులను లాహోరు సెంట్రలు జెయిలులో నుంచిరి.

మసీదులలో ఖాక్సారులు తిరిగి ప్రవేశింపకుండ, పోలీసులు కాపలాయున్నను 16 గురు గోల్డెక్ మాస్కు (మసీదు) ప్రవేశించినట్లు తెలియుచున్నది.

అరెస్టు అనంతరము గలభాజరుగలేదు.

వివరములు

లాహోరు ఖాక్సారుల కేంద్రములగు పది మసీదులలో ఒకమసీదునుండి మాత్రము ఖాక్సారులను వెళ్లగొట్టుట పోలీసువారికి ఇంతవరకు సాధ్యముకాలేదు. చుట్టుప్రక్కల ఇళ్లనుండి నిరంతరమగు శిలావర్షము పోలీసులపై కురిపింపబడెను.

గుంబాజ్ నిలామసీదులలో తప్ప మిగతా మసీదులలో కన్నీటివాయుప్రయోగము గావించిరి. సున్హేరీమసీదులో ఈవాయుప్రయోగము చాలా ఆక్రమకరము వచ్చెను. లేకున్నచో తీవ్రమగు ఖాక్సారు ప్రతిఘటనమును ఎదుర్కొనవలసివచ్చెడిది. ఈ మసీదులో అరెస్టుచేసినవారిలో ఖాక్సారునాయకులగు అబ్దుల్ జబ్బార్ గారోకరు ఉంచి మసీదులలో ఖాక్సారులు నెలతీయకుండ పోరాడి 14 గురు గాయపడిరి. వారిని ఆసుపత్రిచేర్చిరి. ఒకడుమాత్రమే గుండెదెబ్బవల్ల మరణించెను. పోలీసు సూపరింటెండెంటు మార్టనుగారు గాయపడినది బుఖారీఖాన్ మసీదులో. ఇంటిపైప్రక్కనుమీదనుండి కిందపడినట్లు చెప్పుకొనుచున్నారు. స్వరక్షణార్థము వీరు రెండుమూడుసార్లు రివాల్వరు ప్రేల్చవలసి వచ్చెనట. 59 మంది ఖాక్సారులను బోర్స్టలు జయిలుకు పంపిరి. డబ్బెంటుగారికి స్వల్పమైన గాయములు మాత్రమే తగిలెను.

తెల్లవారకముందే పోలీసులు వచ్చుటవలన ఆసమయముతో చాలామంది ఖాక్సారులు మసీదులలో నిద్రించియుండవలసినదే. కాని ఈసంగతి ముందుగా తెలియుటవలన వారు మేల్కొని సిద్ధముగా నుండిరి.

గోల్డెక్ మాస్కులో వారి నాయకుడు ఈల వెయ్యగానే వారు పారలు ధరించి పోలీసులపై బడిరి. పోలీసువారు కన్నీటివాయువు ప్రయోగించినపిదపగాని అరెస్టుచెయ్యగలుగలేదు. 80 మందిని అరెస్టుచేసిరి.

బుకాన్బాను మసీదు నుండి ఒక ఖాక్సారు క్రిందదూకుటవల్ల మరణించెను. సాయంత్రం 5-30 వరకు పోలీసువారి పనిలో నిమగ్నులై యుండిరి. మసీదులలో ఖాక్సారుల ఆయుధములు ఖడ్గములు శూలములు పారలు దొరకెను.

రావల్పిండి, జూను 11:—

పంజాబు ప్రభుత్వంవారి ఉత్తర్వుల ననుసరించి పోలీసు సూపరింటెండెంటు స్కాటుగారు పోలీసుదళముతో దక్షిణపు గోడదూకి ఇక్కడి జుమ్మామసీదు ప్రవేశించిరి. ప్రార్థనలు చేయుచున్నవారిని బయటికి పంపివేసి, ప్రఘటనసంసిద్ధులగు ఖాక్సారులపైన కన్నీటి వాయువు ప్రయోగించి, ఇరవై నిమిషములలోగా 50 మందిని అరెస్టుచేసిరి. కొద్దిగాయములు తప్ప ఇరువాసులవారికి పెద్ద దెబ్బలు తగులలేదు. 19 మంది ఖాక్సారులు పారిపోగలిగిరి. (అ. ప్రె.)

మదరాసు

వెండి బంగారు ధరలు

చెన్నపురి, జూన్ 12:—

పవరను 1-తోలా (రూకధర)	30-7 0
పవరను 1-తోలా (చిల్లరధర)	31 8 0
మింటుబార్ గోల్డుమీదలు 1-తోలా (రూకధర)	44 8 0
,, ,, (చిల్లర)	44 10 0
గోల్డుమూసా తులము 1-తోలా	44 0 0
సీసువండి తులము 100-తోలా (రూకధర)	64 4-0
,, (చిల్లర)	63 8-0
వెండికడ్డీ 1-తోలా	0 11 0

సరిహద్దురాష్ట్రంలో దోపిడులు

కాంగ్రెసునిధికి ధనసహాయం

పెషావరు, జూను 11:—

"సరిహద్దురాష్ట్రంలో దక్షిణజిల్లాలలో కొండజాతులవారు తిరుగుచూ ప్రజలసొమ్ములను దోచుకొనిపోవుచున్నారు. వీరికి సహాయం చేయుటానికి కాంగ్రెసునిధికి ధనము నియ్యవలెను. ధనమును పంపగోరేవారు రూపాయిలనుగాని నోట్లనుగాని చెక్కులనుగాని రాష్ట్రీయకాంగ్రెసు సంఘాధ్యక్షుని కాతాకు జమకట్టగోరుచూ పెషావరు పేటలో ఇంపీరియలు బాంకి మేనేజరుకు సంపవలెను- అని రాష్ట్రీయకాంగ్రెసుసంఘం అధ్యక్షుడు మియాను జాఫరుషాగారు భారతీయులనందరినీ కోరుతూ ఒకప్రకటన చేశారు.

(అ. ప్రె.)

"నిల్లాగు పోలీసు శిక్షణ పాఠశాల ప్రిన్సిపాలును కన్నీటి వాయుప్రయోగ దళమునకు అధిపతులును అగు హ్యూయుగారు, సి. ఐ. డి పోలీసు సూపరింటెండెంటు డ్రెంటుగారు లాహోరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు డెయిలరుగారు పోలీసుసూపరింటెండెంటు మార్టనుగారు, మార్టనుగారి స్థితి అపాయకరముగానున్నట్లు తెలియుచున్నది. నలుగురు సబిన్స్పెక్టరులకు ఇద్దరు పోలీసు కాన్స్టేబిలులకు గూడ గాయములు తగిలెను.

సుమారు వెయ్యిమంది ఈ దాడిలో పాల్గొనిరి కొని మసీదులలో ముస్లిము యూరోపియను పోలీసధికారులు మాత్రము ప్రవేశించిరి మసీదుల పవిత్రతకు భంగము కలుగకుండుటకై వీరందరు, కాలిజోళ్లు బయటవిడిచి లోనికిపోయిరి.

ముస్లింపేటలలో దుకాణములు మూసివేయబడెను. అరెస్టుచేసిన ఖాక్సారులను లాహోరు సెంట్రలు జెయిలులో నుంచిరి.

మసీదులలో ఖాక్సారులు తిరిగి ప్రవేశింపకుండ, పోలీసులు కాపలాయున్నను 16 గురు గోల్డెక్ మాస్కు (మసీదు) ప్రవేశించినట్లు తెలియుచున్నది.

అరెస్టు అనంతరము గలభాజరుగలేదు.

వివరములు

లాహోరు ఖాక్సారుల కేంద్రములగు పది మసీదులలో ఒకమసీదునుండి మాత్రము ఖాక్సారులను వెళ్లగొట్టుట పోలీసువారికి ఇంతవరకు సాధ్యముకాలేదు. చుట్టుప్రక్కల ఇళ్లనుండి నిరంతరమగు శిలావర్షము పోలీసులపై కురిపింపబడెను.

గుంబాజ్ నిలామసీదులలో తప్ప మిగతా మసీదులలో కన్నీటివాయుప్రయోగము గావించిరి. సున్హేరీమసీదులో ఈవాయుప్రయోగము చాలా ఆక్రమకరము వచ్చెను. లేకున్నచో తీవ్రమగు ఖాక్సారు ప్రతిఘటనమును ఎదుర్కొనవలసివచ్చెడిది. ఈ మసీదులో అరెస్టుచేసినవారిలో ఖాక్సారునాయకులగు అబ్దుల్ జబ్బార్ గారోకరు ఉంచి మసీదులలో ఖాక్సారులు నెలతీయకుండ పోరాడి 14 గురు గాయపడిరి. వారిని ఆసుపత్రిచేర్చిరి. ఒకడుమాత్రమే గుండెదెబ్బవల్ల మరణించెను. పోలీసు సూపరింటెండెంటు మార్టనుగారు గాయపడినది బుఖారీఖాన్ మసీదులో. ఇంటిపైప్రక్కనుమీదనుండి కిందపడినట్లు చెప్పుకొనుచున్నారు. స్వరక్షణార్థము వీరు రెండుమూడుసార్లు రివాల్వరు ప్రేల్చవలసి వచ్చెనట. 59 మంది ఖాక్సారులను బోర్స్టలు జయిలుకు పంపిరి. డబ్బెంటుగారికి స్వల్పమైన గాయములు మాత్రమే తగిలెను.

తెల్లవారకముందే పోలీసులు వచ్చుటవలన ఆసమయముతో చాలామంది ఖాక్సారులు మసీదులలో నిద్రించియుండవలసినదే. కాని ఈసంగతి ముందుగా తెలియుటవలన వారు మేల్కొని సిద్ధముగా నుండిరి.

గోల్డెక్ మాస్కులో వారి నాయకుడు ఈల వెయ్యగానే వారు పారలు ధరించి పోలీసులపై బడిరి. పోలీసువారు కన్నీటివాయువు ప్రయోగించినపిదపగాని అరెస్టుచెయ్యగలుగలేదు. 80 మందిని అరెస్టుచేసిరి.

బుకాన్బాను మసీదు నుండి ఒక ఖాక్సారు క్రిందదూకుటవల్ల మరణించెను. సాయంత్రం 5-30 వరకు పోలీసువారి పనిలో నిమగ్నులై యుండిరి. మసీదులలో ఖాక్సారుల ఆయుధములు ఖడ్గములు శూలములు పారలు దొరకెను.

రావల్పిండి, జూను 11:—

పంజాబు ప్రభుత్వంవారి ఉత్తర్వుల ననుసరించి పోలీసు సూపరింటెండెంటు స్కాటుగారు పోలీసుదళముతో దక్షిణపు గోడదూకి ఇక్కడి జుమ్మామసీదు ప్రవేశించిరి. ప్రార్థనలు చేయుచున్నవారిని బయటికి పంపివేసి, ప్రఘటనసంసిద్ధులగు ఖాక్సారులపైన కన్నీటి వాయువు ప్రయోగించి, ఇరవై నిమిషములలోగా 50 మందిని అరెస్టుచేసిరి. కొద్దిగాయములు తప్ప ఇరువాసులవారికి పెద్ద దెబ్బలు తగులలేదు. 19 మంది ఖాక్సారులు పారిపోగలిగిరి. (అ. ప్రె.)

భారత దేశైక్యము

గౌ॥ భూలాభాయ్ దేశాయి ఉద్బోధ

కలకత్తా, జూన్ 11

"యుద్ధవేషగులు మనలను దట్టముగా నావరించుచున్నారు. ఈ సమయమున భారతీయులు భారతీయులు మేమనునే విచారింపవలసియున్నదని నేను తలచుచున్నాను. ప్రస్తుత స్థితిగతుల నెదుర్కొనుటకు మన మొకవేళ పోలీసులను గ్రహించి దేశరక్షణకే ప్రధానముగా నుంచుకొనవలెను. ఇట్లయినచో మన భవిష్యత్తు చాలా సంతోషకరముగా నుండును. ఆసియాఖండానికి ఇప్పుడు పూర్వము బెంగాలు ప్రధాని ఏ. కె. ఫజులుల్ హక్కు గారు యునైటెడ్ ప్రెస్ వారితో మాట్లాడుచు చెప్పిరి.

మరియు ఆయన యిట్లు చెప్పెను:—

చెదురులోనుండి మంచి వచ్చును. ఈ యుద్ధము తటస్థించుటచేత భారతదేశైక్యము కేవలము స్వప్నములగుగాక, నిజముగ దైవసంకల్పమై యుండినోపు. దేశమును కాపాడుటకు హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు కలిసిన సేవను మనము చూచెదముగాక! ముఖ్యముగా దేశరక్షణకై బెంగాలులో యిట్టిసేవ కేర్పరుచుటకు మనము ప్రయత్నించెదము."

డార్జిలింగువార్త తెలిపినట్లు బెంగాలు ప్రధాని సిమ్లా వెళ్లుటలేదు. ఢిల్లీమీగుగా బొంబాయివెళ్లి మౌలానా అబుల్ కలమ్ అజదుగారిని చూచును. బహుశః ఆయన సర్ సికందర్ హయత్ ఖానుగారితో కలిసి బొంబాయి వెళ్లును. సర్ సికందరుగారు 14 తారీఖు ఉదయము ఢిల్లీనుండి బొంబాయి వెళ్లును. బహుశః సికందర్ గారు కాంగ్రెస్ అధ్యక్షుని చూడవచ్చును. మత సఖ్యతకై ప్రణాళిక తయారుచేయుటకు కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడును, మహమ్మదీయ ప్రధాన మంత్రులును సమావేశ మగుచున్నారు. సైనికులలో తన్నుకలసికొనవలసినదని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు బెంగాల్ పంజాబు ప్రధానులను కోరియుండెను. కాని యితర పనులవలన వారు రాజాలక పోయిరి. తరువాత జూన్ 13 తారీఖున ఢిల్లీలో ఒక సభ యేర్పాటు చేయబడెను. ఈ సభకు డా॥ ఖాన్ సాహెబు, సింధు ప్రధానిగారలు గూడ ఆహ్వానింపబడిరి

(యు. ప్రె.)

భారత ముస్లింలీగు కార్యసంఘసభ

బొంబాయి, జూను 11:—

ఈనెల 15 వ తేదీని బొంబాయిలో భారత ముస్లింలీగు కార్యసంఘసభ జరుగుతుంది. జిన్నాగారు నిన్నమాత్రేరానునుంచి బొంబాయివచ్చారు. యూరపులో యుద్ధపరిస్థితులు భారతదేశ విభజనం, ముస్లిం జాతీయ వలంటీరుదళం, కాంగ్రెసు-ముస్లింలీగు నాయకులకు మళ్లీ రాయబారాలు, రక్షణం గురించి దొరతనంవారికి సహాయం మొదలైన విషయాలను గురించి సభవారాలో చిస్తారు. (యు. ప్రె)

కరాచీ కార్పొరేషనుసభలో తీర్మానము

కరాచి, జూను 11:—

భారతప్రజలు విషమస్థితిని విచారించి, విభేదములనన్నిటిని చంపుకొని, శత్రువు నెదుర్కొనుటకు యావచ్ఛక్తులు వినియోగింపవలెనను తీర్మానమును కరాచి మునిసిపల్ కార్పొరేషనులో సర్ అబ్దుల్లాహారూనుగారు ప్రతిపాదింపనున్నారు.

షరతులులేకుండ సహాయము

పెషావరు, జూను 11:—

సరిహద్దు రాష్ట్రీయ శాసనసభలో హిందూ సిక్కు జాతీయపార్టీనాయకుడగు రాయ్ బహదూర్ మెహర్ చందుఖాన్ గారు గాంధిమహాత్మునికి విజ్ఞాపనముగావించు షరతులు లేకుండ మిత్రమండలికి తోడ్పడవలెననియు, రాష్ట్రములలో ప్రజాప్రతినిధిప్రభుత్వముల నేర్పరుచవలెననియు కోరుచున్నారు. (అ ప్రె.)

యుద్ధ అలవెన్సు

మ॥ రా॥ ప్రభుత్వంవారి నిర్ణయము

నాగపూరు, జూన్ 11:—

మ॥ రా॥ ప్రభుత్వంవారు టెక్స్టయిల్ ఇన్క్వయిరీ మిటీ నిశేదికను మిల్లు యజమానుల యొక్కయు, నాగపూరు మిల్లుపనివారి సంఘముయొక్కయు విజ్ఞాపనలను విచారించిన వస్తువులు ప్రియమైనందున అలవెన్సు యివ్వవలెనని కమిటీవారు గావించిన సలహాలను యజమానులు అమలుపరుపవలెనని ప్రభుత్వమువారు కోరిరి. ఇందువిషయమై త్వరలో ప్రకటన వెలువడును.

టెక్స్టయిలు కమిటీ సలహాలను విచారించుటకు పని రి యూనియనుసభ్యులు సమావేశమైరి. కొంత తక్కువమంది సభకు రాకపోవుటవలన జూన్ 13 తారీఖుకు సభ ఆపుచేయబడెను. (అ. ప్రె)

ఐరోపాకు విమాన సర్వీసు

కలకత్తా, జూన్ 12:—

యుద్ధమువలన బ్రిటిష్ ఓవర్సీస్ ఎయిర్ వే కార్పొరేషనువారు విమానసర్వీసు మానిరి. కాని డచ్చిఎయిర్ లైన్సు (కే. ఎల్. ఎమ్.) వారు యింకను తుదినిర్ణయమునకురాలేదు. జూన్ 10 తారీఖున బటేవియానుండి సెపిల్సుకు బయలుదేరవలసిన కె. ఎల్. ఎమ్. ప్లేనుబయలుదేరలేదని బటేవియా కార్యాలయమునుండి కలకత్తాకు వార్తవచ్చినది. అ. ప్రె.

రాజకోట ప్రభువు మరణం

హృదయచలనం మాగిపోయెను

రాజకోట, జూను 12:—

రాజకోట ప్రభువు ధర్మకుమార్ సాహెబు ధర్మరాజసింగ్ గారు గీర్ అడవులలో హృద్రోగమువలన మరణించెను. వేటకై యడవికి ఆయన పోయియుండెను. కూడ సాహెబుగారు 1910 సం॥ మార్చి 4 తారీఖున జన్మించిరి. 1931 సం॥ నవంబరు 2 వ తారీఖున రాజ్యమునకువచ్చిరి. ఇటీవల తీయబడిన రాజకోటకు సంస్కరణలు చెప్పెను. తిరువాంకూరు కిన్నరులు 18 వేలమంది 9 వేలకు పైగా సుమారు సెనుగు తిమ్మరు కుమార్ ప్రద్యుమ్నసింగు జీమ్రోలునుండి వచ్చి రాజాధిపత్యము వహించెను. (అ. ప్రె.)

బ్రిటిష్ వారికి సహాయము చేయుడు

బికనీరు మహారాజుగారి విజ్ఞాపన

బొంబాయి, జూన్ 11:—

మిత్రమండలివారి సేనలు వ్యాపిస్ చేయవలసి ప్రబల శత్రువు నెదుర్కొనుచున్న సమయమున ఇటలీ యుద్ధము ప్రకటించుట లజ్జాకరము, నాగరికతను విధ్వంసము చేయు కార్యము గూడదు. ఇటలీ యుద్ధము ప్రకటించుటచేత యుద్ధము భారతదేశమునకుదగ్గరకువచ్చినది మిత్రమండలివారికి, మనము హృదయపూర్వకముగా సహాయము చేయవలసినస్థితి గూడ వచ్చినది. బ్రిటిష్ వారి ఆయుధబలముచే భారతదేశము రక్షింపబడుచుండుటచే యిటీవల జరుగుచున్న విషయముల ప్రాముఖ్యము అపరిమితము. వాదములన్నిటిని కట్టిపెట్టి మనము బ్రిటిష్ వారికి తోడ్పడవలెను. ఐనను, భారతదేశములో పలుకుబడికల నాయకులు ఉదాసీనబుద్ధిలో మానుచుండుట శోచనీయము. వారికతి వినాశమగుచుండ మనము మానుచు నూరకుండుట భారతదేశమునకు అపకీర్తి దెచ్చును. మిత్రమండలి జయింపవలెను, లేదా బ్రిటిష్ సామ్రాజ్యం నాశమగునని బ్రిటిషుప్రభువు చెప్పియుండెను కాని అభిమానముగల భారతీయులందరు బ్రిటిషువారికి సహాయము చేయవలెను. నేను బ్రిటిషు సామ్రాజ్యాభిమాని నని జర్మనురేడియో చెప్పెను. నేనింగుకు సిగ్గుపడుటలేదు. బ్రిటిషు సామ్రాజ్యములో నున్నందుకు నేను గర్వపడుచున్నాను. స్వల్ప రాజకీయ వివాదములను భారత రాజకీయనాయకులు కట్టిపెట్టవలెను. బ్రిటిష్ వారు ఓడుచో ఇండియా యేమునో విచారింపుడు. మనకును బ్రిటిషువారికిని కల భేదములు అన్నదమ్ముల భేదములు. ఈ భేదములను మరచి మనము బ్రిటిషువారికి తోడ్పడవలెను.

యుద్ధము విషమరూపము దాల్చుటచేత మనము భయభ్రాంతులము కానూడదు. స్థితిగతులు విషమముగా నున్నను భీతావహమునకు కారణములేదు. భారతదేశములో నందరు మిత్రమండలివారికి సహాయము చేయవలసియున్నది. ఒక్క సంస్థానాధిపతులు మాత్రమే గాదు. ఈ విషమసమయమున చేరము పనికిరాదు.

(అ. ప్రె)

ఎగుమతి సలహాసంఘ సభ

సిమ్లా, జూన్ 11:—

ఎగుమతి సలహాసంఘసభ ఉదయము వాణిజ్య సభ్యులు సర్ ఏ. రామస్వామి మొదల్యారుగారి అధ్యక్షతను జరిగెను. యుద్ధమువలన భారతదేశమునకు కలుగుచున్న యిబ్బందులను గూర్చియు, యితర మార్కెట్లకు సరుకులను గూర్చియు చర్చ జరిగెనని తెలియుచున్నది. యుద్ధమువలన తమ వ్యాపారములకు కలిగినష్టములను వ్యాపారస్థులు తెలిపిరి. సర్ హోమీ మోడీ, కె. టి. మెహతా, సర్ అజ్జుపీ, సుందరరాజా ముత్తయ్య చెట్టియారు గారలు సభలో మాట్లాడిరి. సభ రేపటివరకు జరుగును (యు. ప్రె.)

సర్ స్టాఫర్డు క్రిప్సు

సోవియటు విమానములో మాస్కోకు పయనమగుట

(యూటరు)

సోఫియా, జూను 11:—

మాస్కోలో క్రొత్తగా నియమింపబడిన బ్రిటిషు రాయబారి సర్ స్టాఫర్డు క్రిప్సుగారు నేడు సోవియటు విమానములో సోఫియానుండి మాస్కోకు ప్రయాణమైనారు.

సామ్రాజ్య విమాన టపా

తాత్కాలికముగా ఆపబడుట

లండను, జూను 11:—

సామ్రాజ్య విమానటపాలు తాత్కాలికముగా ఆపబడినవని పోస్టుమాస్టరు జెనరలు ప్రకటించుచున్నారు మాల్టా, ఈజిప్టు, పాలస్తీనా, ఇరాకు, ఇండియా, సీలోను, హాంకాంగు, మలయా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు. సుడాను, సూయజు ఆఫ్రికా, దక్షిణాఫ్రికా ఇందువల్ల సౌకర్యము గోల్పోవగలవు.

టర్కీలో సైన్యసమీకరణము

లండను, జూను 11:—

నేడో రేపో టర్కీలో కొంత సైన్యసమీకరణము జరుగగలదని బి. బి. సి. ద్వారా తెలుస్తున్నది అన్యతుడు అంకారాకు వడిగా వస్తున్నారు. (యూటరు)

ఆమె ముఖము

"దుర్భర దృశ్యము"

యెడ్డిమాతో బాధపడిన స్త్రీ వ్రాసిన జాబు

ఒకప్పుడు చీడతో చాల బాధపడుచున్న ఈ స్త్రీ ఏమాత్రము దాపరికములేని ఈ జాబు వ్రాసింది. ఆ వ్యాధితో బాధపడు ఇతరులు ఈ జాబును చాలశ్రద్ధతో చదువదగును:

"నాకు 46 ఏండ్ల వయసు. చాల తీవ్రమైన చీడతో బాధపడుచుంటిని. నా ముఖమును చూచుటకు మహా అసహ్యకరముగా నుండెను. ఇప్పుడో, ముఖము మీద ఒక్క మచ్చలేదు. నేనన్నో మందులను పరీక్షించితిని గాని ఒక్కటీ గుణమివ్వలేదు. అందుచేత ఒక సంవత్సరము క్రియము కృష్ణన్ సాల్ట్సు వాడుట ప్రారంభించితిని. వాటి ఫలితము నాకు చాలా ఆనందము కల్గించింది ప్రతిరోజు ఇప్పటికిని దానిని ప్రొద్దునే వేడినీళ్లలో కల్పి పుచ్చుకుంటూ ఉంటాను. దానినుణమును పొగడ శక్యంకాదు."

(శ్రీమతి) ఎస్.

రక్తము పుష్కలముగా లేకపోవుటచేత సాధారణముగా చీడ కల్గుతుంది. అవయవాలు సరిగా పని చెయ్యకపోవడమువల్ల శరీరములోనే ఉండిపోయిన విషాలవల్ల అది కల్గుతుంది. శరీరములోపలిభాగమును పరిశుభ్రముగా ఉంచేందుకు తగిన ప్రకృతి చికిత్స కృష్ణెను సాల్ట్సు.

కృష్ణెన్ లో చేరిన ఆరు లవణములును మూత్రాశయమును, మలాశయమును సరిగా పని చేయునట్లుచేసి, రక్తములో నుండు మలిన పదార్థము నంతను సంపూర్ణముగా తొలగింపచేయును.

ప్రకటన

షేకు బాదు సాహెబు, నా తండ్రి హాకిం షయ్యదు అబ్దుల్ ఖాదరు సాహెబు పేరట రు. 150/- లకు వ్రాసియిచ్చిన తాకట్టు దస్తావేజు పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు పంప ప్రార్థించుచున్నాను.

సయ్యద్ సాహెబు,
స్యాములదాసు అగ్రహారము,
గుంటూరు.

ఇటలీప్రాంత సముద్ర తీరమున మందుగనులు

ఉపద్రవముగురించి హెచ్చరిక

లండను, జూను 11:—

జెనోవ సముద్రపు కయ్యలో కొన్నాళ్లక్రిందట సముద్రపు కయ్యలో కొన్ని గనులును, ఆస్ట్రేలియాతీర సముద్రము అంతేనూ మందుగనులవల ప్రమాదకరముగా నున్నవని అడ్మిరాల్టీవారు తెలుపుచున్నారు.

యుగోస్లావియా వెళుచున్నవారు యుగోస్లావియాతీర సముద్రములోనికి తిరిగిరావలసినదని సిఫారసు చేయడమైనది

ఉపద్రవకరమైన మూడవభాగము ఇటలీ కోస్తాలో మడి మెడగ్గరనున్నది బ్రిండిసీ, బారీ రేవులభాగము అదే బారంటోసముద్రపు కయ్యలలోగో ఉపద్రవకరమైన భాగము. పారంటో మెట్ట పాంటోరేవులు ఇందుచేరినవి. అయిదవ ప్రమాదకరమైన భాగము సిసిలీ తూర్పుకోస్తా ప్రాంతమున నున్నది. మెస్సీనా జలసంధి ఇందు చేరినది. లిబియా కోస్తాలో మూడు పెద్దగనుల పొలములు నాటబడినవి మొదటిది బెంగాజీరేవు హుసినది. రెండు, మూడు ఈజిప్టు సరిహద్దువరకు అక్కడక్కడ నాటియున్నవి. రోడ్సుకు వాయవ్యముగా నాటబడిన మరొక భాగము దోడికానీసు సముద్రము, ఇటలీస్థానమైన లీరాసుతో కలసియున్నది. (రూటరు)

మసోలిని కొడుకును చంపాలి

పనామా పత్రిక బహుమతి ప్రకటించుట

పనామా జూను 2:—

పనామా అమెరికను పత్రిక, యిట్లు ప్రకటించెను:—ఇతోపియాలో నిరాయుధులనునీగ్రోలపైబాంబులు వేయుట మొదలగు అటయనిమసోలినిగారు

గంటలపంచాంగం

శ్రీ విక్రమ సం॥ జ్యేష్ఠ శుద్ధ అష్టమి
జూన్ 13 గురువారం

అ॥ సా 5-48 ఉ॥ 6 రా 1-52 వర్జ్యం ప 10-14 మొ 11-44 కు.

నవమి జూన్ 14 శుక్రవారం

అ॥ ప 3-21 హ॥ రా 12-11 వర్జ్యం ప 9-40 మొ 11-10 కు. మిథునసంక్రాంతి ప 2-10 తిథి ద్వయం.

ఆంధ్రపత్రిక
1940-వ సం॥ జూన్ నెల 12-వ తేది
బుధవారము

నీటిసాగుదల

ప్రభుత్వశాఖల పరిపాలనా నివేదికలు, ప్రజలకు యెక్కువ ఉపయోగపడవలయు నన్న వానిని సకాలమున ప్రకటించుట వసరము. సంవత్సరములు గడచినపిదప ప్రకటించు నివేదికలు, కేవలము చారిత్రిక ప్రయోజనకరములుగ మాత్రమే యుండగలవు. 1938-39 సంవత్సరమున చెన్న ప్రభుత్వమువారి ఇరిగేషనుశాఖా పరిపాలనను గురించి ప్రకటించిన నివేదిక ఇంచుమించు ఈ తరగతిలోనికే వచ్చును. ఆ నివేదికవత్సరము గడచి, ఒక వత్సరమైనది. మరియొక వత్సర పరిపాలనా నివేదికమును ప్రచురింపవలసిన సమయము వచ్చినది.

ప్రభుత్వము వారిపుడు ప్రకటించిన నివేదిక, రాష్ట్రమునందలి ప్రధానమగు ఇరిగేషను స్కీముల సంగ్రహ చారిత్రములతో నూతనపద్ధతిని ద్రొక్కుచున్నను, నివేదికవత్సర పరిస్థితులను గురించి తెలిపిన వివరములు మాత్రము అంత ప్రోత్సాహకరముగ గనుపింపవు. ఈ వత్సరమున, ప్రధానమగు పైరుల సాగుక్రింద నున్న విస్తీర్ణము 35,961,076 యకరములు మాత్రమే. ఇది వెనుకటి వత్సరముకంటె 956860 యకరములు తక్కువ. మొత్తము సాగుతో బాటు, ప్రభుత్వమువారి వర్కులనుండి నీటిపారుదలసౌకర్యములు గల సాగుకూడ 7,565,066 యకరములనుండి 7,296,157 యకరములకు తగ్గెను. అనగా, మొత్తముసాగులో నూటికి 20.29 వంతులు మాత్రమే నీటిపారుదల సౌకర్యము నందుచున్నది. మిగిలిన దంతయు సకాలవర్షములపై నాధారపడవలసి యున్నది. దీనివలన వ్యవసాయ పరిశ్రమయు, వ్యవసాయకులును, కాలమాన పరిస్థితులపై ఆధారపడియున్నట్లు స్పష్టపడగలదు. దేశీయార్థిక నిర్మాణమంతయు వ్యవసాయముపై నెంతగ నాధారపడియున్నదో, నివేదిక ప్రారంభములందలి ఈ క్రింది వాక్యములయందే ప్రభుత్వమువా రంగీకరించిరి. "నీటిపారుదల సౌకర్యములపై నాధారపడియుండు వ్యవసాయమే భారతదేశమున ప్రధాన పరిశ్రమ. పరిశీలించి చూచినయెడల, తుదకన్ని పరిశ్రమలునుగూడ వ్యవసాయముపైననే ఆధారపడి యున్నట్లు దెలియగలదు. రైతు సంపద గలిగియున్నయెడల ఇతర పరిశ్రమలు అభివృద్ధిపొంది, దేశము సుభిక్షముగనుండును. రైతు పేదయైనయెడ, దేశము పేదదగును. ఇతర పరిశ్రమల వృద్ధికి అవసరమగు ధనము లభించదు."

పై విధముగ వ్యవసాయ పరిశ్రమయొక్క ప్రాముఖ్యమును గమనించిన ప్రభుత్వమువారు, దేశమందంతటను గూడ నీటిపారుదల సౌకర్యముల నేర్పరుచుటకు నిశ్చితమగు నొక కార్యక్రమము నేర్పరుచుకొని యుండవలసినది. కాని, అట్టి కార్యక్రమ మెద్దియు చెన్నరాష్ట్ర ప్రభుత్వమువారి కున్నటుల గన్పింపదు. అధికారులలో నెవరైన ఒకస్కీమును గురించి అభిమానించి పట్టుపట్టినయెడల నా పని జరుగును. లేనిచో ఏమియు జరుగదు. వ్యవహారము లా విధముగ లేనిచో, రాయలసీమయందు నాల్గుజిల్లాలు నిరంతర క్షామములకు గురియగుచుండ, అచటి నీటిపారుదల సమస్యలతో అధికారులింకను దాగుడుమూత లాడుచుండరు. ఈ ప్రాంతములందు అనేక తటాకములు శిథిలావస్థయందున్నవి. వానిని పునర్నిర్మించుటకు, అధికారులు ప్రయత్నించినచో, ఆ ప్రాంతముల ప్రజలస్థితి అంత దుర్భరముగ నుండునని యెవరైన చెప్పగలరా? రాయలుసీమ అనావృష్టిబాధలకు గురియగుచుండు ప్రాంత మగుటచే ఇతర ప్రాంతములనుండి ప్రవహించు నదులనుండి నీటిపారుదలసౌకర్యముల నేర్పరుచుటగూడ అవసరమే. ఈ సమస్య అరువదివత్సరములుగనున్నను, తుంగభద్ర ప్రాజెక్టు అదిగో ఇదిగో అనుచున్ననుగూడ, ఇంకను ఆ సమస్యను పరిష్కరించుటకు పట్టుదలతో ప్రయత్నించుచున్నటులలేదు. ఇంకను అధికారులు - అట్టి నదీజల పారుదల వలన, భూసారమునందును స్వభావమునందును ఎట్టి ఫలితములు గల్గునో తెలియదని నివేదికయందు దెలుపుట శోచనీయము. ఇన్ని వత్సరములుగ నీ మాత్రపువిషయమైకూడ పరిశోధనల పూర్తిచేయనిచో ఇక అధికారు లొనర్చుచున్న ప్రయత్నమేమి? తుంగభద్ర ప్రాజెక్టును ప్రభుత్వమువారు త్వరలోనే ప్రారంభించగోరుచున్నారనియు, వానికి సంబంధించిన సమస్యల జాగ్రత్తగ పరిశీలించుచున్నారనియు నివేదికయందు దెలుపబడిన వాక్యములు, ఆ ప్రాంతపు ప్రజల ఆశలనెటుల సంతృప్తిపరుపగలవు?

నీటిపారుదల సౌకర్యములతోపాటు, మురుగుపారుదల సౌకర్యముల నేర్పరుచుటకు గూడ ప్రభుత్వమువా రొక ప్రణాళిక నేర్పరుచుకొని పనిచేయవలసియున్నది. సరియగు మురుగుపారుదల సౌకర్యములు లేమిచే, కృష్ణా, గోదావరి డెల్టాలయందు, ప్రతివత్సరమును వేలకొలది యకరముల విస్తీర్ణము గల సాగుభూములు ముంపులకు లోనై రైతులపారమగు నష్టములకు గురియగుచున్నారు. కొల్లేరు మొదలగు ప్రాంతముల ముంపులు నివారించుటకు ఎట్టిచర్యను దీసుకొనినటుల గన్పింపదు. ప్రభుత్వమువా రీ రాష్ట్రమున, వ్యవసాయ పరిశ్రమాభివృద్ధికి సుస్థిరమగు యేర్పాటు లొనర్చుటకుగాను, రాష్ట్రమందంతటను, పంటనీరు, మురుగు నీటిపారుదలసౌకర్యముల రెండిటినిగూడ ఏర్పరుచుటకు, నిశ్చితమగు కార్యక్రమ మేర్పరుచుకొని అనుసరించుట అవసరము.

సహకారము

బొంబాయి గవర్నరు సర్ రోజర్ లమ్లీగారు సీపికుగార్డు సంస్థాపన సమయమున పలాడాడుచు యుద్ధసమయమున విపిధపడిముల స్త్రీ పురుషుల సహకారమును కోరుచున్నట్లును, ఈ సహాయము యీ ప్రభుత్వమునకు గాని మరొక ప్రభుత్వమునకుగాని కాదనియు సర్వజన భద్రమగు కనియు జెప్పిరి. రాజకీయ పక్ష భేదములను మాని అందరును యేకత్రి పనిచేయవలెనను విజ్ఞప్తులు యుద్ధపరతను యిప్పుడు నుయియోన్నో చేయబడినవి. బికనీరు మహారాజాగారు చేసిన ప్రకటన అద్భుతముగనున్నది. బొంబాయి సభలోనే సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు మాట్లాడుచు కాంగ్రెసు కోరినటుల యింతవరకు వైస్రాయి యెందుకు ప్రకటన జేయలేదని అడిగిరి. ఆ ప్రకటన జేసినయెడల ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వము లేనిదే సహకారము చేయుటయెట్లు అనుసందేహమే కలుగదు. భారతమంత్రి అమెరీగారు త్వరలోనే ఒక ప్రకటన చేసెదరని చెప్పియుండుటచేత అది సమయస్ఫూర్తిగా యిపుడే వచ్చుననియు భారత సంపూర్ణ సహకారమును బడయుటకది దోడ్పడుననియు నమ్మెదము.

వ్యాఖ్యలు - విమర్శలు

లాహోరులోను, రావల్పిండిలోను ఖాక్సారుల నందరినీ పోలీసువారు మశీదులలోకి పోయి పట్టేసారు. పంజాబుప్రభుత్వంవారు అట్లా జరగేటట్లు ఉత్తరువీయక తప్పింది కాదు. మహమ్మదీయుడు ప్రధానమంత్రైనా దేశంలో న్యాయం, ధర్మం, క్రమం లేకుండా అరాజకం ప్రబలుతుండేటప్పుడు యిటువంటి చర్య తీసుకోకతప్పదు. సర్ సికిందరుహయాతుఖానుగారి రింతపరకు యెంతో శాంతంగా నయానభయానఖాక్సారుల దౌర్జన్యకృత్యాలను మన్నించాలని యెంత చూచినా లాభం లేకపోయింది. ముస్లీంలీగు గూడా యేమిన్నీ చేయలేకపోయిందని యీ మధ్య జిన్నాగారి ప్రకటనబట్టే స్పష్టమయింది.

* * *

ముస్లింలీగైనా మరేరాజకీయసంస్థైనా దేశపురోభివృద్ధికి భంగంగా ప్రవర్తించేవారిని చూస్తు ఊరకుండగలదా? సర్ సికిందర్‌గారికి ముస్లింలీగు అంటే అభిమానమే. అయితే వారు ఒక ప్రకటన చేస్తూ చెప్పినట్లు యీ ఖాక్సారు ఉద్యమానికి, శత్రువులకు సంబంధం ఉన్నట్లు తెలిసినప్పుడు ఊరుకుంటారా? భారతదేశభవిష్యత్తే గాకుండా నాగరక ప్రపంచ భవిష్యత్తుకు గూడా భంగం కలిగే సమయంలో, స్వాతంత్ర్యమును ప్రేమించు దేశాలన్నీ, మహమ్మదీయ దేశాలుగూడా నాజీ ప్రభోహెన్ని అణచి ప్రపంచాన్ని రక్షించవలెనని ఆతురముతో నున్న యీ సమయంలో ప్రస్తుతం ఖాక్సారులు ప్రవర్తించే విధం అపాయకరమైంది" అని సర్ సికిందరుగారు ప్రకటనలో చెప్పారు. ఖాక్సారులు ప్రస్తుతం అవలంబించే అక్రమచర్యలను మాని మశీదులు వదలి యిండ్లకు పోయి యుద్ధసహాయప్రయత్నాలలో పాల్గొంటే వారికి శత్రుసహాయాలోచన లేవట్లని వారు గట్టిగా చెప్పారు.

* * *

ఈ ఉద్యమాన్ని ఆణిచివేయాలనే పట్టుదల జూస్తే భారతదేశంలో మహమ్మదీయరాజ్యాన్ని స్థాపించాలనే భావం యేవిధంగా పోతున్నదో, భారతదేశైక్యాన్ని అహింసాతత్వాన్ని యేవిధంగా ప్రచారంచేస్తున్నారో ఆర్థమవుతుంది. బెంగాలుప్రధాని ఫజలుల్ హకుగారు గూడా ఢిల్లీకి పోతూ యునైటెడు ప్రెసు విలేఖరితో మాట్లాడుతూ భారత మాతృభూమి సేవకై హిందువులు మహమ్మదీయులు క్రైస్తవులంతా గలసి పోరాడాలనేభావాన్ని తెలిపారు. భారతీయులంతా భారతీయుల మనే భావాన్ని గలిగి యీ సమయంలో పనిచేయాలని ప్రబోధించారు. ఇది చాలా శుభసూచకంగా ఉంది. భారతదేశంలోని హిందూమహమ్మదీయ భేదాలన్నీ పోయి భారత భవిష్యత్రాజ్యాంగ నిర్మాణానికి గల ఆటంకం గూడా తొలగిపోవటానికి అనుకూల వాతావరణం యిదుమూలంగా నైనా యేర్పడవచ్చునని ఆశిస్తున్నాము. జిన్నాగారికనైనా తన వాదాన్ని కట్టిపెట్టి కాంగ్రెసుతో యేకమై పనిచేస్తారా?

* * *

తిరునల్వేలి తమిళ మహాసభా గ్రంథులు ఇ. వి రామస్వామినాయకరు పెరియారుగారు మాట్లాడుతూ ఒక పార్టీ ఇంకోపార్టీని తిటుతూ ఉభయులు ఉద్యోగాలనుంచి పోయి రాష్ట్రపాలనాన్నిగవర్నరుకు సలహాదారులకు వదిలేసారు, కాంగ్రెసువారు మనకు శత్రువులైనా అధికారంలోఉంటే మనం తమిళులము ప్రతిపక్షంలో ఉండి మనమున్ను ఉన్నామనిపించేవాళ్లం" అన్నారు. జస్టిసుపక్షం అన్ని యెన్నికల్లో ఓడిపోయినందుకు, మొన్న కాంగ్రెసు ఉద్యోగంలో లేకపోయినా ఆపెగుతో నీళ్లంబూరు రాజాగారు గెలిచినందుకు చాలా విలపించారు. ఈ ఆలోచనలన్నీ సన్యంగా గలిగి ఆర్య, ద్రావిడ భేదంలేకుండా దేశాభ్యుదయం ఒక్కటే పట్టుకొని పనిచేస్తే బాగానే ఉంటుంది. కాంగ్రెసు బదులు యీ పెరియారు ప్రభృతులు తెలుసుకొన్నా తెలుసుకోకపోయినా ప్రభువులవారు మాత్రం తెలుసుకున్నారు. ఎప్పటికైనా దాంతోనే మోక్షం ఉంటుందని గ్రహించాలి

* * *

హిట్లరునియంత దిగమన్నాడుగాబట్టి ముసోలినియంత ఇటలీని గొడ్డంలోకి గింబాడుగాని బ్రిటనుమీద ఫ్రాన్సుమీద ఆక్రమణ ఉండనటాని కవకాశమేమీలేదని స్పష్టమైంది. ఫ్రాన్సులో జర్మనీ గెలుపులో ఉండగదా అనుసమయం కనిపెట్టి దిగినట్లు ముసోలినీ అనుకుంటున్నాడేమో! ఇటలీపత్రిక "మెసేజిరో" యేమి వ్రాసిందో చూడండి! "ఎప్పుడు జరుగుతున్న సంరంభఫలితం యిదిమిత్రమని నొప్పటానికి వీలులేని సమయంలో ఇటలీ దిగింది. మెడిటరేనియనులో బ్రిటిషు ప్రయోజనాలకు బట్టంగా ఉన్నవనిమాత్రం జ్ఞాపకముంచుకోవాలి"

హిట్లరు ఉత్తరువును మసులోని పాటించెను

ఇటలీ యుద్ధప్రవేశము గురించి బ్రిటిష్ అధికారుల అభిప్రాయములు

జర్మనికి కలుగు లాభముకన్న నష్టమే ఎక్కువగ నుండును

లండను, జూను 10:—

ఇటలీ యుద్ధమునకు దిగుటకు రెండు కారణము లుండవచ్చునని బ్రిటిష్ అధికారులు అభిప్రాయము తెలుపుచున్నారు. హిట్లరు విజయము గాంచుచుండుటచే, హిట్లరు అనుగ్రహము సంపాదించుకొని ఈ కొల్లలో కొంత భాగమును తానుకూడ పొందవలయునను ఉద్దేశముతో మసులోని యుద్ధమునకు దిగియుండవచ్చును.

ఇట్లు కాక, హిట్లరు ఉత్తరువుల ననుసరించి మసులోని యుద్ధమునకు దిగియుండవచ్చునని మరియొక అభిప్రాయ మున్నది. ఫ్రాన్సులో యుద్ధరంగపు వ్యాప్తి నానాటికి అధికమగుచుండుటచే ఫ్రాన్సుసేనలను నిర్మూలన మొనర్చి వెంటనే యుద్ధమునకు దిగవలయునని హిట్లరు మసులోనికి ఉత్తరువు నొసగెననియు ఈ ఉత్తరువును పాటించి ఇటలీ యుద్ధమునకు దిగినదనియు కొంతమంది బ్రిటిషు అధికారులు అభిప్రాయము తెలుపుచున్నారు. ఇటలీలో సక్కని శిక్షణ పొందిన 15 లక్షల మంది సైనికులున్నారు. విస్తారమగు వైమానిక బలము నావికాబలముకూడ ఉన్నది. ఈ యుద్ధమున ఇటలీ సైనిక నావిక వైమానికబలమంతయు జర్మనిఅధికారుల ఉత్తరువుల ననుసరించియే పని చేయవలసియున్నందున జర్మనికి బలము అధికమైనదని అంగీకరింపవలెను ఒకటే నాయకత్వమున రెండుదేశములసేనలు పనిచేయునుగాన, యుద్ధకార్యమునకు ఈ బలమంతయు ఎక్కువగ ఉపయోగపడునని యే చెప్పవచ్చును. దక్షిణపు వైపున ఫ్రాన్సును ఎదిరింపవలయుననిగాని, కార్సికా, సైప్రెస్, మాల్టాలపై దండెత్తి పోవలయుననిగాని హిట్లరు ఇటలీసేనలకు ఉత్తరువుల నివ్వవచ్చును. కార్సికా ద్వీపమున సంరక్షణపు యేర్పాటులు తృప్తికరముగ లేవు. కావున ఇటాలియనులు కార్సికాను స్వాధీనపరచుకొనవచ్చును. ఇట్లు జరిగినచో ఇటలీప్రతిష్ఠ అధికమగును. కాని కార్సికా ఇటలీ వశమైనంత మాత్రమున యుద్ధపరిస్థితులు ఎంత మాత్రము మారవు. మాల్టా సైప్రెసుల నెదిరించుట అంతసులభమైన కార్యము కాదు. ఆఫ్రికాలో ట్యూనిస్‌ను ఎదిరింపవచ్చునుగాని అచ్చటకూడ ఇటలీ సేనలకు తుపాకినుండ్లతో స్వాగతమొసగ ఫ్రాన్సు సైనికులు సిద్ధముగనున్నారు. ఎన్నియో సంవత్సరములనుండి మసులోనిదృష్టి ఈజిప్టుపైనున్నది. కాని 800 మైళ్లు నీరులేని ఎడారులలో సేనల నడిపించి మసులోని ఈజిప్టు చేరవలసియున్నది. కావున ఈపిచ్చిపనికి మసులోని తలపెట్టడనియే చెప్పవచ్చును.

మధ్యధరాసముద్రమునందలి పరిస్థితులు

ఇటలీ యుద్ధమునకు దిగుటవల్ల ఇటలీసేనల వల్ల కలుగుఉపద్రవముకన్న ఇటలీనావికవిమానములవల్ల కలుగు ఉపద్రవమే అధికముగ నుండునని చెప్పవచ్చును. ఇటలీకి 100 సబ్ మరైనులున్నవి. ఈ సబ్ మరైనులవల్ల మధ్యధరా సముద్రమున ప్రయాణమొనర్చు నావలకు అపాయమునకు గురికావచ్చును. సిసిలిలిబియా ప్రాంతములందు రహస్యముగ ఇటాలియనులు విమానాశ్రయముల నేర్పరచుకొనియున్నారని తెలియుచున్నది. ఈ ఆశ్రయములనుండి ఇటలీ విమానములు మధ్యధరా సముద్రమున ప్రయాణమొనర్చు నావల నెదిరింపవచ్చును. కాని అబిసీనియామీద ఇటలీ స్వాధీన మొనర్చుకొనినది మొదలు జిబ్రాల్టరు మాల్టాపై ప్రసులయందు సంరక్షణపు యేర్పాటులు అధికముచేయబడినవి. ఇచ్చట మిత్రమండలికి చక్కని నౌమానిక నావికా కేంద్రములున్నవి. మిత్రమండలి నావికాబలము ఇటలీ నావికాబలముకన్న రెండు రెట్లు అధికముగ నున్నది. కావున మధ్యధరా సముద్రమున ఏర్పడగల ఉపద్రవములనెదుర్కొనగ మిత్రమండలివారు అన్నివిధముల సిద్ధపడియున్నారు.

సప్లయిలవిషయమై జర్మనికి ఇబ్బంది

లండన్, జూన్ 11:—

ఇటలీ యుద్ధమునకు దిగుటవల్ల ఇటలీసైనిక బలమును జర్మనీ ఉపయోగించుకొనవచ్చును. దీనివల్ల కలుగు లాభములకన్న ఇతరవిధముల జర్మనికి కలుగు నష్టము అధికముగ నుండునని తోచుచున్నది. మిత్రమండలి జర్మని ముట్టడిని ప్రారంభించినది మొదలు ఇటలీ హాలండులు ద్వారా ఇటలీ ఆలలు యిష్టం వచ్చినట్లు సాగవని యిప్పుడనివార్తలనుబట్టి తెలుస్తున్నది. 27 ఓడలను ముంచివేసారు. ఉష్ణప్రదేశాలు, ఈజిప్టు సిద్ధంగా ఉంచి పనిచేస్తున్నాయి. లిబియామీదకి విమానాలు పోయినవి. ఇటలీ దిగటంతో ఇటలీ ఓడిపోయి నష్టపడుటకన్నా గాకుండా జర్మనీకిగూడా ఆటంకము కల్గుటానికిస్థావకాశం గలిగింది. బ్రిటిషు ప్రెంచిసేనలు మెడిటరేనియనులో మంచిపోరాటము మిచ్చి భూమిమీదనూడ దక్షిణ ఫ్రాన్సులో ప్రవేశం గలగకుండా చేయుటానికి వీలవుతుంది.

ఇటలీ జర్మనీకి బానిసయగును

ఇటలీప్రజలకు ఇండియామంత్రిసందేశం

లండను, జూన్ 12:—

ఇండియామంత్రి అమెరిగారు ఇటలీప్రజలకు వారి భాషలో యీ దిగువ సందేశమునురేడియో ద్వారా పంపెను:—ఇది ఇటలీకి సిరిసంపద చేకూర్చే యుద్ధంకాదు. ఒకవ్యక్తియొక్క గర్వం ఆశ సంతృప్తిపరచుటకు రాజ్యకాంక్షతో చేయుచున్న యుద్ధం. ఇందులో ఇటలీ గెలిచినా పన్నులు హెచ్చుట ఇటలీప్రజలచే అణచియుంచబడుజనసంఖ్య హెచ్చుట సంభవించును. అట్టి విజయమువలన ఒక ఫలితంనిజ మనును. ఇటలీ తన ప్రాతశత్రువునకు లొంగియుండవలెను. హిట్లరు సామంతరాజ్యాలలో నొకటిగ ఇటలీ స్థిరముగ నుండును. నియంతల విజయము ఇటలీకి గగనకుసుమమగును.

కాని నియంతలు విజయమును పొందలేరు. రెండుపడమటి ప్రజాప్రభుత్వములు, వాటి సామ్రాజ్యముల సైన్యం, ధనం ఆయుధసంపత్తియు విశేషంగా ఉండుటచే, మొదట్లో శాంతిప్రియత్వం, తయారులో లేకపోవడంవలన కొన్ని అపకార్యములు పొందినా, చివరకు అవి విజయముపొందక మానవు.

ఇటలీ దౌర్జన్యానికి గడంగినందున, అపుడే అమెరికాయొక్క వస్తుసహాయం మాకు వచ్చుచున్నది. ఇటలీరాక, యూరోపు నాగరికతను బర్బరులనుండి రక్షించుటకు గల మా స్థిరసంకల్పమును మరింత దృఢపరచినది."

అని చెప్పి ముసోలినిగారి చర్య, మోసకృత్యమనియు సవరింపరాని పొరబాటని మున్ముందు రుజువు కాగలదనియు తెలిపిరి. (రూటరు)

సైనికశాఖ కార్యాలయములు రోమునుండి మార్చబడుట

రోము, జూను 11:—

ఇటలీ సైనికశాఖ కార్యాలయములు, యుద్ధశాఖలకు సంబంధించిన మంత్రుల కార్యాలయములు రోమునుండి వేరొకస్థలమునకు మార్చబడినవనియు, ఏస్థలమునకు మార్చబడినవో తెలియదనియు అపిషియలు న్యూస్ ఏజెన్సివారొక వార్త ప్రకటించుచున్నారు.

తమకు కావలసిన సరకులను జర్మనివారు విదేశములనుండి తెప్పించుకొను చుండిరి. ఇప్పుడు ఈ సౌకర్యము జర్మనికి లేదు. జర్మనికి కావలసిన సరకులను ఇటలీ సప్లయి చేయజాలదు. విదేశములనుండి ఎన్నో సరకులు ఇటలీకి రావలసియున్నది. జర్మని నుండి బొగ్గు, రుమేనియానుండి పెట్రోలు, అమెరికానుండి ప్రత్తి దిగుమతి కావున్న ఇటలీవారు జీవింపజాలరు. ఇన్నిచిక్కులున్నను ఇటలీ యుద్ధమునకు దిగుటచూడ కొన్ని నెలలలోనే యుద్ధము గెలవగలమను నమ్మకము జర్మని ఇటలీలకున్నట్లు తోచుచున్నది. జయించిన కొన్ని నెలలలోనే జయింపవలయుననియు లేకున్న జయించుట అసాధ్యమనియు ఇరువురు నియంతలు తలచుచున్నారు.

ఇటలీ సామ్రాజ్యమునందలి సేనలు

లిబియాలో 2 లక్షలమంది ఇటలీ సైనికులున్నారు. కాని నీటికరువువల్ల ఈసేనల పటుత్వము కోల్పోయి దుస్థితియందున్నవి. అంతేకాక ఈ సేనలకు అన్నిసప్లయిలు ఇటలీనుండి పోవలెను. సప్లయిలు ఏదినమున నిలిచిపోవునో ఆ క్షణమునాడే ఈ సేనయంతయు నిర్మూలమైనటు పరిణమింపవచ్చును. అబిసీనియాలో దాదాపు 80 వేలమంది ఇటలీసైనికులున్నారు. ఈ సమయమున అబిసీనియనులు ఇటలీకి ఎదురు తిరుగవచ్చును అప్పుడు పరిస్థితి త్రిశంకు స్వర్గమునవలె నుండును. కావున ఇటలీ స్థితి గర్వింపతగినదిగ లేదు. ఈ యుద్ధమున ఇటలీకే ఎక్కువనష్టము కలుగునని చెప్పవచ్చును. ఈ సంగ్రామమున జర్మనివిజయము గాంచుట కలలోనివార్త. మాటవరుసకు ఇట్లు జరుగునని తలచెదము. అప్పుడు కూడ హిట్లరు దయాదాక్షిణ్యములపై ఇటలీ సామ్రాజ్యము నిలచియుండును. కొన్ని నెలలలో నియంతలకు యుద్ధమున విజయము కలుగకున్న ఇటలీ ఎట్టి దుర్గతిపాలగునో వేరుగ చెప్పుట అనావసరము.

మధ్యధరా సముద్రమునందలి ఇటలీ యుద్ధనావలు

లండను, జూన్ 11:—

ఇటలీ యుద్ధనావలన్నియు మధ్యధరా సముద్రమునందే యున్నవని రూఢిగ తెలియుచున్నది. కొన్ని యుద్ధనావలు సూయజాకు తూర్పునున్న నావికా కేంద్రములందున్నవి. ఎర్రిత్రియా సోమలిలాండు ఇటలీ రేవులయందు తగు సంరక్షణపు ఏర్పాటులు చేయబడినవని రూటరు తెలుపుచున్నారు.

రోములో సంరక్షణపు యేర్పాటులు

లండను, జూను 11:—

వైమానిక దాడులవల్ల అపాయము కలగకుండునట్లు రోమునగరమునందు ఇటలీవారు ఇతర ముఖ్యనగరములందు పట్టణములందు యేర్పాటు లనేకము చేయబడినవి. వైమానికదాడులకు గురి కాతగిన నగరములకు ఖాళీచేయు విషయమై ప్రభుత్వమువారు వారికు ఎట్టి ఏర్పాటులు చేయలేదని అమెరికా రేడియోద్వారా ఒకవార్త ప్రకటింపబడినది.

రాయబారులు రోము వదలిపోవుట

రోము, జూన్ 11:—

రోము నగరమునందలి బ్రిటను ఫ్రాన్సు రాయబారులు రోము వదలిపోయిరి.

జర్మను ఫిరంగి మోటార్లు

క్రొత్త వింతరకములు గోచరించుట

కామన్సుసభలో చర్చ

లండను, జూను 11:—

జర్మనులు యుద్ధరంగంలో ఉపయోగించుచున్న ఫిరంగి మోటారులలో అనేక క్రొత్త వింతరకములు ఇటీవల కన్పించినవి. కాబట్టి యిట్టి క్రొత్తరకముల టాంకులను (ఫిరంగిమోటారులను) గమనించి ఆప్రకారముగా బ్రిటిషు ప్రభుత్వము కూడా తగిన ఫిరంగి మోటారులను తయారుచేయగల్గుటకు బ్రిటిషు యుద్ధ కార్యాలయమునకు సంబంధించిన విషయ పరిశీలనాశాఖయందున్న యుద్యోగులను క్రొత్తవారిని సమర్థులైన వారిని నియమించెదరా? లేక ఫిరంగిమోటార్ల తోచేయవలసిన యుద్ధ వ్యవహారము తెలిసినపార్లమెంటు మెంబర్లను ఒక కమిటీగా ఏర్పాటుచేసెదరా? అని నేడు కామన్సుసభలో యుద్ధశాఖాకార్యదర్శి సుని లాకరులాంప్సనుగారు అడిగిరి.

యుద్ధశాఖాఖజానా కార్యదర్శియగు లాగారు యిట్లుబదులు చెప్పిరి:—

ఇప్పుడున్న డిపార్టుమెంటు ఉద్యోగులు అసమర్థులనియు, జర్మను ఫిరంగి మోటారులు మాకు క్రొత్తవింతలుగా నున్నవనియు లాకరులాంప్సను గారు తమ ప్రశ్నలో నర్మగర్భంగా సూచించిన ఆ విషయమును నేను అంగీకరింపను.

ఫిరంగి మోటారుల బోర్డు ఒకటి యిటీవల నియమింపబడెను.

ఫిరంగి మోటార్లను తయారు చేయు విషయములో వ్యవహార పరిస్థితు లెట్లున్నవని కామన్సు సభలో ప్రశ్నింపగా హెర్బర్టు మారిసను గారిట్లు చెప్పిరి.

ఫిరంగి మోటార్ల విషయమైన బోర్డు ఒకటి ఏర్పాటు చేయబడును. ఈ బోర్డులో స్వతంత్రులగు మెంబర్లున్ను ప్రభుత్వపు డిపార్టుమెంట్లలోని ఉద్యోగీయులును నియమింపబడిరి.

ఈ బోర్డువారు రెండు ముఖ్య విషయములను సిఫార్సుచేసిరి.

టాంకులను (ఫిరంగి మోటార్లను) ఎక్కువ వేగంగా ఉత్పత్తి చేయగల్గుటకు, ఆ ఉత్పత్తి వ్యవహారశాఖకు పౌరప్రముఖులు వ్యవహర్తలుగా నియమింపబడవలెను.

సైనిక శాఖవారికి ఎన్ని ఎటువంటివి తయారుచేయబడి సప్లయి చేయబడవలెనో సైనికశాఖవారు స్పష్టంగా తెలియచేయవలెను. ఫిరంగి మోటార్లతో యుద్ధముచేయుటయందు అనుభవంగల సైనికాధికారి యుద్ధ కార్యాలయంలో ఉండవలెను. అతని ద్వారా సైనిక శాఖకు కావలసినవి స్పష్టీకరింపబడవలెను.

పై జెప్పిన రెండు సలహాల ప్రకారము ఏర్పాట్లు త్వరలో చేయబడును. అని మారిసనుగారు చెప్పిరి. (రూటర్)

ఇచాంగులో జపానీయులు చొరబడిరట

చుంకింగు సైన్యస్థానములపై బాంబులు వేసిరట

(రూటరు)

టోకియో, జూన్ 11:—

యాంగ్జీనదిమీద హాంకోకు 150 మైళ్ల పశ్చిమము వైపునాక్రమించబడిన రేవుపట్టణమైన ఇచాంగులో జపానీయుల అగ్రసైన్యదళములు చొరబడినవని యుద్ధక్షేత్రమునుండి వచ్చిన జపానీయనివేదిక తెలుపుచున్నది. ఇప్పుడు చైనా మధ్య, అంతర్భాగములలో జపానీయులు నడుపుచున్న యుద్ధచర్యకు ఇచాంగు ప్రధానలక్ష్యముగానున్నది.

చుంకింగులోని సైన్యస్థానములపై బాగా బాంబులు వేయబడినవనికూడా చెప్పబడినది.

చైనీయులకథ

లండను, జూను 11:—

ఇచాంగువైపు పోటుగా నడుచుచున్న జపానీయులతో 18 మైళ్లదూరము చాంగునదిదగ్గర నున్న గట్టిగాపూరాడి, చైనీయులు వారిని ఆపగలిగిరని చుంకింగునుండి వార్తవచ్చినట్లు చైనా రాయబారమువారు తెలుపుచున్నారు. తీవ్రపోరాటము జరిగినది. జపానీయులకు గొప్పనష్టములు కలిగినవనికూడా ఆరూరు తెలుపబడినది.

చైనావ్యవహారమే చాలు

జపానుదృష్టి ఇటలీమీద్గ యున్నట్లు మారదు

(రూటరు)

టోకియో, జూన్ 11:—

ఇటలీ యుద్ధమునకు దిగుటవల్ల ఇచ్చటి ప్రజలు ఆందోళనచెందుటకు ఇచ్చట ముఖ్యమైనవారు కారణములు లేవనిరి. చైనావ్యవహారములు పరిష్కరింపబడుటలోనే సంపూర్ణముగా దృష్టినిలిపి, యుద్ధసంగ్రామము నుండి తొలగియుండవలెనే జపానుయొక్క ఆచంచలవిధానము. ఇటలీదేశ యుద్ధమువల్ల ఆవిధానమున మార్పేమీలేదని ఉన్నతాధికారవర్గములవారు తెలుపుచున్నారు.

ఇంకా, యూరపు యుద్ధము దూరప్రాచ్యమునకు వ్యాపించకుండుటకు తగిన చర్యలు తీసుకొనడానికి జపాను సర్వసిద్ధముగా నున్నదనికూడ చెప్పబడుచున్నది.

వర్డెను యుద్ధము

సాటిసమరం

రూయెనుకు వర్డానుకు మధ్య తీవ్రపోరాటం

సీనునదిదాటుటకు జర్మనులయత్నం

రెండవ "వర్డను" యుద్ధము

లండను, జూను 11:—

గత అయిదోపా సంగ్రామమందు కట్టకడపటి బ్రహ్మాండమైన పోరాటము వర్డనుదగ్గర జరిగెను. ఆనాటి వర్డను యుద్ధము వలెనే నేడు ఫ్రెంచి సైనికులు తమ సర్వశక్తులను వినియోగించి శత్రువుతో పోరాడుచున్నారు. ఫ్రెంచివారికి చేయదగిన సాయమునంతను బ్రిటిషు వారు చేయుచున్నారు. ఫ్రెంచి సైనికులు ఆలసట చెందుచున్నారు. నిజమే కాని జర్మనులు ఇంతకంటె ఎక్కువ ఆలసట చెందుచున్నారు. రెథెలు తమ ఇరువైపులను గత ఆదివారం సోమవారం జర్మనులు దండెత్తివచ్చిరి కాని ముందుకు పోజాలరైరి. మీదు మిక్కిలి వారికి జనష్టం చాలా కలిగెను. జర్మనులకు నష్టమైన ఫిరంగుల మోటార్లును విమానములను ఎక్కువగా నష్టమైనవి.

రూయెనుకు వెర్డానుకు మధ్య తీవ్రపోరాటం

ప్యారిసు, జూను 11:—

ఆయినదికి సీనునదికి మధ్య జర్మనుసేనలు రెట్టింపు బలముతో పోరాడుచున్నవి. రూయెనుకు వెర్డానుకుమధ్య యీ తీవ్రపోరాటం జరుగుచున్నది.

బ్రహ్మాండమైనపోగ కల్పించి ఆపోగ మధ్య ఫ్రెంచి సేనలకు కన్పించకుండా జర్మనులు సీనునదిమీద వంతెనలను ఏర్పాటుచేసి ఆవంతెనల మీదుగా తమ ఫిరంగి మోటారులను దాటించుటకు యత్నించుచున్నారు కాని ఫ్రెంచిసేనలు జర్మనుసేనలను ఎదిరించుచునే యున్నవి.

ఎయినదికి దక్షిణంగా జర్మనుసేనలు గత రాత్రి రప్పింపబడెను. కాని యీప్రదేశములలోని ఫ్రెంచిసేనలు తీవ్రంగానే పోరాడెను.

ఆంటిస్నీకి దక్షిణంగా ఫ్రెంచిసేనలు పోరాడి జర్మనులకు చాలా నష్టమును కలుగజేయుచున్నవి.

ఆయినదికి మ్యూజునదికి మధ్య జర్మనులు ముందుకురాకుండ వెనుకకు తరిమివేయబడిరి.

జర్మను విమాన ఫ్యాక్టరీపై బాంబులు

జర్మను హింకెలు విమానముల ఫ్యాక్టరీపై ఫ్రెంచి విమానములు బాంబులను వేసెను.

సీనునది దాటుటకు జర్మనులయత్నము

పారిసు, జూన్ 11:—

సముద్రతీరానికి ఆయినదికి మధ్య జర్మను సేనలు సీనునదిని దాటి రావలెనని ముందుకు దండెత్తివచ్చుచున్నవి. ఫ్రెంచి సేనలతో కలియబడిపోరాడుటకు జర్మనులుగత రాత్రియత్నించిరి.

ఆయిన నదివద్దను మ్యూజునదివద్దను యుద్ధ విశేషములు లేవు. ఆల్పు పర్వతప్రాంతము వద్ద ఫ్రెంచి సైన్యములు ఫిరంగాసేయుచున్నవి. శత్రువులు అచటి ఫ్రెంచి సైన్యములపై దండెత్తలేదు.

జర్మనులు చాంపేను వైపునకు పోవలెనని యత్నించుచున్నారు. మాగినాటులైనుయొక్క వెనుకప్రక్కకు రావలెనని జర్మనులసంకల్పము. కాని యీప్రయత్నంలో జర్మను లంతగా పట్టుదలతో పోరాడుటలేదు.

యుద్ధరంగ మధ్యభాగములో ఫ్రెంచిసేనలు వెనుకకు మరలినవి.

ఫ్రాన్సుకు బ్రిటిష్‌సేనలు పంపబడెననియు పంపబడుచున్నవనియు బ్రిటిషుప్రధాని ఫ్రెంచి ప్రధానికి సందేశమును పంపినందున ఫ్రాన్సులోని ప్రజలకు కొంతధైర్యం కలిగినది.

ఫ్రెంచి ప్రకటన

ప్యారిసు, జూను 11:—

ప్యారిసునగర వాయవ్యప్రాంతమునకు యీశాన్యప్రాంతమునకు జర్మను మోటారుదళములు వ్యాపించినవి. కాని ఫ్రెంచిసేనలు ఎదిరించుచు అడ్డగించుచున్నవి. మధ్యభాగమందు ప్యారిసు యీశాన్యప్రాంతమందుసోయిజాన్సునదక్షిణంగా ఓర్కులోయలో జర్మనులతో ఫ్రెంచిసేనలు పోరాడుచున్నవి. ఆర్గానువద్ద ఫ్రెంచిసేనలు చెక్కుచెదరుటలేదు.

మాగినాటు లైను ఫిరంగులు కాల్చబడుట

బాస్లీ, జూన్ 11:—

మాగినాటు లైను యొక్క దక్షిణ భాగమందు గల ఫిరంగులు లైనునకు మీదుగా కాల్చబడెను. జర్మనుసేనల మకాములపై గుండ్లుపడెను. జర్మను సరిహద్దుల మీద పెద్దఅగ్నిజ్వాలలు రెండుచోట్ల కన్పించెను.

హిట్లరు మకాము

ఫ్రాన్సులో యుద్ధరంగమునందు

న్యూయార్కు, జూను 12:—

ఫ్రాన్సులో జర్మనులు ఆక్రమించిన ఉత్తర ప్రాంతములో హెయింటుక్వెంటిన్ అను ఊరిలో మకాము చేసియున్నారు. అని వైర్‌లెస్సు అను అమెరికా సంయుక్తరాష్ట్రముల వార్తాప్రతినిధి రేడియోలో చెప్పెను. (యూటరు)

ప్యారిసునుండి ప్రభుత్వనిష్క్రమణ

జర్మనులు ప్యారిసు సమీపించుట

చుట్టుప్రక్కల గ్రామములపై బాంబులవర్షము

ప్యారిసు, జూను 11:—

నిర్ణీతమైన ఏర్పాటు ప్రకారముగా ప్యారిసు నగరములోని ఫ్రెంచి మంత్రివర్గము ప్యారిసు నగరమునుండి మకాము ఎత్తివేసెను. మంత్రివర్గ కార్యాలయములు యితరచోట్ల ఏర్పాటు చేయబడినవి. యథావిధిగా వ్యవహారమును నిర్వహించుచున్నవి.

ఫ్రాన్సులోని బ్రిటిషు రాయబారి ప్యారిసు నగరమునుండి వెడలిపోయెను.

అమెరికా సంయుక్త రాష్ట్రముల రాయబారి ప్యారిసు నగరములోనే యున్నాడు.

విదేశీయ రాయబారులు ప్యారిసు వీడి పొరుగూళ్లకు వెళ్లి ఆచట తమ మకాములను ఏర్పరచుకొనిరి. ప్యారిసు నగరం మీద కొలదిగా బాంబులు పడెను. ఫ్రాన్సులో పోలుయొక్క ప్రతినిధిమాడా ప్యారిసు వీడి వెడలెను.

ప్యారిసు నగరం ధూమావృతం

ప్యారిసు, జూన్ 11:—

నేటి ఉదయము ప్యారిసు నగరమంతయును బ్రహ్మాండమైన పొగలచే ఆవరింపబడెను. ప్యారిసునగరం చుట్టుప్రక్కలనున్న గ్రామాలలో జర్మనులు బాంబులను వేయుటవల్ల గ్రామాలు తినులబడి మంటలు పొగలు ఎల్లెడల ఆవరించినవి. ప్యారిసునగరం సీనునదిమీద నున్నది. సీనునదిమీద ఒకవంతెనమీద నిలువబడి చూచితే రెండవవంతెన ఆ పొగలో కన్పించుటలేదు.

ప్యారిసునుండి పారిపోవుచున్న శరణాగతులగు జనులు తమకుగల సామానులను చిన్న చిన్న బండ్లలో ఎక్కించుకొని రైలుస్టేషనులకు వెడలిపోవుచున్నారు.

ప్యారిసులోని వార్తాపత్రికలు

ప్యారిసునగరంలోని వార్తాపత్రికలు నేడుదయము కట్టకడపటిపర్యాయము ప్రకటింపబడెను. రాత్రి 2 గంటలకే పత్రికా కార్యాలయములన్నియు పనిచేయుట మానివేసెను. కాని, ఒక్కటే పెద్దకాగితముగల వార్తాపత్రికను ఇంకను ప్రకటించుచుండుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. నేడుదయము ప్రకటింపబడిన వార్తాపత్రికలలో మసులోని యుద్ధమును ప్రకటించె ననువార్త పెద్దక్షరములతో ప్రచురింపబడెను.

ఫ్రాన్సుకు సహాయం

లండను, జూను 11:—

ఆండ్రీ మారిస్ అను ఫ్రెంచి సైనికవ్యవహారవేత్త నేను లండనుకు విచ్చేసెను. ఆతడిట్లు చెప్పెను:—

జనులు ప్యారిసునగరమును ఖాళీచేసి వెడలిపోవుచున్నారు. జర్మనులు ప్యారిసుమీదకు వచ్చిపడుచున్న యీసమయంలో ఫ్రెంచిప్రజలెంత ధైర్యపడిల్లుచున్నారో వర్ణింపజాలము. ఒక్కసారి సైనికబలము ఆయుధబలము ఫ్రెంచిబలమునకు రెండురెట్లుగాను మూడురెట్లుగాను ఉన్నది. ఒక్క ఫ్రెంచి సైనికుడు ఇద్దరులేక ముగ్గురు జర్మనుసైనికులతో పోరాడుచున్నాడు. ఒక ఫ్రెంచి ఫిరంగిమోటారు 8 లేక 4 జర్మనుఫిరంగి మోటార్లనెదిరించి పోరాడవలసి వచ్చుచున్నది

ఇట్టి పరిస్థితిలో సర్వవసానం కొలదిదినములలోనే తేలవలసియున్నది. మాసములవరకు వ్యవధిలేదు. ఈ సమయంలో ఫ్రాన్సుకు వెంటనే సైనికసహాయం కావలెను. సరియైన సమగ్రమైన ఆయుధపరికరములు లేకపోయినను ఏవో కొన్నిపటాలములను వెంటనే పంపితే సమయమునకు అక్కరకు రాగలదు. లేనిచో, సమగ్రమైన ఆయుధపరికరములతో నెలదినముల యనంతరం పంపినను ప్రయోజనంలేదు. అమెరికా ప్రభుత్వం పంపదగిన సహాయం విమానములలో కూడాత్రోయిసూత్రమే వర్తించును. అమెరికనులు ఫ్రాన్సుకు సాయము చేయదలచిందే యున్నారు. కాని యీసహాయము వెంటనే చేయబడవలెను. ఉపన్యాసములవల్ల ప్రయోజనములేదు. ఫిరంగిమోటార్లు ఫిరంగులు మాకిప్పుడు కావలెను. డన్కిర్కులోని బ్రిటిష్‌సేనలకు బ్రిటిష్‌వారు సాయము చేసినట్లు సాయము చేసినయెడల నే యీ యుద్ధములో తప్పక జయించగలము.

జర్మను ప్రకటన

బర్లిను, జూను 11:—

జర్మనుప్రభుత్వ ప్రకటన:—ఇంగ్లీషు ఛానెలుకు మ్యూజునదికి మధ్యను జరుగుచున్న యుద్ధము ఉగ్రముగా జరుగుచున్నది. కుడివైపునను మధ్యనుకూడా ఫ్రెంచిసేనలు ఎదిరించి పోరాడుచున్నారు.

రీమ్సుకును ఆర్గానుకు మధ్య పోరాటము తీవ్రముగా జరుగుచున్నది.

జర్మనుసేనలయొక్క అగ్రగాములగు సైనికులు ప్యారిసునగరమునకు వాయవ్యములగాను యీశాన్యములగాను సరిహద్దులలో నున్న కొన్ని ప్రదేశములకు చేరినవి. ఇచట చేరిన యీ జర్మను సైనికులు ప్యారిసు నగరమునకు పోవు రహదారి మార్గములను ఆరికట్టుచున్నారు.

యుద్ధరంగంలోని తూర్పు భాగమునందు అనగా రీమ్సుకు ఆర్గానుకు అడవికి మధ్య తీవ్రపోరాటము జరుగుచున్నది.

ఇటలీతో యుద్ధం

—(*)—

ఆఫ్రికాకు యుద్ధము వ్యాపించుట

లిబియా విమానాశ్రయములపై దాడి

మాల్టాపై వైమానికదాడులు

లండను, జూన్ 11:—

యుద్ధప్రకటన జరిగి 17 గంటలైనను నేల మీదగాని సముద్రముమీదగాని ఇటలీవారింతవరకు దాడి ప్రారంభించలేదని బి. బి. సి. ద్వారా ఒక ప్రకటన గావింపబడినది. ఇటలీసేనలు కొన్నిచోట్ల ఫ్రాన్సుసేనల నెదిరించినవనియు, కాని వివరములు తెలియలేదని బి. బి. సి. వారు మరియొకవార్త ప్రకటించుచున్నారు.

మాల్టాపై వైమానికదాడులు

మాల్టా, జూను 12:—

నిన్నటిదినము రాత్రి శత్రువిమానములు పెక్కు పర్యాయములు మాల్టాపై దాడివెడలి బాంబులు వేసినవి. కాని పెక్కుబాంబులు సముద్రములో పడుటచే యెక్కువనష్టము కలుగలేదు. స్త్రీలు, బాలురు, యుద్ధములో సంబంధము లేనివారు కొంతమంది మరణించిరి. సైనికప్రాముఖ్యముగల స్థలములు కెట్టి అపాయము కలుగలేదు. రాత్రి 7 గంటలకు మొదటిదాడి జరిగెను. మరల ఒకగంటకాలము శత్రువిమానములు రెండవ పర్యాయము దాడి సలిపినవి. రాత్రివేళ మరల 4 పర్యాయములు శత్రువిమానములువచ్చి బాంబులను వేసినవి. ప్రజలందరు శాంతముగనుండిరి. ఎట్టి భీభత్సము ప్రకటింపలేదు. రాత్రి 8-30 గంటలు మొదలు ఉదయము 5 గంటలవరకు నగరవీధులలో ఎవరూ తిరుగకూడదని అధికారులు ఉత్తరువులు ప్రకటించిరి ప్రజలు జాతీయగీతములు పాడుచు సేనలో చేరు విషయమై ఉత్సాహము ప్రకటించుచున్నారు.

ఇటలీపట్ల పక్షపాతముగల మాల్టా అప్పీలు కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ ఆర్థరు మర్సకారు ప్రభుత్వమువారి కోరికపై తనఉద్యోగమునకు రాజీనామా ఇచ్చిరి

లండను, జూను 11:—

ట్యూనిస్ నగరమున ఒక విమాన సైనికశాఖనను అమలులనరుంచబడినది నగరవీధులయందు అడ్డంకులు నిర్మింపబడినవి.

నైరోబి, జూన్ 11:—

కెన్యా ఎతియోపియా సరిహద్దులవద్దనున్న మొయోలి అను ఇటలీ విమానాశ్రయముపై దక్షిణాఫ్రికా ప్రభుత్వపు వైమానికులు దాడివెళి బాంబులు వేసిరనియు, అన్నివిమానములు సురక్షితముగ కేంద్రమునకు తిరిగివచ్చినవనియు, శత్రువిమానాశ్రయమునకు ఎక్కువనష్టము కలిగినదనియు ఒక అధికార ప్రకటన గావింపబడినది.

కైరో, జూన్ 11—

బ్రిటను వైమానికశాఖకు చెరిన వైమానికులు నేటిదినము ఇటలీకి చేరిన లిబియాపై దాడివెళి విమానాశ్రయములమీదను పెట్రోలు టాంకుల మీదను బాంబులువేసిరి ఆస్మారవిమానాశ్రయమునకు ఎక్కువనష్టము కలిగినదనియు పెక్కు విమానములు ధ్వంసమైనవనియు వార్తవచ్చినది. మూడు బ్రిటిష్‌విమానములు నష్టమైన. ఈ వైమానికదాడివల మధ్యప్రాచ్యమున ఇటలీ వైమానికబలమునకు కొంత కొరలి కలిగినదని చెప్పవచ్చును

ఫ్రాన్సు సోమలిలాండులో సంరక్షణపు ఏర్పాటులు

జెనీవా, జూన్ 11:—

ఫ్రాన్సు సోమలీలాండు అబిసీనియా రిపాదుల వద్దనున్న బ్రిజీలన్నియు ధ్వంసముచేయబడినవి. ఈ ప్రాంతమునందలి ఫ్రాన్సు సైన్యదళములు అన్నివిధములగు యుద్ధసన్నాహములు ముగించుకొనియున్నవి. అబిసీనియాయుద్ధములో ఇటలీపక్షమునచేరి యుద్ధమునలిపిన రాస్ హైలా అను అబిసీనియాజాతినాయకుని ఇటలీఅధికారులు ఉరితీసిరని తెలియుచున్నది.

స్మట్సు సేనాని ప్రకటన

శత్రువు బయటపడెను

ఆఫ్రికా రక్షణకు సిద్ధం

దక్షిణాఫ్రికా యుద్ధప్రకటన

ప్రిటోరియా, జూన్ 11:—

దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు ఇటలీపై యుద్ధము ప్రకటించి ఇటలీతో అన్నిసంబంధములను త్రెంచుకొనెదరని ఒక అధికారప్రకటన గావింపబడినది.

రాయబారి పాస్‌పోర్టు అడుగుట

రోము, జూన్ 11:—

తనపాస్‌పోర్టును తన కివ్వవలయుననియు ఈ కోరికను పట్టి దక్షిణాఫ్రికా ప్రభుత్వమునకు ఇటలీకి యుద్ధము ప్రారంభమైనట్లు పరిగణింపవచ్చునని రోము నగరమునందలి దక్షిణాఫ్రికా రాయబారి ఇటలీప్రభుత్వమునకు తెలిపిరి.

ప్రిటోరియా, జూను 12:—

జనరలు స్మట్సుగారు నిన్నరాత్రి దక్షిణాఫ్రికా ప్రజలందరకు చేడియోద్వారా దక్షిణాఫ్రికా యూనియనుప్రభుత్వ ఇటలీతో యుద్ధమునకు దిగినదని ప్రకటించిరి. ఇటలీగూడ జర్మనీవంటి ఆశలేకలిగి అట్టిపద్ధతులనే అనుసరించుచున్నది. ఇటలీ యుద్ధంలోదిగుట యూనియను ప్రభుత్వమునకు ప్రత్యక్షంగా ముప్పనిరి. ఇటలీ చర్య అమ్రప్రభుత్వమునకు ఆశ్చర్యం కలిగించలేదనిరి.

మసోలిని అకారణంగా అబిసీనియా పైబడినప్పటి నుండి తరువాత నేమి జరుగునో అందరికి తెలిసియేయున్నది. జర్మనీవలెనే ఆఫ్రికాలో సామ్రాజ్య మేర్పరచుకోవాలని మనులోని దలంచుచున్నాడు. పందేహం గలవారు యిపుడు శత్రులెవరో తెలుసుకోగలరు. దక్షిణాఫ్రికా ప్రజలుఇపు డైకమత్యంతోనుండి తమ దేశానిన్ని ఉత్తరం నుండి దాడి రాకుండా సంరక్షించుకోవాలి" అని తెలిపిరి. (యూటరు)

యుద్ధ సన్నాహముల గురించి కాలనీల కార్యాలయాధికారుల ప్రకటన

లండను, జూను 11:—

బ్రిటను కాలనీల శాఖాధికారులు నేటిదినము ఈక్రింది ప్రకటన గావించిరి:—

నేటిదినము మధ్యాహ్నము దక్షిణాఫ్రికా యూనియను ప్రభుత్వమువారు ఇటలీతో యుద్ధమునకు గడంగినట్లు ఒకప్రకటన గావించిరి ఇటలీ యుద్ధమునకు దిగుటవల్ల దక్షిణాఫ్రికా యూనియను రాజ్యభాగములకు యుద్ధము చేరువకు వచ్చినది. యూనియనుకు ఉత్తరమున ఇటలీకిచేరిన అబిసీనియాసోమలిలాండువరకు బ్రిటను కాలనీ లున్నవి ఈ కాలనీలను సంరక్షించు బాధ్యత కొంతవరకు దక్షిణాఫ్రికాప్రభుత్వమునపై యున్నది. ఈ బాధ్యతను దృష్టియందుంచుకొనియే దక్షిణాఫ్రికా ప్రభుత్వము వారు సంరక్షణపు ఏర్పాటులను గావించియున్నారు. అవసరమేర్పడినచో కెన్యాటాంగన్యాయూనువరకు సేనలను పంపి యుద్ధకార్యములను నిర్వహింప సిద్ధముగనున్నట్లు దక్షిణాఫ్రికా ప్రధాని జెనరలు స్మట్సుగారు ఇట్టి వలనే ఒక ప్రకటన గావించిరి ఇదులకు ఈ రెండుకాలనీల ప్రభుత్వములతో దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు సంప్రదింపులు జరిపియున్నారు. సేనలను పంపవలసినమార్గములు కూడ నిర్ణయింపబడినవి. పనిపడ్డ ప్రాచ్యమునందలి బ్రిటనుసేనల ప్రధాన సైనికాధికారి సర్ ఆర్చిబాల్డు వేవెలుగారు ఇటలీవల కేపుటవునకు వచ్చి వచ్చారు వారితో సంరక్షణసమస్యలను గురించి దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు చర్చలు సలిపిరి.

ట్యూనిసు పరిస్థితి

పారిసు, జూన్ 11:—

మరాకోలో ఉన్న ఫ్రెంచి రెసిడెంటు జెనరలు యిట్లా తెలుపుచున్నాడు:—

"నేను ట్యూనిసుదేశంలో యీమధ్య తిరిగితిని. అక్కడ ప్రజలంతా శాంతంగా ఉన్నారు. సైన్యములు ధర్మబద్ధమై ఉన్నవి ఇటలీ నిర్ణయంవల్ల యేర్పడ్డ పరిస్థితితో యేమిన్నీ భయం లేకుండా నమ్మకంగా ఉండవచ్చు."

ఇటలీకి ఆరంభంలోనే అమితనష్టం

27 వర్తకనావలను ఇటలీ గోల్పోయెను

కొన్ని నావలు మునిగెను

కొన్ని నావలు పట్టుకోబడెను

లండను, జూను 11:—

ఇంటలీకి యుద్ధారంభంలోనే అమితనష్టము కలిగినదనియు, మొదటి దినమునే ఇటలీ 27 వర్తకనావలను గోల్పోయి నష్టపడినదనియు మేజరు జనరలుగారు నేడు కామన్సుసభలో చెప్పిరి

"సిస్టియానా"

కేపుటవును, జూను 11:—

సిస్టియానా అను ఇటాలియను స్టీమరు (5827 టన్నులనావ) టేబిలుబే సముద్రములో నుండగా బ్రిటిషు దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు పట్టుకొనిరి.

"కాపొగోసి"

లండను, జూను 11:—

కాపొగోసీయను ఇటాలియను స్టీమరు 3921 టన్నుల నావ మాంట్రీలనుండి నిన్నబయలుదేరెను. నావను తినులబెట్టవలెను నావికులు యత్నించిరి. కెనడాదేశపునావ యొకటి వెంటనే చూచి దాని వద్దకువెళ్లి క్విబెకునకు 180 మైళ్లదూరంలో దానిని పట్టుకొనెను.

"సెల్లినా"

మాడ్రిడు, జూను 11:—

సెల్లినా అను 6 వేల టన్నుల ఇటలీ స్టీమరు స్పెయినువద్ద ఆల్జీసిరాను సముద్రంలో ఆత్మవిధ్వంసమొనర్చుకొనెను. "నుంబోలియా" అను ఇటలీ స్టీమరుకూడా జిబ్రాల్టరుసమీపంలో ఆత్మవిధ్వంసమొనర్చుకొనెను నుంబోలియా అనే పేరుగల స్టీమరు రిజిస్టర్లలో కన్పించుటలేదు, బహుశః అది న్యూమడిలా అను స్టీమరు కావచ్చును. సెల్లినా స్టీమరు బాంబులవల్ల ముంచబడెను. పెట్రోలుకూడా పోసి దానిని తినులబెట్టిరి. నావికులుమాత్రము ఒడ్డుకు చేరిరి.

జెనురెమ్మోలా

లోహెన్సబర్గు, జూను 11:—

జెనురెమ్మోలను ఇటలీస్టీమరు లారెన్ కొమర్కునను రేవుకుచేరెను. దానిని నావికులు తిరిగి నీటిపైకి తేల్చిరి. ఇది 8052 టన్నులనావ. టిమ్మోఅను నావ 7549 టన్నులనావ. ఇవిరెండును ఒడ్డుపట్టినవి. ఒక సాయుధ వర్తకనావను చూచి జెరూలెం అను నావ తనంతట తానే మెట్టపడెను. విడాలు అగ్రమువద్ద దక్షిణాఫ్రికా ప్రభుత్వపు విమానము టిమానో అను నావను అడ్డగించెను.

6 నావల ఆత్మవినాశ ప్రయత్నం

జిబ్రాల్టరు, జూను 11:—

ఆరు ఇటాలియను నావలు జిబ్రాల్టరు రేవులో ఆత్మవిధ్వంస మొనర్చుకొనవలెనని యత్నించెను. రేవులోనినారు వెంటనే వెళ్లి అటంకపరచిరి ఆ నావలు ఒడ్డుకు చేర్పబడెను ఒకటి నెడిపోకుండ నీటిపై తేలుచునే యున్నది.

లిబానో అను 1592 టన్నుల ఇటలీ నావ ఆర్జసిరాను వద్ద (స్పెయినువద్ద) ఆత్మవిధ్వంస మొనర్చుకొన యత్నించెను గాని ప్రయత్నం కొనసాగలేదు అని మెటరస్టెను.

"రీమో"

మెల్బోర్నె, జూన్ 11:—

రీమో అను ఇటాలియను మోటారు నావ 9780 టన్నుల నావ ఆస్ట్రేలియావద్ద ఫ్రేమాంటిల్ రేవులో పట్టుకొనబడెను. (రూయరు)

జెనీవా ప్రాంతాల బాంబు

న్యూయార్కు, జూను 12:—

జెనీవా ప్రాంతముల ఒకపల్లె నివాసులపై యేదేశపుదో విమానంవచ్చి బాంబువేసినట్లు బ్రాడ్‌కాస్టు వార్తలలో తెలిసింది ఆ విమానం ఫ్రెంచి సరిహద్దు రేవుమీదికి వచ్చినట్లున్నది. ఈ బాంబుచే ఒకరు చనిపోయిరి, అర్గురుకు గాయములు తగిలెను



ఇటలీ యుద్ధప్రవేశము

—(*)—

తటస్థరాజ్యముల వైఖరి

మిత్రమండలికి సహాయపడువిషయమై రూజ్‌వాల్టు ఆతురత

వాషింగుటను, జూన్ 11:—

నేటిదినము రూజ్‌వాల్టుగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు అమెరికా సైనికశాఖవద్ద నిలవయున్న సరకులలో నేటిని మిత్రమండలికి వెంటనే ఇవ్వవచ్చునను విషయమై ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారనియు, తటస్థనిధాన శాసనమును మార్చు విషయమై ప్రస్తుతము ఎట్టి ఆలోచన లేదనియు చెప్పిరి. లిమ వద్దనున్న పాతతుపాకులను, మందుగుండును విక్రయించుటకు సైనికశాఖవారికి అధికారం మంజూరు చేయుటకు సైనికశాఖవారికి అధికారం మంజూరు చేయుటకు ఓట్లును సెనేటు సభవారు నేడు ఆమోదించిరి.

స్విజర్లండు

జ్యూరిచ్, జూన్ 11:—

ఇటలీ ప్రభుత్వము యుద్ధమునకు దిగుటను గురించి స్విజర్లండు అధికారులు ఇంతవరకు ఎట్టి అభిప్రాయము ప్రకటింపలేదు. త్వరలోనే ఇటలీ యుద్ధమునకు దిగునని స్విజర్లండు ప్రజలు నమ్మియుండుటచే మసులోని ప్రకటనవల్ల ఎవ్వరికి ఆశ్చర్యముకలుగలేదు ఇతర రాజ్యములను యుద్ధమునకు లాగవలయునను ఉద్దేశము లేనట్లు మసులోనిగారు అభయ మొసగుటచే స్విజర్లండుప్రభుత్వమునకు కొంత స్థిమిత మేర్పడినది. కాని స్విజర్లండుకు నాలుగువైపుల యుద్ధము జరుగుచున్నందున ఏక్షణమున ఎట్టి ముప్పు కలుగునో అని అధికారులు ఆందోళన చెందుచున్నారు.

యుగోస్లేవియా

బెల్గ్రేడు, జూన్ 10:—

మసులోని యుద్ధప్రకటనను బెల్గ్రేడు ప్రముఖులు ఖండించుచున్నారు. అకారణముగ ఇటలీ యుద్ధమునకు దిగినదను అభిప్రాయము వ్యాపించియున్నది. ఇతరరాజ్యములను యుద్ధమునకు లాగవలయునను ఉద్దేశము లేదని మసులోని గావించిన ప్రకటన యుగోస్లేవియాఅధికారులను తృప్తిపరచినది. ఈవిషయమై ఇటలీ సత్వరతాత్పర్యమును తెలుపవలయుననియుగోస్లేవియాప్రభుత్వమువారు ఇటలీ ప్రభుత్వమువారి కొక సందేశ మంపెదరనియు, ఇందులకు ఇటలీ ప్రభుత్వమువారు తృప్తికరమగు సందేశము పంపిన యుగోస్లేవియా తటస్థవిధానమును మానుకొనదనియు రూఢిగ తెలియుచున్నది.

ఈజిప్టు

కైరో, జూను 11:—

ఈజిప్టు మంత్రివర్గ సమావేశము శుక్రవారమురాత్రి జరుగుననియు సమావేశము ముగియగనే ప్రభుత్వనిర్ణయమును ఈజిప్టు ప్రధాని ప్రకటించుననియు ఇటలీతో ఈజిప్టు అన్నిసంబంధములు తెంచుకొనుననియు రూఢిగ తెలియుచున్నది.

టర్కీ వైఖరి

అధ్యక్షుడు అంకారాకు ప్రయాణమగుట

అంకారా, జూను 11:—

టర్కీ అధ్యక్షుడు ఇనను గారు గ్రేస్ రాష్ట్రపు పర్యటనము ముగించి నేటిదినము ఇస్తాంబుల్ చేరిరి నేడే వీరు అంకారా వెళ్లెదరని తెలియుచున్నది. ఇటలీ యుద్ధమునకు దిగినందున టర్కీప్రభుత్వమువారు ఎట్టివిధానము ననుసరించెదరో రూఢిగ చెప్పుటకు వీలులేదు. బ్రిటను ఫ్రాన్సు ప్రభుత్వములతో సంప్రదించినపిమ్మట టర్కీప్రభుత్వమువారి రీతియమై ఒకప్రకటన గావించెదరని తెలియుచున్నది. ఫ్రాన్సు శత్రువుల ఏర్పడిన విషమపరిస్థితుల నెదుర్కొనుట ప్రస్తుతము ప్రధానమైన విషయ మనియు మధ్యధరాసముద్రమున చర్యతీసికొనవలసినఅవసర మేర్పడినప్పుడు టర్కీప్రభుత్వమువారు తగువిధమున ప్రవర్తింపసిద్ధముగనుండెదరని టర్కీప్రముఖులు అభిప్రాయము తెలుపుచున్నారు.

టర్కీమంత్రుల సమావేశము

అంకారా, జూన్ 12:—

బ్రిటను ఫ్రాన్సులపై ఇటలీ యుద్ధాన్ని ప్రకటించినందుల్ల యేర్పడ్డ పరిస్థితిగూర్చి నేడు టర్కీమంత్రుల సమావేశమునందు, ప్రజాపక్ష సమావేశమునందును చర్చించుచున్నారు. వాని నిర్ణయము రాత్రికి తేలవచ్చును.

ప్యారిసు గవర్నరు ఉత్తరువు

ఫ్రెంచి యువకులు వెడలిపోవరాదు

ప్యారిసు, జూను 11:—

ప్యారిసు నగరపు గవర్నరు అ[illegible]రులు సారి నుగారు ఒక ఉత్తరువును జారీ చేసి 17 సంవత్సరముల వయస్సు గల వారును అంతకుమించిన వయస్సులవారును ఫ్రెంచి యువకులందరును ప్యారిసు నగరమునుండి వెడలిపోవలెనని ఉత్తర్వు చేయబడెను. (యూటరు)

ఇండియాకు ఇటలీకి యుద్ధం

రాజప్రతినిధి ప్రకటన

ఇండియాలో ఇటలీదేశీయుల అరెస్టు

సిమ్లా, జూను 11:—

"ఇండియాకు గవర్నరు జనరలుగాను, అధికారాధిత్యమైన అడ్మిరలుగాను వున్న విక్టరు ఆలెగ్జాండరు జూను అనే పేరుగల లిసులిక్కో మార్కుస్సుతో నేను నాకు తెలిసిన సమాచారమును బట్టి అరిపజార్జు చక్రవర్తినీ, ఇటలీ దొరతనమునారికినీ యుద్ధం ప్రారంభమైనదని యీరుమూలంగా ప్రకటిస్తున్నాను" అని రాజప్రతినిధి యీనెల 11 వ తేదీన ప్రకటించాడు. సిమ్లాలో ఇటలీవారిని అరెస్టు చేయుట

గవర్నరుజనరలు ప్రకటన యీవార్త వుదయం వెలువడగానే సిమ్లాలో వున్న యిటలీదేశీయులందరిని పోలీసువారు అరెస్టుచేశారు. వీరినందరిని యీవాళనే అహమదు నగరు పంపారు. ఇండియాలో యిప్పుడు 740 మంది యిటలీదేశీయులున్నారు. మదరాసు ప్రెసిడెన్సీలోనే మిక్కిలి హెచ్చుమంది అనగా 223 మంది వున్నారు.

ఢిల్లీలో

నిన్నరాత్రి 12 గం ఢిల్లీలో ముగ్గురు యితరదేశీయులు అరెస్టు చేశారు. ఢిల్లీలో 12 మంది ఇతర దేశీయులున్నారు. వీరిలో ముగ్గురు మిషనరీలు, ఆరుగురు స్త్రీలు. (అ. ప్రె)

బొంబాయిలో

నిన్న రాత్రే ఇక్కడ ఇటలీవారిని కొందరిని అరెస్టుచేశారు. ఈవాళ పొద్దున్న మరి కొందరిని అరెస్టుచేశారు. ఇప్పటివరకు 105 మందిని అరెస్టుచేశారు. (యు. ప్రె.)

కరాచీలో

కరాచీలో ఇటలీ రాయబారిని వర్తనలుగురిని అరెస్టుచేశారు లాయిడు ట్రిస్టి నోషిప్పింగు కంపెనీ సీలుచేశారు.

కలకత్తాలో

ఈవాళ ప్రొద్దున్న కలకత్తాలో ఇటలీవారి నందరిని స్త్రీలను పురుషులను కూడా పోలీసువారు అరెస్టుచేశారు. వారు తమ బిడ్డలను తమ వెంటను తీసుకొని వెళ్లారు.

బీహారు రాష్ట్రంలో

బీహారులో ఇటలీ దేశీయులైన పురుషులు తొమ్మిదిమంది మాత్రమేవున్నారు. వీరిలో వకడు రాంచీలోవున్నాడు. యీవాళ ప్రొద్దున్న రాంచీలో యిత్తనిని అరెస్టుచేశారు.

మైసూరుసంస్థానంలో

ఈవాళ ప్రొద్దున్న మైసూరు సంస్థానంలో ఇటలీవారినందరిని అరెస్టుచేసి వారియిళ్లలో యింటరుచేశారు. ఇటలీ వారిలో మిషనరీలను తప్పకక్కిన పురుషుల నందరిని వకచోట నిర్బంధంలో వుంచుతారు. మైసూరు సంస్థానంలో ఇటలీదేశీయులు 66 మంది వున్నారు. వీరిలో 45 మంది పురుషులు, 15 మంది స్త్రీలు, 6 మంది బిడ్డలు.

పెషావరులో

సరిహద్దు రాష్ట్రంలో పెషావరునగరంలోనికి 31-5-40 వ తేదీన ఆరుమంది ఇటలీవారువచ్చారు. వీరిలో వకనివద్ద జర్మను పత్రికలు దొరికినందున అతనిని యీనెల 7 వ తేదీన అరెస్టుచేశారు. వీరు ఆరుగురున్ను క్రెయిసులో పెషావరు వస్తూవుండగా రావల్పిండికి పెషావరుకు మధ్యన 31-5-40 తేదీని పోలీసువారు వీరిని తణిఖీచేస్తే వీరిలో వకనివద్ద జర్మనుపత్రికలు దొరికాయి. తిక్కిన అయిదు గురిలోను యిద్దరు స్త్రీలు. అందువల్ల మిగతా ముగ్గురుపురుషులను యీవాళ పొద్దున్న పెషావరులో అరెస్టుచేశారు. మరి ఒకనిని అబ్బోటాబాదులో అరెస్టుచేశారు (అ. ప్రె)

అసాములో

అసాములో విదేశీయులు కుట్రలు పన్నకుండా రాష్ట్రీయ దొరతనంవారు తగిన యేర్పాటులను చేస్తున్నారు. అసాములో కొన్ని వందలమంది ఇటలీవారున్నారు. వీరిలో మిక్కిలి హెచ్చుమంది సెలయిసను మిషనుకు చేరిన మిషనరీలు. వీరిరాష్ట్రంలో పాఠశాలలను యేర్పరచి చదువు చెబుతున్నారు. ఈ మిషనరీల నందరిని షిల్లాంగు నగరంలో వుంచుతారు. వీరు తమ పాఠశాలలలో పని చేయడానికి అనుమతినిస్తారు. ఈ సెలియను మిషనువారు పోపుగారి పక్షమునకు చేరినవారు గనుక వీరు ఇటలీ దొరతనానికి ప్రతికూలురు, వీరు ప్రజాసేవ చేస్తూవుంటారు గాని కుట్రలను పన్నరు. (యు. ప్రె.)

ఇటలీస్టీమరును బెంగాలు దొరతనం వారు వశపరుచుకొనుట

ఇటలీకిచేరిన కలాబ్రియా అనే వర్తకనౌక (కార్గోస్టీమరు)యిప్పుడు కలకత్తారేవులోవుంది. ఇది, యీవాళ మధ్యాహ్నం కిదరుపూరునుంచి యూరపుకు వెళ్లవలసివుంది. ఈవాళ పొద్దున్న బెంగాలు దొరతనంవారు దీనిని వశపరుచుకున్నారు. దీనిలో 83 మంది నావికులున్నారు. వీరిలో యిద్దరు ఆబిసీనియనులు వీరి నందరిని అరెస్టు చేశారు.

బర్మాలో

ఇటలీ దొరతనంవారికి బ్రిటను మిత్రమండలి వారికి యుద్ధం ప్రారంభమయిందని యీవాళ బర్మా గవర్నరు ప్రకటించాడు. రంగూనులో వున్న ఇటలీరాయబారిని అతని కార్యాలయంలోనే యింటరును చేశారు. మరి నలుగురు ఇటలీవారిని అరెస్టుచేశారు. బర్మాలో ఇటలీ రోమను కాథలిక మిషనరీలు చాలామందివున్నారు.

వ్యాయామక్రీడలు

యం. యు. సి. హాకీ

ఈరోజు యస్. ఐ. రైల్వే జట్టు కోయంబత్తూరి జట్టును ఓడించెను.

మదరాసు, జూను 12:—

ఈరోజు యస్. ఐ. రైల్వేజట్టు కోయంబత్తూరు స్పోర్టుక్లబ్బుజట్టును 3-1 గోలులలో నిన్నసాయంకాలము యం. యు. సి. హాకీపందెములలో జీతించెను. ఆట ప్రారంభమైన కొన్ని నిమిషములలోగా కోయంబత్తూరుజట్టు గోపాల్ మూలమున ఒకగోలు చేసెను. అరగంట విశ్రాంతి కాలమునకు కోయంబత్తూరు జట్టు 1.0 గోలులో పైచేయిగా నుండెను. రెండవ అరగంటలో రైల్వేజట్టువారు కొన్ని మంచి అవకాశములను గోలుల్చియిరను, తరువాత 3 గోలులువేసి పోటీని గెలిచిరి

మదరాసులో వృత్తిపన్ను

గవర్నరువద్దకు రాయబారము

ఉదకమండలం జూను 11:—

సర్ ఫ్రాంకుబ్లీ, డిప్యూటీ యం లాగ్లి, జి. హెచ్. హేవ్, హోజ్జస్ యఫ్. ఇ. జేన్సుగార్లు గల యూరపియన్ల రాయబారము నేడుమదరాసు గవర్నరుగారినిదర్శించి ఈ రాజధానిలో విధించు వృత్తిపన్ను అధికమొత్తము సాలుకు రూ 10 లకు నిర్ణయించి యిటీవల శాసించబడిన విషయమై అభిప్రాయము తెలుపుచూ యుద్ధప్రయత్నము మూలమున ఆదాయపున్ను ఎక్కువసుటవలన వృత్తిపన్ను అన్ని రాజధానులతోపాటు చెన్న రాజధానియొక్క పన్ను మొత్తమును సమానమొనర్చవలెనని విన్నవించెను.

మదరాసు గవర్నరు రాయబారము తెలిపిన విషయములను సావధానముగా విని దాని విషయమై ఆలోచించెదమని తెలిపిరి

పిరిని ఇంటరును చెయ్యరుగాని పోలీసువారి తణిఖీ క్రింద వుంచుతారు. ఇటలీనుంచి రేడియోద్వారా వచ్చే వార్తలను ప్రకటించగూడదని దొరతనంవారాజ్ఞాపించారు. (అ. ప్రె)

సరిహద్దు రాష్ట్రంలో దేశరక్షణ సన్నాహం

పెషావరు, జూను 11:—

సరిహద్దురాష్ట్రమును శత్రువుల బారినుంచి రక్షించడం, దేశంలో శాంతిని నెలకొల్పడం మొదలైన విషయాలను గురించి నిన్న పెషావరు డిప్యూటీ కమీషనరు మేజరు స్మిత్సుగారున్నూ అసిస్టెంటు కమీషనరులున్నూ కలిసి ఆలోచించారు. పెషావరు మండల యుద్ధసంఘమును యేర్పరచడమును గురించి ఆలోచించడానికి యెల్లుండి మళ్లీ డిస్ట్రిక్టుమీషనరు ఒక సభను జరుపుతాడు. ఆ సభకు ప్రజల నాయకులను కూడా ఆహ్వానించాడు. (అ. ప్రె)

ఇండియాలో యుద్ధపరికరాల నిర్మాణం

సిమ్లా, జూను 11:—

ఇండియాలో తుపాకులు, పిస్తోళ్లు, ఫిరంగిమందు, మొదలైన యుద్ధపరికరాలను యింకా చాలా అధికంగా తయారు చేయించడానికి ఇండియా దొరతనంవారు యేర్పాటు చేశారు. దొరతనంవారి ఆయుధ నిర్మాణశాలలలో మిక్కిలి హెచ్చుమంది ఆహర్నిశలు విరామం లేకుండా పనిచేస్తున్నారు. కావలసిన వస్తువులను సమకూర్చడానికి అన్ని రాష్ట్రాలలోను గట్టి ప్రయత్నం జరుగుతోంది. ఇదివరకు కలకత్తానగరంలోమాత్రమే వక కంట్రోలరు వున్నాడు. ఇప్పుడు వేరువేరు స్థలాలలో కంట్రోలరులను నియమిస్తున్నారు. (అ. ప్రె)

సింధు దేశరక్షణం-మంత్రుల కృషి

కరాచీ, జూను 11:—

సింధుదేశమును శత్రువులనుంచి రక్షించుట, దేశంలో శాంతిని నెలకొల్పుట మొదలైన విషయాలను గురించి ఆలోచించడానికి యీనెల 22వ తేదీని కరాచీలో మంత్రివర్గంవారు సభను జరుపుతారు. ఆసభకు రావలసిందని వర్తకులు మొదలైనవారికి చాలామందికి వ్రాశారు సింధు ప్రజాసంఘంవారుకూడా యీ విషయంలో చాలా శ్రద్ధగా పనిచేస్తున్నారు. సుక్కూరు జిల్లాలో ప్రజాసంఘమును యేర్పరుస్తారు (యు. ప్రె.)

శత్రుపిమానముల దాడులనుంచి ప్రజలను రక్షించుటకు యేర్పాట్లు

కరాచీ, జూను 11:—

కరాచీలో శత్రువిమానముల దాడి నుంచి ప్రజలను రక్షించడానికి స్పెషలు ఎయిరుడియిడు ప్రికాషనరీ ఆఫీసరు ఎఫ్. జె. జెన్నరుగారు చాలా యేర్పాటులను చేశారు ఎల్లుండి కరాచిలో ఎ. ఆర్. పి సలహాసంఘసభజరుగుతుంది. కరాచీలో ఏ. ఆర్. పి. కంట్రోలు రూమును యేర్పరచడానికిన్నీ, శత్రువిమానముల రాకను గూర్చి తక్షణమే ప్రజలకు తెలియజేసే (ఆటోమెటికు) యంత్రాలు నమర్చడానికిన్ని ప్రజలకు ప్రథమచికిత్స చేసేదళమును, రక్షకదళమును యేర్పరచడానికి యింకా చాలా ధనమునియ్యవలెనని జన్నరుగారు ఇండియా దొరతనంవారిని కోరారు. విమానముల దాడులనుగురించిన గ్రామోఫోనులను కరాచీలో అన్ని హోటళ్లలోను రెస్టువెంటెలలోను పుంచడానికి వాటిని యీగృహాల యజమానులకు జన్నరుగారు యిస్తున్నారు. మోటారు కారులకు గుండ్రు నెనకావుండే దీపాలకు నీలిరంగు వేయవలెనని ఆజ్ఞాపించారు. (యు ప్రె.)

ముసోలిని నక్కచేష్టలు

దొంగసొమ్ము పంచుకొనే ఆశ

కామన్సుసభలో ఆట్లీగారి ప్రకటన

యుద్ధక్రమవివరణము

లండను, జూను 11:—

కామన్సుసభలో ప్రధాని తిరిగి సి. ఆర్. ఆట్లీగారు, లార్డు క్రేమీలు యుద్ధగమ్యాన్ని ప్రకటన గావించిరి:—

ప్రధానమంత్రిగారు లేవంగనే నేను యిటీవల జరిగిన యుద్ధము గూర్చి ప్రకటింపవలచితిని. ఇతర రంగములలో పని యెక్కువగ నున్నందున నాన్వేషణండి మిత్రమండలివేనలు ఉపసంహరించవలసివచ్చెను. నాన్వేషేశము యిరను నాన్వేషణం కొరుండ కొపాడుటకును, దూరంనుండి నాన్వేషణం చెడ్డలు కనిపెట్టుచుండుటకును, ఉత్తర నాన్వేషణంలు నాన్వేషియనులు యుద్ధము మూరి నాన్వేరాజును ప్రభుత్వమువారి దేశం విడిచి యీదేశం వచ్చిరి. నాన్వేసు నగరం మన వశమయి మనకు విజయము చేకూరుచున్న యీ సమయమున నాన్వేను విడుచుట మరి విచారకరముగనున్నది. మిత్రమండలివేనలు చాల ధైర్యముగ పోరాడి గత రెండువేలలో శత్రువేనలను దూరముగ నుంచగల్గినవి. కాని మిత్రమండలి సేనలన్నింటిని ప్రధానయుద్ధరంగమున అనగా నాన్వేమున్నసు ప్రజాప్రభుత్వములన్నింటి భావిస్థితి గర్గుపుపడవున్న యుద్ధరంగమున వినియోగించవలసిన అవసరము ఏర్పడినది.

నాన్వేరాజుగారును, వారి ప్రభుత్వమును రెండువేలసంవత్సరాలుగా పోరాడుచు వెనుచున్న సమయమున దేశంవిడుచుట కష్టమయినది. (హర్షము) ఇంతకాలమును నాన్వేరాజుగారు పైన్యమునకు ఆదర్శనీయముగ ప్రవర్తించిరి ఇతర రంగములందుండి జర్మనులతో పోరాడుటకు నాన్వేప్రజలు నిశ్చయించిరి. నాన్వేప్రభుత్వంవారి 11 వ తేదీ ప్రకటనలో ఆవిషయం స్పష్టంగా తెలియజేసిరి

నాన్వేప్రభుత్వము మిత్రమండలికి సకలసహాయము చేయుటకు నిశ్చయించెను. మిత్రమండలి ప్రభుత్వములు వారి కొలయం కృతజ్ఞతతెలిపెను. నాన్వేప్రజల భావిస్థితి మిత్రమండలివిజయంపై ఆధారపడియున్నదని నమ్ముచున్నారనుటకు వారి యీ నిర్ణయమే నిదర్శనము ఇదివరకున్ను యిపుడు వారు మిత్రమండలిలో ఎక్కువగ ఐక్యమయినందున మిత్రమండలి తప్పక విజయమొందును.

మునిగిన స్టీమరులు

గ్లోరియాను, రెండు బ్రిట్రియన్లు, చమురు నౌక, సైనికులరవాణానౌక ఒకటి యిది నాన్వేనుండి, పైన్యం ఉపసంహరించగానే, ముంచబడినవని తెలుపుటకు విచారమగుచున్నది వాటినిగూర్చి ఎక్కువవివరములు తెలియలేదు.

ఇటలీనక్క

"ఇటలీ నేరుదయం ఇంగ్లాండు ఫ్రాంసులపై యుద్ధం ప్రకటించినట్లు సభ్యులెరుంగుదురు. ఇంతకారణంగా బుద్ధిపూర్వకంగా ఒకదేశాన్నంతా యుద్ధంలో దింపుట యిదివర కెన్నడు ప్రపంచచరిత్రలో జరిగియుండలేదు. ఇటలీవారికిని బ్రిటిషువారికిని ఫ్రెంచివారికిని ఎన్నడు తగవు లేదు. ఇటలీ ప్రత్యేకజాతిగ నేర్పడ్డ నాటినుండి మనమువారితో యుద్ధంచేయలేదు. పైగా ఇటలీ చిరకాలము బానిసత్వముక్రింద నున్నపుడు 9 వ శతాబ్దమున ఏకజాతిగ ఐకమత్యము గల్గియుండుటకు ప్రయత్నించినపుడు, బ్రిటిషువారి సానుభూతియు ఫ్రెంచివారి ఆయుధబలమును వారికి తోడ్పడుటచే కార్యం సాధించగల్గెను. ఇటలీయొక్క యిబ్బందులను తొలగించుటకును, మధ్యధరా సముద్రమునకు యుద్ధం వ్యాపింపకుండుటకును. నేడు యుద్ధంలోదిగినట్లు ఇటలీ ప్రకటించునంతవరకు ఇంగ్లాండు ఫ్రాంసులు ప్రయత్నించుచుండినవి. ఎన్ని అవమానములైన భరించినవి. అయితే ఇటలీ ఎందుకు యుద్ధంలో దిగింది? కేవలం లాభం పొందుటకే పక్షము ప్రజాప్రభుత్వములు జర్మనీయొక్క దౌర్జన్యమునెదుర్కొనుచు ప్రాణములు తెగించి పోరాడుచున్న జాతులయెడ అమెరికా సానుభూతియంతయు ప్రకటించి రూజువెల్టుగారు యూరోపులోని స్వతంత్ర జాతులకు ప్రోత్సాహ మొసగిరి

టీగారింకను యిట్లు చెప్పిరి:—ఆ పారిశ్రామిక మహాక్షేత్రమైన అమెరికా సంయుక్తరాష్ట్రములు తమసాధనసంపత్తినంతను మిత్రమండలికి ధారపోసెదమనుటచేత ప్రస్తుతము చాగ్గ మెంత క్లిష్టముగ నున్నను తుదకు నాజరకధర్మమే జయించగలదని నిస్సంశయముగ జెప్పగలను. ఇత్తగా యీ ఇటలీ యుద్ధంలో చేరటంతో మాకేమిన్నీ నిరుత్సాహం కలగటం లేదు. శత్రువులెవరైతే ఉన్నారో వారినందరినీ ఓడించవలెననే మాదృఢతీర్మానము యిందువలన మారేదీ మియు లేదు. ఎందరెంత యెదుర్కొన్నను దానికాగి పోరాడి విజయము సాధించగలమనే నమ్మకము మాకున్నది ఇప్పుడీసమయంలో మన నిశ్చయము మరింత దృఢపడవలెను ఎన్ని కష్టములు వచ్చినా అపాయములు వచ్చినా యెదుర్కొను స్థైర్యము యెక్కువ కావలెను. ఎందుకనగా మన మీ యుద్ధమును మనకోసముచేయుట లేదు. మానవ స్వాతంత్ర్యమును రక్షించుట కీ యుద్ధమును చేయుచున్నాము.

ఆట్లీగారీ ప్రకటనచేయుటకు ముందు ప్రధానమంత్రి, రక్షణమంత్రి యిరువురు ముఖ్యావసరకార్యనిమగ్నులై యుండుటవల్ల వలసరాజ్యాల రక్షణ బిల్లు యీరోజు చర్చకు రాదని చెప్పిరి. పార్లమెంటు రహస్యసమావేశము మరొకనాడు జరుగునని తెలిపిరి.

ఇటలీ ఆముదం రాజు

కార్మిక సభ్యుడగు లీగారు, ఆట్లీగారి ప్రకటనానంతరం కామన్సుసభలో క్లుప్తంగా విమర్శించుచు నియంతలిరువురు మనుషులు తొలగించి యిపుడు బయటపడిరనియు, ప్రపంచంలో స్వాతంత్ర్యంకోరే ప్రజలందరికి బ్రిటను, ఫ్రాన్సులే యిపుడు దిక్కని స్పష్టమయినదనియు తెలిపిరి.

ఒకకన్సర్వేటివు పార్టీసభ్యుడు పోపుగారు శాంతికోరిరనియు వారిని గౌరవించవలెననియు తెలిపిరి. విక్టరుఇమాన్యువలు రాజుగారు గూడ శాంతిప్రియులేనని యు, ఇటలీ ప్రజలను బానిసగ ఎరింగిన ఆరాజును, ఆముదంరాజు ముసోలిని నుండి వేరుచేసి మాట్లాడాలి అనియు తెలిపిరి.

ఆట్లీగారు బదులుచెప్పుచు, ఇటలీ ప్రజలకు ముసోలినికి వ్యత్యాసంకలదని తాను స్పష్టంగా తెలిపి యుంటిననిరి. నార్వేతీరాన జరిగిన యుద్ధ వివరాలనుగూర్చి ఆక్మిరాలిటీ ప్రభువు సమాచారం ప్రకటించ గలరనియు, తెలిపిరి. (రూటరు)

శత్రునావలపై బాంబులు

ట్రాండ్హీం రేవుదగ్గర బ్రిటిషు విమాన చర్యలు

(రూటరు)

లండను, జూను 11:—

ట్రాండ్హీం (నార్వేరేవులోని శత్రు నౌకావళములపై నేటి ఉదయమును బ్రిటిషు విమానములు జయప్రదముగా దెబ్బతీసినవని విమానమంత్రిత్వశాఖ ప్రకటన తెలుపుచున్నది రెండు శత్రుక్రూయిజర్లకు రహదారినావలకు బాంబులు తగిలినవి తక్కిన బాంబులు యుద్ధనావలమ్యా పడినవి. మన విమానములను శత్రుపోరాటవిమానములు తీవ్రముగా ప్రతిఘటించినవి. విమాన ధ్వంసకరంగులు మిక్కుటముగా సంధ్యవేళ్లి నవి. మనవిమానములు రెండు తిరిగిరాలేదు.

రాజ్యాలు పంచుకోవలసినో ఆ రాజ్యాలు యింకా రావలేదు.

ఫ్రెంచిప్రజలు కష్టంలో నున్నపుడే ఎక్కువ విజృంభించుదురు. (హర్షము) వారు భూమ్యాకాశ అగాధములందు అద్భుతముగ పోరాడుచున్నారు. బ్రిటను తన పరుగంగబలములతో గూడ ఫ్రాంసు చెంత దృఢముగ నిలచియున్నది.

ఇటలీ కపుడే నష్టం

జర్మనులవలెనే ఇటలీవారు గూడ తీవ్రముగ ఎదుర్కొనబడుదురు. మన నౌకాదళశక్తి ఎంతో వారు అపుడే తెలుసుకొనుచున్నారు. 14 స్టీమరులు అపుడే వశపరచుకొనబడినవి, 16 మన లెవులం దున్నవి. మరి మూడు సుప్రసిద్ధ జర్మను పడవుల ననుసరించి అతిశీఘ్రనాశన మనరించుకొన్నవి. (నవ్వు)

మధ్యధరాసముద్రముయొక్క తూర్పు పడమర ద్వారములు పరాయి దేశాల చేతిలోనున్నందున తనకు కష్టాలున్నాయని భావించుచున్న ఇటలీ, శాంతిసమయంలో ఊహామాత్రముగనున్న కష్టాలు యుద్ధసమయంలో నిజమగుకొనగలవు. జర్మనీవలెనే ఇటలీగూడ దిగ్బంధనపు చిక్కులో పడును. మాకు ఇటలీప్రజలపై ద్వేషంలేదు. వారినియంతయొక్క రక్తపిపాసచే వారు హత్యగావింపబడుదురు యని విచారించుచున్నాము. అతిని దవాలు మేమంగీకరించుచున్నాము. దెబ్బకు దెబ్బ కొట్టెదము.

నియంతలు: ప్రజారాజ్యాలపోటీ

ప్రజాప్రభుత్వములను నాశనంచేయుటకు యిరువురు నియంతలు పూనుకొనిరి. ప్రజాప్రభుత్వములు తగినజవాబు చెప్పగలవు. అటలాంటికి మహాసముద్రం అవతలనుండి గొప్ప ప్రజాప్రభుత్వంయొక్క జవాబు రానేవచ్చినది (హర్షము) రాత్రిపోయి పగలు వచ్చినట్లే, ఇటలీనియంత విషాదకరమగు ప్రకటనచేసి తన నల్లచొక్కాల వారిని హెచ్చరించిన వెన్వెంటనే కొలకొంటల లోనే అమెరికా సంయుక్తరాష్ట్రాల అధ్యక్షుడు తన దేశపు యువకులకు, ఉత్కృష్ట స్వాతంత్ర్యరాజ్యానికి అర్హమగు సందేశమును తెలిపెను. అన్యాయ దౌర్జన్యముల నెదుర్కొనుచు ప్రాణములు తెగించి పోరాడుచున్న జాతులయెడ అమెరికా సానుభూతియంతయు ప్రకటించి రూజువెల్టుగారు యూరోపులోని స్వతంత్ర జాతులకు ప్రోత్సాహ మొసగిరి

టీగారింకను యిట్లు చెప్పిరి:—ఆ పారిశ్రామిక మహాక్షేత్రమైన అమెరికా సంయుక్తరాష్ట్రములు తమసాధనసంపత్తినంతను మిత్రమండలికి ధారపోసెదమనుటచేత ప్రస్తుతము చాగ్గ మెంత క్లిష్టముగ నున్నను తుదకు నాజరకధర్మమే జయించగలదని నిస్సంశయముగ జెప్పగలను. ఇత్తగా యీ ఇటలీ యుద్ధంలో చేరటంతో మాకేమిన్నీ నిరుత్సాహం కలగటం లేదు. శత్రువులెవరైతే ఉన్నారో వారినందరినీ ఓడించవలెననే మాదృఢతీర్మానము యిందువలన మారేదీ మియు లేదు. ఎందరెంత యెదుర్కొన్నను దానికాగి పోరాడి విజయము సాధించగలమనే నమ్మకము మాకున్నది ఇప్పుడీసమయంలో మన నిశ్చయము మరింత దృఢపడవలెను ఎన్ని కష్టములు వచ్చినా అపాయములు వచ్చినా యెదుర్కొను స్థైర్యము యెక్కువ కావలెను. ఎందుకనగా మన మీ యుద్ధమును మనకోసముచేయుట లేదు. మానవ స్వాతంత్ర్యమును రక్షించుట కీ యుద్ధమును చేయుచున్నాము.

లండను, జూన్ 11:—

ప్రభువులసభలో, డెవన్సైరుప్రభువుగారి ప్రతిపాదనపై ఇండియన్ కలోనియల్ డిపోర్టేషన్ డిక్షను బిల్లు రెండవ పర్యాయము చదువబడినది. ఇది ఇండియాలో నివసించే బ్రిటిషువారికి వర్తించును. (యూటరు)

ఇంగ్లాండులో నోట్లకు గిరాకి

సంఖ్య ఎక్కువ చేయబడుట

(రూటరు)

లండను, జూను 11:—

నోట్లకు గిరాకి ఎక్కువైనందున నమ్మకము మీద వేయు కరెన్సీనోట్ల సంఖ్య ఎక్కువ చేయుట అవసరమైనదని కామన్సుసభలో సర్ కింగ్స్లీవుడ్ గారు తెలిపిరి. చట్టములోని అధికారముచలాయించి నోట్లు 5 కోట్ల పౌనులు ఎక్కువగా (అనగా మొత్తము 63 కోట్లు) వేయవచ్చునని ట్రెజరీవారు ఉత్తరువు ఇచ్చారు. వారి నిర్ణయము తక్షణమే పార్లమెంటు యెదుట ఉంచబడును.

బ్రిటనుకు సహాయము

మారిషసు శాసనసభ లక్ష 50 వేల పౌనులిచ్చుట

(రూటరు)

పోర్టులూయీ, జూన్ 11:—

మారిషసు రిజర్వుఫండునుండి బ్రిటిషు ప్రభుత్వమునకు లక్ష 50 వేల పౌనుల దానమిచ్చుటకు మారిషసు శాసనసభ అంగీకరించినది. అవసరము వచ్చినప్పుడు నిలవఫండునుండి 5 లక్షల పౌనులు తీసుకొనవచ్చునని ప్రత్యేకించి పెట్టినది.

ఇటాలియనుల అరెస్టు

కరాచీ, జూను 11:—

ఈరోజు యిక్కడ నల్గురు ఇటాలియనులను బంధించారు.

డచ్చిరాకుమారి కెనడాకు చేరుట

వంశక్షేమమునకుగాను వెళ్లుట

(రూటరు)

లండను, జూలై 11:—

రాకుమారి జూలియానాగారు, తమకుమార్తెలు బియాట్రిక్సు, ఐరీనులతో ఇంగ్లాండునుండి వచ్చి యుద్ధనావలో బయలుదేరి కెనడాకు వచ్చిరి. వారు నోవాస్కాటియాలోని హాలిఫాక్సునేరానినీ, అటవాలో గవర్నరు జెనరలు నివాసమైన రిడోహాలులో ఉందురనిన్ని తెలుస్తున్నది. నెదర్లాండ్సు విడచిపోవలసినదని నిర్ణయింపబడుటలోనే ఈ రాకుమారికలను యుద్ధమునాన్యాపంపజాలని స్థలమునకు పంపివేయవలనని అనుకొన్నారు. తమవంశక్షేమముకొరకును, రాకుమారికల విద్యాభ్యాసము ఇంతకు పూర్వము అనుభవించిన భీకరానుభవములవంటివానిచే భంగము కాకుండుటకును విల్హెల్మినారాణిగారు కోరి, భద్రమైన స్థలమునకు తమ కుటుంబమును పంపవలసినదని బెర్నార్డు రాకుమారునితో చెప్పిరి. (అని లండనులోని నెదర్లాండ్సు రాయబారము వారు ప్రకటించుచున్నారు.) జూలియానాగారు ఇంగ్లాండుకు వచ్చినవెంటనే కెనడా గవర్నరు జెనరలుగా నియమింపబడిన అల్గోనుప్రభువు, వారి పత్ని అలిస్ రాకుమారిగారలు వారికి కెనడాలో అతిథ్యము నిస్తామని ఉదారముగా చెప్పినందున, ఈ ఏర్పాట్లు యింత త్వరగా జరుగవీలయినది. అల్గోను ప్రభుదంపతులు జూలియానా రాకుమారికి బంధువులేగాక మంచి మిత్రులు.

అమెరికా విమానబల వృద్ధి

బిల్లు ఆమోదింపబడుట

(రూటరు)

వాషింగ్టను, జూను 11:—

ప్రతినిధులసభవారు నాకాదళ విస్తరణబిల్లును ఆమోదించారు. అది అధ్యక్షుడు రూజ్వెల్టుగారి సంతకమునకుగాను శ్వేతమందిరమునకు పంపబడినది. నాకాదళమునకు చెందిన విమానబలమును 10 వేల విమానములకు హెచ్చించుటకును, 16 వేల పైలట్లను తరిదీరుచేయుటకును బిల్లు అధికారమిచ్చునున్నది. 22 క్రొత్త పోరాట నావలు నిర్మింపబడును.

వలసరాజ్యాభివృద్ధి బిల్లు

తృతీయ పఠనము

(రూటరు)

లండన్, జూన్ 11:—

కామన్సుసభలో వలసరాజ్యాభివృద్ధి, క్షేమ బిల్లు తృతీయ పఠనము జరిగినది.

కలోనియల్ సహాయమంత్రి మాట్లాడుచూ, ప్రస్తుతపు ఉపద్రవము తొలిగేటంతవరకు, యుద్ధ నిర్వహణమునకే మన సంపత్తినంతా వినియోగించవలసియుండును. అందువల్ల వలసరాజ్యాభివృద్ధికి కోరబడిన అనేక స్కీములు తక్షణమే ప్రారంభింపబడవు, కాని, స్థానిక సంపత్తితో పూనుకొనదగినవి, యుద్ధసన్నాహమునకు అడ్డురానివి, జరుగు అయిన వాటికి మనము డబ్బు ఇవ్వడానికి ఆటంకము లేదని చెప్పెను.

లండను, జూన్ 11:—

ప్రభువులసభలో, డెవన్సైరుప్రభువుగారి ప్రతిపాదనపై ఇండియన్ కలోనియల్ డిపోర్టేషన్ డిక్షను బిల్లు రెండవ పర్యాయము చదువబడినది. ఇది ఇండియాలో నివసించే బ్రిటిషువారికి వర్తించును. (యూటరు)

ఇంగ్లాండులో నోట్లకు గిరాకి

సంఖ్య ఎక్కువ చేయబడుట

(రూటరు)

లండను, జూను 11:—

నోట్లకు గిరాకి ఎక్కువైనందున నమ్మకము మీద వేయు కరెన్సీనోట్ల సంఖ్య ఎక్కువ చేయుట అవసరమైనదని కామన్సుసభలో సర్ కింగ్స్లీవుడ్ గారు తెలిపిరి. చట్టములోని అధికారముచలాయించి నోట్లు 5 కోట్ల పౌనులు ఎక్కువగా (అనగా మొత్తము 63 కోట్లు) వేయవచ్చునని ట్రెజరీవారు ఉత్తరువు ఇచ్చారు. వారి నిర్ణయము తక్షణమే పార్లమెంటు యెదుట ఉంచబడును.

బ్రిటనుకు సహాయము

మారిషసు శాసనసభ లక్ష 50 వేల పౌనులిచ్చుట

(రూటరు)

పోర్టులూయీ, జూన్ 11:—

మారిషసు రిజర్వుఫండునుండి బ్రిటిషు ప్రభుత్వమునకు లక్ష 50 వేల పౌనుల దానమిచ్చుటకు మారిషసు శాసనసభ అంగీకరించినది. అవసరము వచ్చినప్పుడు నిలవఫండునుండి 5 లక్షల పౌనులు తీసుకొనవచ్చునని ప్రత్యేకించి పెట్టినది.

ఇటాలియనుల అరెస్టు

కరాచీ, జూను 11:—

ఈరోజు యిక్కడ నల్గురు ఇటాలియనులను బంధించారు.

ఆత్మశక్తి యిచ్చెం

అమెరికా సహాయం అందక పోవచ్చు

బ్రిటిషువారి నిస్పృహలు

లండను, జూను 12:—

ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నవారిని అణచివేయుటానికి [illegible] అంటిటని జడ్డటానికి [illegible] ఉన్నట్లుగా ప్రెసిడెంటు రూజ్వెల్టు ఉపన్యాసంబట్టి మాస్త్రేపోత్సాహంగా [illegible] ప్రతికూలపత్రికలు వ్రాసినా బ్రిటను, ఫ్రాంసు యీ యుద్ధంలో ఆత్మశక్తియిచ్చునే ఆధారపడి ఉండాలనే విషయాన్ని గట్టిగా చెప్పుచున్నాయి.

డెయిలీ టెలిగ్రాఫు

"అమెరికా పైఖరిని గురించి యిట్లా అనవచ్చు. తటస్థంగా ఉండి యుద్ధక్రియలు లేకుండా ఉండే మిత్రమండలి మిత్రమైనప్పుడు ప్రపంచమంతటిలోకి యెంతో బలాన్ని చూపుతున్నా అమెరికా సంయుక్తరాష్ట్రాలు యుద్ధాని కిప్పుడు కావలసినంత ఆయుధ సామగ్రిని వెంటనే పంపించలేకపోయింది. ఘోరంగా కష్టబడి పనిచేయండి అనే ఆదర్శమే మనకుండాలి రానున్న గోయులలో మనము స్వయం శక్తితోనే కష్టపడి మన ఆదర్శాన్ని మనలను రక్షించుకోవాలి.

డెయిలీమెయిలు

"అమెరికా ప్రబోధం మిత్రమండలికి ఉత్సాహ వంతంగానే ఉంది. వాతావరణంలో ఒకరు పరుబల ప్రవర్తనోద్యమములో చేరి. మరియొక శక్తిమంతమైన మిత్రము స్వాతంత్ర్యాశయమునే ఒలపరచుచున్నారు మనమేదక్షట్టినా కొన్నా, అప్పుచేసినా ప్రాంతములో కెట్టుకొని వచ్చుచున్న నేవల సరకుట్టలాని పరిపాలించవలెను. బ్రిటను పంపించగల మనుష్యులను, పెరంగులను, విమానములను వెంటనే పంపించవలెను.

మాల్టాపై వైమానికదాడి

లండను, జూను 12:—

నేటిదినము ఉదయము శత్రువిమానములు మాల్టాపై వైమానికదాడులు జరిపినవనియు, మరణించినవారిసంఖ్య అల్పముగ నున్నదనియు, ఒక శత్రువిమానము ధ్వంసము చేయబడెననియు అధికారప్రకటన గావింపబడినది (రూటరు)

ప్రజలను భయపెట్టు వదంతిప్రచారము

ప్రభుత్వ నిషేధము

లండను మార్కెట్టు

(రూ. స్టా. కేబిల్)

లండన్, జూన్ 11.—

ఇటలీ యుద్ధములో చేరిన వార్తవినుటవల్ల మార్కెటులో న్యాయసారము మందిగించెను. గిరాకి తక్కువగా నుండినందున ధరలు అస్థిరముగా నుండెను.

విదేశ ధరలు

(రూటరు ప్రత్యేకవర్తన్)

లండను వెండి బంగారు

	లండను, జూన్ 11 కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23/-	23/-
వాయిదా	22-1/16	21-3/8
కొన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

	లండను, జూన్ 11 కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	8½% పౌ 62½	62½
కాన్సోల్సు	2½% పౌ 72½	72½
కన్వర్షనులోను	8½% 1961 99⅛	99⅛
యుద్ధపత్రములు	8½ 1952 పౌ 99/-	99⅛
ఫండింగులోన్	4% 1960/90 110¼	110/-
జిల్లరీ బాండ్లు	4% పౌ 109/-	108¾
వార్టర్లుబ్యాంకి	బి.ఎ.అండ్ సి. 8-1/4	8/-
ఈస్టరన్ బ్యాంకు	పౌ 4-5/8	4-5/8
హాంగ్ కాంగ్ స్యాంగేబ్యాంకు	పౌ 77/-	77/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	పౌ 29/-	29/-

లండను మారకము

తంతెమీద	లండను, జూన్ 11 కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4.03½
లండను - ప్యారిసుకు	176-1/2	176-1/2
	టు 176-¾	టు 176-¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	36.25	36.25
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, ఆమ్స్టర్డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	72 50	—
,, జురిక్	17.25/17.25	17.25/17.25
,, బొంబాయి (కొ)	1/6-31/32	1/6-31/32
,, బొంబాయికి (ని)	1/6-1/32	1/6-1/32

(నామకము

వేరుసెనగ

(రూటరు) లండను, జూన్ 11

కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి	కడపటిధర	నేటిధర
పౌ.	16-12-6	16-10-0
	Quoted	Quoted
	16-12-6	16-10-0
	Quoted	Quoted

న్యూయార్కు దూది

	న్యూయార్కు, జూన్ 11 కడపటిధర	నేటిధర
జూలై	9.54	9.77
మధ్యరకము హాజరు	10.42	10.65
జూలై (క్రొత్తకంట్రాక్టు)	9.88	10.12
అక్టోబరు ,, ,,	8.66	8.85

(నామకము

అవిసెనూనె

	లండను, జూన్ 11 కడపటిధర	నేటిధర
బొట్టుతీసినది లండన్-హుండ్రెడ్ వైటు అదికమూన	43/-	43/-

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, జూన్ 11 —

టన్ను,	కడపటి	నేటిధర
తోరియా రేవుసీడు	ట 16-0-0	జూన్-జూలై 15 15.0
	Quoted	Quoted
ఆముదపుగింజలు బొంబాయి టన్ను	పౌ॥ 19-15-0	జూన్-జూలై 19 2-6
	Quoted	Quoted
ప్రత్తిగింజలు ఈజిప్టు నల్లనివి	8 2 6	జూన్-జూలై Not
	Quoted	quoted

కొలంబో రబ్బరు

కొలంబో, జూన్ 11:—

నేటి మధ్యా. 2-15 గం. రబ్బరు వెల యీ విధముగా నుండెను.

చాప 57½ క్రేప్ 54½ సెంట్లు.

నిన్నటిముగింపు ధర

చాప 56½ క్రేప్ 53½ సెంట్లు.

సింహళపు పంటలు

కొచ్చెర రూ. 27/00

కొచ్చెరనూనె (యస్. ఫీ. బి.) రూ. 205/00

(నామకము) (అ. ప్రె.)

బొంబాయిపంటలు

బొంబాయి, జూన్ 11:—

గోధుమలు	(సెప్టెం)	రూ. 8-11-6
ఆవిసెగింజలు	(సెప్టెం)	6-4 9
వేరుసెనగలు	(సెప్టెం)	34-10-6

(అ. ప్రె.)

బుణపరిష్కారచట్టము

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘంవారి హెచ్చరిక

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులిట్లు ప్రకటించుచున్నారు:—

గత సంవత్సరాంతమున బుణపరిష్కార చట్టము (Agriculturist Debt relief act) క్రింద అంగీకరింపబడిన సూత్రము ననుసరించి అప్పిచ్చినవాడు తనకు రావలసిన బాకీలను (Debt relief act) ప్రకారము వసూలు జేసుకొనుటకు దావాలు చేయకపోయినను, బుణగ్రస్తులు తమబాకీలను పై చట్టముప్రకారము పరిష్కరించుకొనుటకుగాను వారికి సంబంధించిన కోర్టులకు దరఖాస్తులను రు 0-12-0 లు బిళ్లనంటించి పిటిషన్ పెట్టుకొన్నచో కోర్టువారు సదరు దరఖాస్తులను స్వీకరించి, అసలు దావాల మాదిరిగా అప్పిచ్చినవారికి సమనులు జారీచేసి, ఉభయపక్షములవారినుండి సాక్ష్యములను తీసుకొని, తర్కములను సహితము జరిపి బుణపరిష్కారచట్టము (Debt relief act) ప్రకారము తీర్పునిచ్చెదరు.

కొన వ్యవసాయదారులయిన బుణగ్రస్తులు యీ విషయమును గమనించి, వెంటనే తాము దేనియున్న బుణములను పైయాక్టు ప్రకారము పరిష్కరించు కొనుటకుగాను బుణదాతలు దావాలు వేయువరకు వేచియుండి ఖర్చులు నష్టపడక పైవిధముగా రు 0-12-0 లు బిళ్లతో కోర్టులకు దరఖాస్తులను పంపుకొని బాకీలను పరిష్కరించుకొనవలె నని హెచ్చరించడమైనది.

తాలూకా, పట్టణ, గ్రామకాంగ్రెసు సంఘములు తగు శ్రద్ధ వహించి పైసమాచారము యెల్లరకు తెలియునటుల కృషిచేయవలసినదని కోరడమైనది.

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 11 —

బొంబాయి ప్రత్తిమార్కెటు ధర నిలకడగా ఉండెను. ముగింపుధర లీ క్రింది విధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	జూలై-ఆగస్టు (1940)	164 4 0
,,	న్యూ ఏప్రిల్-మే (1941)	185-4-0
ఉమ్రా	జూలై ,,	141-0-0
,,	డిసెం-జనవరి ,,	157 8-0
బెంగాల్	జూలై ,,	117-0-0
,,	డిసెం-జనవరి ,,	128 0-0
బ్రోచ్ (జూలై-ఆగస్టు)	అత్యధికధర	168 8.0
,,	అత్యల్ప ధర	161-8-0

వేరుసెనగలు

చెన్నపురి, జూన్ 12 —

కోరమాండల్ మెషిన్ వస్త్ర ఆఫీసులివిట్టు

	మెషిన్	32-4-0 33-0-0

గ్రామకొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు కలది 1-కి) పాండుచ్చేరి అండు కడలూరు		
కడపట, పొద్దుటూరు	రెడి	67-0-0 67-8-0
ఎర్రపూరు	రెడి రు	67-0-0 67-8-0
టెంకాయనూనె కొండి కొద్దిరకము 500 పౌనులు కలది చెల		
కొలాంబో		66-8-0 67-0-0
నువ్వులనూనె (39½ పౌనులు తూకం కల డబ్బా వరంగల్ రకము)		7-12-0
ఆముదము (మిల్ డిలివరీ)	ఎర్రపెల్లరు	
ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు కలది		96-0-0 97-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జూన్ 12.—

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)

ప్యారీస్ "యస్" మార్ బస్తా	33-6-9
జావా రెడి	
స్వదేశీ కృష్టల్ పంచదార	34-0-9
మాండేయా ఇండియన్ షుగర్	
పైండు బ్రిటిష్ చక్కెర	

మద్రాసు మార్కెటు రిపోర్టు

నవదేశీమిల్లునూలు ధరలు (12-6-1940)

	రు. అ. పై.
30 నెం॥ నూలు (5 పౌనులకట్ట)	
,, మధుర మిల్సు	6-14-0
60 నెం॥ నూలు (5 పౌనులకట్ట)	
మధుర మిల్సు	5-4-0
40 (10 పౌనులకట్ట) కోయంబత్తూరు మిల్సు	6-3-0
20 నెం॥ నూలు (10 పౌనులకట్ట)	
,, మధుర మిల్సు	5-4-0

ఇత్తడి రాగిరేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిటర్ మూజ్"	263-0-0
ఎ. సి. సి.	261-0-0
రాగిరేకులు (బారువ)35	335 0-0

సిమెంటు ధరలు

గిల్టుహాం ("చెయ్యి" బ్రాండు) పీపా 1-కి	15-0-0
,, 94 పౌను బస్తా 1-కి	3-8-0
ఆనీలగిరి" ఎ. సి. పి. బ్రాండ్ సిమెంటు మూట 112 పౌనులు	1-12-0

పదునుచేసిన తోళ్ల ధరలు

ఆవుతోలు (8-8½) ఆఫ్ కంట్రీ రు 0-13-0 టు 0-13-6

పదునుచేసిన ఆవుతోలు ఆఫ్ కంట్రీ

(7-7½) ,,	రు 0-13-6	టు 0-14-6
,, (5-5½)	రు 0-15-0	టు 0-15-6
,, (8-8½)	రు 0-14-0	టు 0-14-6
పదునుచేసిన (5-5½)	రు 0-15-6	టు 1-0-6
బెజవాడ (7-7½)	రు 0-13-6	టు 0-14-0
గేదతోలు (10 పౌ 12) (రకం)	రు 0-8-9	టు 0-9-2
	0-10-0	టు 0-11-0
గరదూడతోలు	రు 1-7-0	టు 1-9-0
పుదూడతోలు	రు 0-12-0	టు 0-12 6

మద్రాసు రాష్ట్రపు ఇర్రిగేషను ప్రాజెక్టులు

1938-39 సంవత్సరం ప్రభుత్వ నివేదిక

చెన్నపురి, జూన్ 10:—

మద్రాసు రాష్ట్రములో 1938 39 సంవత్సరములో ప్రభుత్వము నీటివసతులు జలాశయములు ప్రాజెక్టుల నిర్మాణము సందర్భమున గావించిన కృషినిగురించి పబ్లికువర్క్సు శాఖవారు నివేదికను ప్రకటించుచున్నారు. మొత్తం పెట్టుబడి ఈ సంవత్సరంలో 93, 72, 223 రూపాయల ఆదాయం 2,52,88, 44, 1937-38 లో 1, 03, 78, 516, అంగవల్ల వచ్చిన ఆదాయం 2, 86, 05, 732.

కోరింగనదీ వరదలవల్ల భూములు మునిగిపోకుండ తాళ్లరేవుదగ్గర ఒక అడ్డుకట్టయు లాకును నిర్మించుటగాని లేక యీ నాంబద్ద ఒక రెగ్యులేటరును లాకును ఏర్పరచువిషయము ప్రభుత్వము ఆలోచించిరి. మొదటిసూచన 1939-40 సంవత్సరములో రెండవపార్టు స్కీములలో ఇమిడ్చబడెను.

రైతులనుండి ఎంతవరకు వసూలుచేయగలదను సంశయముగూడా ఆలోచించిరి. కోరింగుద్వీపములో 7,500 ఎకరములు సాగుచేయుటకు విషయము ఆలోచించిరి. గోదావరి సెంట్రల్ డెల్టాలో 3,750 ఎత్తునున్న భూముల సాగుచేయు విషయము చర్చింపబడెను. పశ్చిమగోదావరిజిల్లాలో కానూరుప్రాంతమందు నీటి పారుదలసౌకర్యము గావించి 4,000 ఎకరములు సాగుచేయు విషయములు చర్చింపబడెను. నిడదవోలు నర్సాపురంరేవులమధ్య విశ్వేశ్వరం లాకులదగ్గరనుండి ఒక కాలువ త్రవ్వుటాలోచించిరి. దొట్టిగడ్డ ముంపునరికట్టుటకు తలుపుల నిర్మాణమునకు 1940-41 లో పార్టు రెండవస్కీములో ఇందులకేర్పాటులు గావింపబడెను. గోదావరి పశ్చిమ డెల్టాకు నీటినితోడి 3,750 ఎకరములు సాగుచేయు సందర్భము ఆయాశాఖల ప్రతిపాదనలకై వేచియుండడమైనది. గోదావరికూర్పు సెంట్రలు డెల్టాలలో రెండవపంట విషయము ప్రభుత్వమాలోచించుచున్నారు.

గోదావరికుపనదియగు శబరీనదిపై స్టోరేజిరిజర్వాయరు నిర్మించి గోదావరి డెల్టాలో రెండవ పంటపండించుటకును 100,000 ఎకరములు సాగుచేయువిషయము పునః పరిశీలింపబడినది పశ్చిగో॥ జిల్లా కలెక్టరు ఆ విషయమై శ్రద్ధ గనుపరచుటవల్ల ఇది జరిగినది. ఇందుకుముందు ప్రాతిపదికములు తయారుగావింపబడెను. ఇందువిషయమై రెవెన్యూ బోర్డువారి సూచనలకు వేచియున్నారు. పశ్చిగో॥ జిల్లాలో వరదలతగ్గించి 25,000 ఎకరములు సాగుచేయుటకు పీలుపడు ఎఱ్ఱకాల్వపై రిజర్వాయరునిర్మించు విషయమాలోచింపబడెను. ఫీల్డువర్కు, ఇతర పరిశీలనలు, ప్రత్యేకోద్యోగులను ప్రతిపాదనలునిర్మించి తయారు గావించడమైనది. రవెన్యూ అగ్రికల్చరల్ శాఖల నివేదికలు రావలెను. గుండ్లకమ్మ ఎడమవైపు నుండి కాలువ గొంపోవు విషయము తద్వారా 62,000 ఎకరముల సాగుచేయు విషయము స్థానికాధులాలోచించుచుండిరి. పోసాడు ప్రాజెక్టు పిల్లపేరు నీటి వసతులు పరిశోధింపబడెను. నెల్లూరు జిల్లాలోని రాళ్లపాడు స్కీము విషయము బోర్డువారాలోచించిరి. రైతులు సూచించిన రాళ్లపాడు యాచవరం రెండు కలసి స్కీము ఏర్పాటు చేయుట స్థానికాధికారులు పరిశీలించిరి

తుంగభద్రా ప్రాజెక్టు

కొల్లేరు సరస్సుముంపు, ఉప్పుటేరును విశాల మొనర్చుట బుడమేరును క్రిష్ణాలోకి త్రిప్పుట లేక కొల్లేరు సరస్సుముందుభాగము అడ్డుకట్టవేయుట ఆలోచింపబడెను. 1938 సం॥లో తుంగభద్రా జలముల పంపిణీ విషయము మద్రాసు హైద్రాబాద్ ప్రభుత్వముల ప్రతినిధు లాలోచించి ఒక నిర్ణయమునకువచ్చిరి. నదిలో ప్రవహించు నీరు ఎవరెంత ఉపయోగించుకొనవలసినదనునది యే ప్రాతిపదిక. ప్రత్తిచోళ్లు పంటలు పండునేమో శిరిశోప్పవద్ద పరిశోధించిరి. డిమాన్స్ట్రేషను ఫారము ఏర్పరచు యత్నములను ఆలోచించిరి. పాపఘ్ని ఆనకట్ట స్కీమును ఆలోచించిరి. ప్రభుత్వోద్యోగులు ఈ విషయమై పరిశోధించుటకు దరఖాస్తు పెట్టుకొనబడెను.

కడపజిల్లాలో గంగవరం మొదలగు గ్రామములలో పెన్నానది కుడివైపున ఊటకాలువ చూచి భూముల సాగుచేయు సందర్భమున అంచనాలు తిరిగి వేసిరి. గోటూరు మల్లిదేవరాయ చెరువునకు నీరుదెచ్చు కాలువ సందర్భము పరిశీలించిరి. పెన్నార్ కుముద్వతి ప్రాజెక్టు విషయము పరిశోధన సాగించుచు, అంచనాలు ఆలోచించిరి. అప్పర్ భవాని శిరువ భవాని ప్రాజెక్టుల సందర్భములు, పశ్చిమవైపు కాలువలు, పూండి స్కీము పరిశోధింపబడెను.

ఇర్రిగేషను పంచాయతులు క్రొత్తని 7 స్థాపించిరి. 3 రద్దుగావించిరి. ఒకటి పనిచేయుచున్నది. 108 పంచాయతులు పనిచేసెను. 20 తప్ప అన్నియు బాగుగనే వ్యవహరించెను.

ఖర్చుపెట్టని బుణములు

కార్పొరేషను పద్ధతిని ప్రభుత్వము విమర్శించుట

చెన్నపురి, జూన్ 10:—

ఇంతవరకు ఖర్చుపెట్టని 29 లక్షల బుణము సరియగు విధమున ఖర్చుపెట్టుటకు కమిషనరు ఒ. పుల్లారెడ్డిగారు కొకస్కీమును తయారుచేసిరి. ఈ 29 లక్షల ఖర్చుపెట్టకపోయిననూ వడ్డీ అనవసరంగా చెల్లించుకొనవలసి వచ్చుచున్నది. ఇందు కొన్నివర్కులు అమలులో నున్నవి. మరికొన్ని త్వరలో ప్రారంభింపబడును. ఈ సంవత్సరాంతములోగా చాలధనము వెచ్చింపబడునట్లు చూచెదరు. పూండి రిజర్వాయరుకుగాను ఇందు 8 లక్షలఖర్చు చేతురు. ఈ వర్కుల ఖర్చు 4½ లక్షలని అంచనా వేసిరి. మూడింట రెండు భాగములు కార్పొరేషనుకూ మిగిలినది ప్రభుత్వమును ఖర్చుపెట్టెదరు. మిగిలిన 15 లక్షలు సంవత్సరము చివరదాకా ఖర్చుచేయబడగుగాన వడ్డీవచ్చుటకొక బ్యాంకులో దాని నుంతురు.

కార్పొరేషను బుణపద్ధతి ప్రభుత్వము విమర్శించుట

15 లక్షలు, బుణములలో మిగిలినది పొట్టికాలపు వాయిదాలపై కో ఆపరేటివ్ బ్యాంకులో నుంచుటకు ప్రభుత్వము అంగీకరించిరి. వారు కార్పొరేషను బుణపద్ధతిని విమర్శించుచూ బుణము తీసుకొన్నధనము నిర్ణీతకాలములో వెచ్చించుచున్నారా లేదా యను చింతన లేక ప్రతిసంవత్సరము బుణము లడుగుచుండుట బాగుగ లేదనియు, ప్లానులు, ఎస్టిమేటులు పూర్తిగాకమునుపే అత్యవసరమని చాల సందర్భములలో బుణములు గైకొనుచున్నారనిరి. అందువల్ల వడ్డీ నష్టములూలముగా కార్పొరేషనుకు నష్టమువాటిల్లుచున్నది. ఇందులకు కారణభూతులైనవారిని బుణములను కమిషనరుయొక్కగాని ఆయాశాఖల అధిపతుల సలహాలేకగాని తీసినచో అనవసర వడ్డీ చెల్లింపుకారకు లగువారిపై ఇకముందు సర్చార్జి చేయవలసినదిగ ఆడిటర్లకు ఉత్తర్వులివ్వబడెను.

పూండి స్కీము

పూండిస్కీమున కగు ఖర్చు విషయము మద్రాసుప్రభుత్వము కేంద్రప్రభుత్వపు అనుమతిని ప్రస్తుతి నిబంధనల ననుసరించి కోరెను. ఈశాన్య వ్యాపారపవనము రాకముందు దానిని ప్రారంభింప ప్రభుత్వమువారు ప్రయత్నించుచున్నారు. దీనికగు ఖర్చు 70 లక్షలని అంచనా వేసినది.

మద్రాసు రేడియో

(14-6-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. సరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. శ్రీమతి వి. చల్లమ్మాళ్ (గాత్రం) 8-0 గం. తెలుగు వార్తలు. 8-10 గం. తమిళవార్తలు. 8-20 గం. గ్రామఫోను రికార్డులు. 8-50 గం. ఆంగ్లమువార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ టి.వాసుదేవన్ (ఫిడేలు) 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ యస్. సుబ్బయ్య (మురళి) 2-0 గం. శ్రీమతులు సుశీల, నాగమణి (గాత్రం) 2-30 గం. ముగింపు.

సాయం: 4-0 గం. శ్రీ మన్నార్గుడి రాజగోపాలపిళ్లై (గాత్రం), 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. వాద్యసంగీతం. 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. కుమారి యస్. చొక్కమ్మ (వీణ, గాత్రం) 6-0 గం. ఆంగ్లమువార్తలు. 6-5 గం. యం. ఖాజామొహిద్దీన్ (గాత్రం) 6-30 గం. శ్రీ యస్. సుబ్బయ్య (మురళి) 7-0 గం. గ్రామఫోను రికార్డులు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ మన్నార్గుడి రాజగోపాలపిళ్ల (గాత్రం) 8-30 గం. కుమారి యస్. చొక్కమ్మ (వీణ, గాత్రం) 9 0 గం. విదేశవిషయాలు, జి. ఏ. జాన్సన్ గారితో సంప్రదింపు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు, 9-45 గం. శ్రీమతులు సుశీల, నాగమణి (గాత్రం) 10-30 గం. ముగింపు.

మదరాసు 2: సాయంత్రం 4 గం. నుండి 6-5 గం వరకు మదరాసు 1 లో వలె 6-5 గం. గ్రామీణుల కార్యక్రమం. 6-30 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె, 9-30 గం. యూరోపియను సంగీత పురికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

బొంబాయి రేడియో

బొంబాయి రేడియోస్టేషనులో రఫీక్ గజ్నవిగారు ఉదయ 8-15 గం. 244 మీటర్లమీదను, రాత్రి 8 గం. 31.4 మీటర్లమీదనూ పాడెదరు.

ఒకలారీ రైలుగేటును డీకొనుట

లాహోరు, జూన్ 10:—

యస్. డబ్ల్యూ. రైల్వే డివిజనలు సూపర్డెంటు యిట్లు తెలుపుచున్నాడు:—

జూను 8 వ తేదీ మధ్యా 1-15 గం. నెర్కా వద్ద బటాలావైపునుండి వచ్చిన యొక మోటారు లారీ నెం 4 రైలుగేటును డీకొనెను. అపుడు గేటుతలుపులు మూసియుండెను. అవి కొంత వంగెను. మోటారులారీ కెట్టినష్టము కలుగలేదు.

(అ. ప్రె.)

ఖరీదు రూ 4-8-0

లైసెన్సు అవసరము లేదు

అమెరికన్ అలారం పిస్టల్

దీని ఆకారము బొమ్మలోనున్నమాదిరిగా ఉండును. నిజమైన రివాల్వరును పోలియుండును. 15 ఔన్సులు బరువుండును. 7 అంగుళములు పొడవు. ఒకటి తర్వాత ఇంకొకటి వంతున వరుసగా కాల్పుటకు వీలుండునటుల 50 గుండ్లు అమర్చుటకు దీనిలో తావుండును. దుర్మార్గులను బెదిరించుట కిది అనుకూలించును. శబ్దము చాల ఎక్కువగా నుండును. దొంగలు, విరోధుల బాధనుండి తప్పించుకొనుట కిది శ్రేష్ఠమైన అంగరక్షకుని వంటిది. లైసెన్సు అవసరములేదు.

ఖరీదు రూ 4-8-0. అదనము 1000 గుండ్లు ఖరీదు రూ 3-0-0. బెల్టుతో సహా కేసు రూ 1-12-0. పిస్టల్ ఆయిల్ రూ 0-12-0. పోస్టేజి అదనము.

AMERICAN PISTOL CO., (A.P.W.) Post Box No. 27, Amritsar (India)

"ఓవల్‌టిన్" మీకు బలము పటుత్వము చేకూర్చును

సంపూర్ణారోగ్యమును పొందవలెననిన మీరు తగినంత సక్రమ ఆహారమును తీసుకొనవలెను. ఇట్టి ఆహారము "ఓవల్‌టిన్" లో గలదు. ఇది చాల శ్రేష్ఠమైన బలప్రవర్ధక ఆహార పానీయము.

ఆరోగ్యము, బలము, పటుత్వమునకు అనుకూలించు ఆహార పదార్థములు ఓవల్‌టిన్‌లో ఇమిడియున్నవి. రుచికరమైనది. క్రమముగా ఒక కప్పువంతున ఓవల్‌టిన్ త్రాగుడు. ఇది దివ్యమైన ఆహారము. ఇందు ప్రకృతి సిద్ధమైన బలప్రవర్ధక ఆహార పదార్థములు మాత్రమే చేరియున్నవి—పండిన బార్లీ మాల్టు, శ్రేష్టమైన ఆవుపాలు, విలువగల ప్రకృతి విటమినులు, ఫాస్ఫరైడ్సు కలిసియున్నవి. తదితరపానీయములను వాడవద్దు.

'ఓవల్‌టిన్'

'OVALTINE' బలము నొసంగు ఆహార పానీయము'

స్టోరులన్నిటియందును కెమిస్టులవద్దను దొరకును.

డిస్ట్రిబ్యూటర్లు: గ్రహామ్సు బ్రేడింగ్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్, కేత్ నెస్ హౌలు, 3-వ అంతస్తు, 310-311 లింగి చెట్టి వీధి, మద్రాసు మరియు కలకత్తా, బొంబాయి, కరాచి.

"ఓవల్‌టిన్" బిస్కెట్టులు, రుచికరమైనవి. సులభముగా జీర్ణమగును. బలమొసంగును. అన్ని వేళలకు తగిన బిస్కెట్టులు. ఇందు "ఓవల్‌టిన్"చేరియున్నది. అందుచే ప్రత్యేక ఆధిక్యత ఏర్పడినది. 4 ఔన్సులు, 8 ఔన్సులు ప్యాకెటులలోను 1 పౌను టిన్నులలోను అమ్మబడును.

OV/70/39

ఆఫ్రికన్ షాపు, బెజవాడ.

ఆంధ్ర దినపత్రిక చందా			ఆంధ్ర వారపత్రిక	
6 నెలలకు	...	రు. 12-0-0	సం॥ చందా	రూ. 6-0-0
12 నెలలకు	...	రు. 24-0-0	సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు.	

ఆంధ్రపత్రికా కార్యాలయము, నెం. 7, తంబుచెట్టివీధి, మద్రాసు.

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూన్ 12 తేది బుధవారము

ముస్లింప్రధానుల భారతైక్యప్రయత్నము

ఇటలీ యుద్ధప్రవేశము: కామన్సులో ప్రకటన



కాఫెక్సులో చేరిన 5 పదార్థములును బాధను తప్పక నివారించగలవు. కాఫెక్సు నందు "సినెర్జిస్టిక్ పవర్" అని డాక్టర్లు పిలచు శక్తి కలదు. ప్రతి పదార్థముయొక్క శక్తియు, మిగతా నాల్గిటితో చేరుటవల్ల ద్విగుణీకృత మగుచున్నదని ఆ పదమున కర్థము. హృదయదౌర్బల్యము, నీరసము గలవారుకూడా నిర్భయముగా వాడవచ్చును.

Always Remember CAFEX for
HEADACHES
NERVE PAIN
RHEUMATISM
COLD & FEVER

Refuse inferior substitutes. Ask for
CAFEX
THE IDEAL PAIN RELIEVER
Obtainable everywhere
RESEARCH PRODUCTS Co.
Queen's Mansion, Bastion Road, Fort, BOMBAY.

మద్రాసునకు సోల్ ఏజంట్లు:—
సౌత్ ఇండియా గ్లాస్ వేర్ కంపెనీ,
మింట్ స్ట్రీటు, మదరాసు.

కట్టించుకొనిన పండ్లు పచ్చపడినవా?

అయినచో ఇది చదువుము

కట్టించుకొనిన పండ్లు పచ్చబడినను ఆందోళన ఇప్పుడు అవసరము లేదు. డబ్బా మూతనిండా "స్టెరడెంటు"ను తీసికొని ఒక గ్లాసెడు వెచ్చని నీళ్లలో దానిని వేయుము. పండ్లవరుసలు దానిలో మునుగునట్లు పొడరును నీటిలో కలుపుము. బాగుగ కలియబెట్టుము. దుస్తులను ధరించువరకుగాని, రాత్రిగాని పండ్లవరునను దానిలో నానబెట్టుము పిమ్మట బైటకుదీసి దానిని కడుగుము. మరకలుకూడ మాయమగును. పండ్లకు తిరిగి అందము కలుగును. సహజసిద్ధమగు పండ్లవలె గన్పించును. "స్టెరడెంటు" కట్టించుకొనిన పండ్లవరునకు చెరుపు కలుగనీయదు. అన్ని మందులషాపులలోను దొరుకును.

ఏజెంటు:—అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్,
20/1, వెల్లాండ్, కలకత్తా.
ఇంగ్లండులో చేయబడినది.

Sterradent
Cleans and sterilizes false teeth
No. 106

పగలంతేయు హాయిగా నుండుటకు

మలయాలోని భారతీయులు

యుద్ధములో తోడ్పాటు

సింగపూరు ఫ్రీప్రెస్ సంపాదకుడగు డేవిడ్ ఎస్. వెయిటుగారు ఈ క్రిందివ్యాసము వ్రాయుచున్నారు:—

"మలయాలో ఇండియాప్రభుత్వ ఏజంటు సి. ఎస్. వెంకటాచారియార్ ఐ. సి. ఎస్. గారు మలయా భారతీయులవిషయమై ఈక్రింది విషయములు తెలిపిరి."

సామ్రాజ్యరక్షణకు మలయా చాల ప్రధానమైనది. మలయా, సింగపూరు, సామ్రాజ్యరక్షణకు భారతసైనికులు చాల పాటుబడుచున్నారు. దేశరక్షణములో తమ్ము చేర్చుకొనినందులకు భారతీయులు గర్వపడుచున్నారు గూడాను. మలయాలోని భారతసిపాయీలు శౌర్యసాహసములు గలవారు.

భారతదేశమునకును మలయాకును వర్తకము పెంపొందుచున్నది. ఇంతియగాదు భారతీయులకు మలయాలో యిండ్లు, రబ్బరుతోటలు యితర ఆస్తులుకలవు. చెట్టినూర్లకు మలయాలో 40 నుండి 50 మిలియను స్టేటుడాలర్ల పెట్టుబడులుకలవు. చాలమంది భారతదేశ సైనికులు మలయాలో నుండుటవలన భారతీయుల ప్రతిష్ఠ హెచ్చినది.

మలయాలో చాలమంది కూలివారు కలరు. ఇందువలన భారతీయులందరు అలగాజాతివారను తప్పఅభిప్రాయము ప్రబలకుండును. కాని భారత సైనికులు, భారతసైనికాధికారులు బ్రిటిషు సైనికాధికారులు కలసి మెలసుచుండుట, దేశరక్షణములో భారతీయులు పాల్గొనుట భారతీయులకు గౌరవము కలుగజేసినవి. భారతదేశము నుండివచ్చు ఇండియన్ ఆఫీసర్లు, విద్యావంతులు, భారతదేశమునకు ప్రతిష్ఠతేగలవారు.

భారతి సైనికులు ఉత్తరహిందూస్థానము వారు. దేశవాసులలో చాలమంది దక్షిణాత్యులు కలరు. వీరి భాషలు వేరగుటవలన ఒకరితో నొకరు కలియుట తక్కువగా నున్నను ఒండొరులనుచూచి మాట్లాడుటకు అందరు ప్రయత్నించుచున్నారు.

ఇండియన్ కమిటీ

సిపాయీలకును, ఉద్యోగులకును సంపర్కము కలుగజేయుటకు సింగపూరు, పెనాంగులలోని భారతీయుల కమిటీలు చాల తోడ్పడినవి. సైనికులకు సౌకర్యములు చేయుటకుగూడ అవి తోడ్పడినవి. ఈజిప్టులో భారతసైనికుల కేర్పరుపబడిన క్లబ్బువంటి క్లబ్బు మలయాలోగూడ నేర్పరుపబడవచ్చును. సైనికులకు సహాయము చేయుటకు వై. ఎం. సి. ఏ., వారు ప్రయత్నించుచుండిరి. ఇంకా యెక్కువ సహాయము చేయుటకుగూడ వారికి అవకాశములు కలవు.

మలయాలోని భారతీయులందరుహిట్లరిజము యెడల అసహ్యమును, ఆంగ్లప్రభుత్వముయెడల అభిమానమును తెలిపియున్నారు. అన్నివిధముల సాయముచేయుటకు వారు మలయా ప్రభుత్వమును వాగ్దానముచేసియున్నారు.

తోళ్లను నునుపుచేయు పరిశ్రమ

పరిశోధనవలన లాభము

తోళ్లను నునుపుచేయు పరిశ్రమకు పరిశోధనయెంత సహకారిగానుండెనో ప్రభుత్వమువారు ప్రచురించిన కరపత్రమువలన తెలియవచ్చుచున్నది. తోళ్లను నునుపుచేయుటకు పనికివచ్చు వస్తువుల పరిశోధన ఢిల్లీ ఫూను ఫారెస్టురిసర్చి ఇన్‌స్టిట్యూటులో చేయబడెను. చాలా విచారణలైన తరువాత తోలునునుపు, రంగు వచ్చుటకుగాను రెండు మూడు చెక్కలను కలిపి వాడవలెనని సూచింపబడెను. తోళ్లను నునుపు చేయుటకు కాన్పూరు తోళ్లఫాక్టరీలవారు బాబూల్ చెక్కను, కరక్కాయలనుకలిపి వాడుచున్నారు. కరక్కాయలు మనదేశములో విస్తారముగా నుపయోగింపబడుచున్నవి. 1936-37 సం॥లో 37 లక్షల రూపాయిల విలువగల కరక్కాయలు ఎగుమతిచేయబడెను.

తంగేటి చక్కగూడ యిందుకై యెక్కువగా వాడబడుచున్నది. కరక్కాయనుండి రసము తయారుచేయు పరిశ్రమగూడ వృద్ధిచేయబడినది. ఈపరిశోధనలవలన ప్రజలకు చాల లాభము కలిగినది. ఫారెస్టు సరుకుకు గిరాకీ కలిగినది.

మండల కాంగ్రెసు కార్యదర్శిని కొట్టుట

జబ్బలుపూరు, జూను 10:—

జబ్బలుపూరు మండల కాంగ్రెసు సంఘ కార్యదర్శి గోపీలాలుసేటుగారు యీవాళ రాత్రి కచ్చేరినుంచి యింటికి వస్తూవుండగా చీకటిలో యెవరో అతనిని కొట్టి పారిపోయారు.

(ఆ. ప్రె.)

అధినివేశ స్వాతంత్ర్యం వెంటనే ఇవ్వండి

బ్రిటనుకు కె. కల్నల్ కూట్ గారి హెచ్చరిక

భారతసేవలో లెఫ్టెనెంటు కల్నల్‌గ పనిచేసి విరమించిన ఎం. సి. కూటుగారి రిటులు వ్రాయుచున్నారు:—

ఈ యుద్ధము 1914 లో వలెనే ఒక నిర్ణీత విధానము ప్రకారము జరుగుచున్నట్లు తోచుచున్నది. అనగా మన సైన్యములకు విరామములు కొఱవడుచున్నవి. యుద్ధావసరద్రవ్యములు, తగిన అంగబలముగూడా తక్కువగనున్నది. నేను క్రిందటి యుద్ధములో భారతసేనతోనుంటిని. వెనుక ఇతర సైన్యములన్నిటికన్న ఈ సైన్యము అన్ని అవసరములు కొఱవడియుండెను. భారతదేశ అంగబలము అంతులేనిది. ఆర్థికబలము ఆటువంటిదియే. తుపాకులు, మందు గుండు సామగ్రి ఉత్పత్తియు అత్యధికమే. భారతదేశమున కిప్పుడు అధినివేశ స్వాతంత్ర్యమును ప్రసాదించుటకు దివ్యమైన తరుణ మాసన్నమైనది. మనము వెంటనే అధినివేశ స్వాతంత్ర్యము నొసంగవలెను. ప్రస్తుతము దీని అవసర కారణముల దెలుపుటకు బహునిదర్శనముల నొసంగగలను. కాని స్థలవిస్తరభీతిచే వ్రాయుటలేదు. అట్టిచో భారతదేశమును ఇతర బలపరాజ్యములవలె యుద్ధానంతరము గూడా నుండగలదనుటకు సందియములేదు. భారతీయులను ఏరోపీయులను ఏ అభిప్రాయమునకు, వర్గమునకు చెందినవారైననూ అధినివేశ ప్రతిపత్తి నొసగినచో భారతీనాయకులందరును ఏ పక్షమునకు చెందినను ఏకమై సామ్రాజ్యరక్షణకు సన్నద్ధులగుదురనుట ఎల్ల రెరిగినదే. అవసరమైనచో నిర్బంధ సైనికశిక్షణ ఇచ్చి, అంగబలమును ఆర్థికబలమును అత్యంతము చేకూర్చగలరు. ప్రతి సంవత్సరము 5000 మంది విమానములు నడుపు సైనికులను 10 లక్షల సైనికులను భారత జాతీయసైన్యముగ తీర్చిదు నొసంగవచ్చును. మే 31 వ తేదీన సేనాధ్యక్షుడు లక్షమంది సైన్యమును ఇచ్చుచున్న విమానములను నాలుగురెట్లు అధికముగ చేయవచ్చుననియు పడివెను. అధినివేశస్వాతంత్ర్య మిచ్చినచో ఒక కోటి సైన్యమును 50 వేల విమానముల నడుపువారిని తయారుచేయింపవచ్చును. భారతజాతీయ ప్రభుత్వము కాంగ్రెసువైనను మరియేదైనను ఇందులకు దోడ్పడును. భారతదేశములో హెచ్చుఅర్థబలము అంగబలమున్నది. దాని నెటుల ఉపయోగించు కొనవలెనో ఐరోపీయులకు భారతీయులకుగూడా తెలియదు. భారతదేశమునకు జాతీయప్రభుత్వ మొసగిననాడే అన్ని విధముల సామ్రాజ్యరక్షణకు శాయశక్తుల సాయపడ గలదు.

అందులకది సంసిద్ధముగనే యున్నది. ఇది వారికి రక్షణగాగలదు. ఈ రక్షయే భారతదేశమందేగాక పాలస్థానమందును పర్షియా మొదలగు చోటులందును భారతసరిహద్దులందును రక్షణ యేర్పడగలదు.

దేశరక్షణ చట్టంక్రింద అరెస్టులు

పూనాలో ముగ్గురిని అరెస్టుచేయుట

అలహాబాదు, జూను 10:—

కొలాబా కాపురస్తులను ముగ్గురిని యీవాళ పూనాలో కొలాబా పోలీసువారు అరెస్టుచేసి కొలాబా తీసుకొని వెళ్లారు. అక్కడ విచారణ జరుగుతుంది.

కలకత్తాలో ఒకనిని అరెస్టుచేయుట

కలకత్తా ట్రాంవే కంపెనీ కార్మికులలో నొకడయిన కన్నయలాలు పక్షపాతిని యీవాళ కలకత్తాలో అరెస్టుచేశారు.

రోజును సర్కారుగారికి నోటీసు

బెంగాలు కార్మికపార్టీ భారకుపూరుశాఖా సంఘం కార్యదర్శి రోజుసర్కారుగారు 48 గంటలలో కలకత్తా నగరమును వదలిపోవాలి. హౌరా, హుగ్లీ, అసన్‌సోలు సబుడివిజనులలో నివసించగూడదు- అని యీ వాళ నోటీసు పంపారు. (అ. ప్రె.)

మూడు పత్రికలమీద కేసుచేయుట

జాతీయవారమును గురించి బెంగాలు పాతరాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారు ప్రకటించిన కార్యక్రమమును పత్రికలలో ప్రకటించగూడదని బెంగాలు దొరతనంవారు చేసిన వుత్తరువును లెక్కచేయకుండా ఆ కార్యక్రమమును బెంగాలీలో వెలువడుతూవున్న భారతు అనే దినపత్రికలో దేశం రునియా అనే వారపత్రికలలోను ప్రకటించినందుకు భారతపత్రిక సంపాదకుడు మళినులాలు సేను, దేశంపత్రిక సంపాదకుడు బంకినుసేను, రునియాపత్రికా సంపాదకుడు నిర్మల్ బెనర్జీ గార్లమీదను యీ మూడుపత్రికల ముద్రాపకులమీదను ప్రకాశకులమీదను పోలీసువారు కేసులు చేశారు. ఈవాళ కలకత్తా ప్రధానరాజధాని మేజస్ట్రేటు వీరందరిమీద శేర్ఫాపవ చేశారు. మళ్లీ యీనెల 24 వ తేదీని విచారణ జరుగుతుంది. (యు. ప్రె.)

భారతదేశములో 1905 సం॥నుండియుండి 28 సం॥ల సైన్యములో పనిచేసి యుంటిని. 1933 సం॥నుండి సైనికవిద్యతో సంబంధము గలిగి సైనికపాఠశాలకు ప్రధానాధ్యాపకుడుగ నుండియుంటిని. అన్నితెగలు, కులములవారును భారతీయులు సైనికులుగను, సైనికాధికారులుగను తర్ఫీదు బొందదగినవారిని గంటిని. నేను త్వరలో సైన్యమునకు తిరిగి పిలువబడవచ్చును. అప్పుడు ప్రజలకు పత్రికలకు బహిరంగముగ వెల్లడించుటకు సావకాశ మెంతమాత్రమును యుండదు. ఇదియే భారతదేశము తిరుగుననాకడసారి విన్నపము. భారతరక్షణసేవలకు, యువకులకు ఇదివరలో తప్పకు విద్య గఱపబడును. వారి ప్రతిభ తెలుపుటకు ఎట్టి సావకాశమును ఇచ్చియుండలేదు. భారతనాయకులు, రాజకీయవేత్తలు కొంత ధైర్యసాహసముల గనుపరతురుగాక. మన విధిని మనము నెరవేర్చినచో మనకు తగిన సహాయసంపత్తులు చేకూరగలవు.

హిందూ మహమ్మదీయ సఖ్యము

సుభాష్‌బోసుగారి విజ్ఞాపన

కలకత్తా, జూను 11:—

హిందూ మహమ్మదీయ సమస్యను వెంటనే పరిష్కరించుచో తాత్కాలిక జాతీయ ప్రభుత్వముద్వారా ప్రజలకు సంపూర్ణాధికారములు సంక్రమింప జేయవలసినదని అందరు కలిసియుండుగుట సాధ్యమగుననియు, ఈ కారణముచే హిందూ మహమ్మదీయ సమస్యను పరిష్కరింపగాంధి, జిన్నాగారలు ఇదివరకుకంటె తీవ్రమైన ప్రయత్నము గావింపవలెననియు శ్రీ సుభాష్ చంద్రబోసుగారు ప్రకటన గావించుచున్నారు. ఆయన యిట్లు చెప్పుచున్నాడు:—

ఇండియా ప్రభుత్వమువారి యుద్ధప్రయత్నములలో లీగువారు తోడ్పడరాదు, నిరాకరించరాదు. ప్రస్తుతము అంటీయంటనట్టుండవలెనని జిన్నాగారు గావించిన ప్రకటన నాకు సంతోషము కలిగించినది. ఈ ఉత్తరువు లీగు మంత్రులకుగూడ వర్తించునని తలతును. సమయానుకూల్యమును, దేశభక్తిపూరితమును అగు జిన్నాగారి ప్రకటనకు సంతోషింపదగినదేగాని వెల్లవలసినంతమాత్ర మదివెళ్లుటలేదు. కావునహిందూ మహమ్మదీయ సమస్యను పరిష్కరించుటకు గాంధిమహాత్ముడును జిన్నాగారును, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారును, లీగువారును పూర్వముకంటె ఎక్కువగా ప్రయత్నింపవలెనని కోరుచున్నాను. ముఖ్యవిషయముల నన్నిటిని యిప్పుడు పరిష్కరింపవలెనని నేనంటలేదు. అందుకు కొంత కాలము పట్టును. కాని, తాత్కాలిక జాతీయ ప్రభుత్వముద్వారా భారతీయులకు సంపూర్ణాధికారము సంక్రమింపజేయవలెనని యడుగుటకు లీగసమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించుకొనుటమాత్ర మవసరము ఇపుడు హిందువులను మహమ్మదీయులు నిట్టికోర్కె కోరుచో గది అప్రతిహతముగా నుండును. ఇండియా ఆక్టులో కొద్దిమార్పులు చేసినచో యిట్టితాత్కాలిక జాతీయ ప్రభుత్వమేర్పరుప వీలగునని యిదివరకు ప్రకటనలో నేను చెప్పియుంటిని. ఈఅవాంతరము గడచినతరువాత తాత్కాలిక జాతీయ ప్రభుత్వముచే సమావేశపరుపబడు ప్రజాప్రతినిధి పరిషత్తు సమగ్రమైన రాజ్యాంగ విధానమును మేర్పరుపవచ్చును." (అ. ప్రె.)

ఫార్వర్డుబ్లాకు సభలు

సింధు ఫార్వర్డుబ్లాకు సభ

కలకత్తా, జూన్ 10:—

జూలైనెల 31, ఆగస్టునెల 1|తేదీలలో కరాచీలో సుభాషచంద్రబోసుగారి అధ్యక్షతక్రింద సింధురాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకు సభ జరుగుతుంది. (యు. ప్రె.)

బీహారు ఫార్వర్డుబ్లాకు కార్యసంఘసభ

నిన్నరాత్రి పాట్నాలో బీహారు రాష్ట్రీయ ఫార్వర్డుబ్లాకు కార్యసంఘసభ జరిగింది.

భయపడవలదు

కాంగ్రెస్ మహాసభాధ్యక్షుని విజ్ఞాపన

సైనిటాలులో ఉపన్యాసము

సైనిటాలు, జూను 11:—

ఐరోపాలో యుద్ధము విషమమైనందున ప్రజలు భయపడరాదనియు, ధైర్యము, నిష్పక్షపాతత్వము వలంబించి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ వారి నిర్ణయమునకై వేచియుండి ఆ నిర్ణయమును అమలుపరుప వలసిన దనియు నేటి సాయంత్రము మహాసభలో కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు మౌలానా అబుల్‌కలామ్ ఆజదుగారు చెప్పిరి. సభ జిల్లాకాంగ్రెస్‌కమిటీ యాజమాన్యమున పండిత గోవిందవల్లభ పంతుగారి అధ్యక్షతక్రింద జరిగెను. ప్రపంచములో దేశములు తమ తమ స్వార్థమును విచారించుకొను చుండుననియు, భారతదేశముగూడ తన స్వార్థమును చూచుకొనుచో నెందుకు తప్పబట్టవలెనో తనకు తెలియుట లేదనియు ఆయన చెప్పెను.

పండిత పంతుగారు

మౌలానాగారు చేసిన మహాత్యాగమును పండితగోవిందవల్లభ పంతుగారు వేనోళ్ల ప్రశంసించిరి. ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో, నూతనప్రపంచవ్యవస్థ నేర్పరుచుటకు భారతీయుల కవకాశము లేనందుకు పంతుగారు దుఃఖించిరి. ప్రతివ్యక్తికిని, ప్రతిదేశమునకును స్వాతంత్ర్య ముండవలెనని తన యభిప్రాయము. దేశములు తమతమ యిష్టముప్రకారము అన్యోన్యము సహాయము చేసికొనుచుండవలెను. ఒకరిపై నొకరు రాజ్యముచేయుట తనకు యెంతమాత్రమును యిష్టముకాదు. ప్రపంచములో ప్రజాప్రతినిధి ప్రభుత్వసిద్ధాంతము, స్వాతంత్ర్యము, శాంతి యేర్పడవలసినచో భారత దేశమునకు స్వాతంత్ర్యమొసంగుట అవసరము. రామఘరులో కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు గావించిన నిర్ణయము సరియైనదని పంతుగారు చెప్పుచు, సంయుక్తరాష్ట్రములవారు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీవారి ఉత్తరువులను తూ, చా, తప్పకుండ అనుసరింతురని చెప్పెను. (అ. ప్రె.)

"కలకత్తా కార్పొరేషనులో ముస్లింలీగుపార్టీవారితో సుభాషచంద్రబోసుగారు ఒడంబడిక చేసుకోవడం చాలా మంచిపని. భారత కాంగ్రెసు కార్యసంఘంవారు రాజకీయాలలో మూఢదృష్టితో పనిచేయక పోవడంవల్లనే దేశంలో హిందూ ముస్లిం మతాలవారికి ద్వేషం మింత అధిక మయినాయి. ఇప్పుడైనా కాంగ్రెసు నాయకులు ఉచితజ్ఞతతో చమత్కారంగా పనిచేస్తే దేశ విభజనసూచన వెంటనే అడుగంటిపోతుంది. భారత కాంగ్రెసు కార్యసంఘంవారు స్వరాజ్యం నిమిత్తం యేవిధమైన ప్రయత్నము చెయ్యడంలేదు. బ్రిటను దొరతనంవారి కిప్పుడు కలిగిన కష్టదశ తొలగేవరకు సత్యాగ్రహమును ప్రారంభించ గూడదని గాంధిగారి రీమధ్యనే ప్రకటించారు. భారత కాంగ్రెసునాయకులు కాంగ్రెసు మహాసభవారి తీర్మానాల ప్రకారం పనిచెయ్యడంలేదు. అనే తీర్మానం సభలో ఆమోదించబడెను. (అ. ప్రె)

సంసారసౌఖ్యము స్త్రీనయద్ధరింపబడెను



Printed & Published by S. Sambhu, Prasad at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras